# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## पद्मशाली युवक संघ, मुंबई (रजि.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)



(27.09.1915 - 21.09.2012)

పద్మశాలి జాతిపితమహ

**ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ**

110వ జయంతి

శుభాకాంక్షలు

# AGM

## Accounts

## 2024-2025

# నివేదిక

## వార్షిక సర్వసభ్య సమావేశము

## లెక్కలు 2024-2025

01.09.2024 నుండి 22.08.2025

వరకు సంఘ కార్యకలాపాలు



**బతుకమ్మ పండుగ**

శుభాకాంక్షలు





Present Building

(ప్రస్తుత భవనం)



Proposed Building

(ప్రస్తావన భవనం)

# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## ధర్మకర్తల సమితి




**Anabathula Pramod**
Trustee Chairman



**Ponna Srinivasulu**
Managing Trustee



**Tirandas Satyanarayana**
Trustee Member



**Kodi Chandramouli**
Trustee Member



**Chilivery Mahendra**
Trustee Member



**Smt.Sangishetty Bhagyalaxmi**
Trustee Member


## కార్యవర్గ సమితి




**Ganji Seetharamulu**
President



**Lakshetty Ravindra**
Vice President



**Smt.Cheripalli Parameshwari**
Vice President



**Maheshwaram Chandrashekhar**
General Secretary



**Dussa Amarendra**
Joint Secretary



**Dornala Muralidhar**
Joint Secretary



**Smt. Perla Geetanjali**
Joint Secretary



**Dornala Balaraju**
Treasurer



**Ganji Mallesh**
Asst. Treasurer



**Boda Srinivas**
Committee Member



**Domal Shankar**
Committee Member



**Kasturi Ganesh**
Committee Member



**Kodi Govardhan**
Committee Member



**Nalla Kashayya**
Committee Member



**Pagadimarri Satyanarayana**
Committee Member



**Putta Ganesh**
Committee Member



**Ravva Srihari**
Committee Member



**Sunki Sushilkumar**
Committee Member

☎ 24133543 / 24109648 / 8692942820

పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

पद्मशाली युवक संघ, मुंबई (रजि.)

**Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)**

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014

www.padmashaliyuvaksangh.in ❁ E-mail : padmashaliyuvaksangh@gmail.com

# INDEX


| Sr. No. | PARTICULARS | Pg. Nos. |
|---|---|---|
| 1. | నోటీస్ / Notice | 2 - 3 |
| 2. | ముందు మాట | 4 - 5 |
| 3. | ధర్మకర్తల సమితి మరియు కార్యవర్గ సమితి | 6 - 7 |
| 4. | ఉప సమితులు, మహిళా మండలి మరియు భవన పునర్‌నిర్మాణ సమితి | 8 - 10 |
| 5. | ధర్మకర్తల మరియు కార్యవర్గ సంయుక్త సమావేశములు | 11 |
| 6. | ధర్మకర్తల సమితి మరియు కార్యవర్గ సమితి సమావేశములు | 12 |
| 7. | సంఘం ద్వార జరిగిన కార్యకలాపాలు | 13 |
| 8. | సంఘంలో జరుగుచున్న కార్యక్రమాలు | 14 |
| 9. | సంఘం ద్వార జరగబోవు కార్యక్రమములు<br>సంఘం ద్వార చేసిన ఆర్థిక సహాయములు / విరాళాలు | 14 |
| 10. | సంఘ కార్యకలాపాల ఫోటోలు (Photos) | 15 - 26 |
| 11. | సర్వసభ్య సమావేశము మినిట్స్ / Annual General Body Minutes | 27 - 38 |
| 12. | అత్యవసర సర్వసభ్య సమావేశము మినిట్స్ /<br>Extraordinery General Body Minutes | 39 - 44 |
| 13. | నివేదిక / Nivedika | 45 - 59 |
| 14. | శ్రీ శివభక్త మార్కండేయ జయంతి కొరకు విరాళములు ఇచ్చిన ధర్మదాతలు / Donors | 60 - 63 |
| 15. | శ్రీ పోచమ్మ దేవి పూజల కొరకు విరాళములు ఇచ్చిన ధర్మదాతలు / Donors | 63 |
| 16. | ఆడిటర్ రిపోర్ట్ (Auditor Report) మరియు లెక్కలు (Accounts) 2024-2025 | 64 - 77 |
| 17. | కృతజ్ఞతాభి వందనములు | 78 - 79 |

☎ 24133543 / 24109648 / 8692942820
పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)
पद्मशाली युवक संघ, मुंबई (रजि.)
Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)
(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)
प्लॅट नं. ४१, सदानंद जाधव मार्ग, केशर बाग जवळ, नायगांव, दादर (पू), मुंबई - ४०० ०१४
www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

Ref. : PYS/AGM Circular/01/2024-25 दि. २२.०८.२०२५

# सर्व साधारण सभा

सुचना : फक्त सभासदां करिता

वरील संघाची 'सर्व साधारण सभा' रविवार दिनांक १४-०९-२०२५ रोजी सकाळी १०-०० वाजता संघाच्या सभागुहात खालील विषयावर चर्चा करुन निर्णय घेण्यासाठी आयोजित करण्यात आली आहे.

## विषय

१). दिनांक २९-०९-२०२४ रोजी झालेल्या सर्व साधारण सभेचे इतिवुत्त विषय सादर करुन मंजुरी घेणे.

२). दिनांक ०१-०९-२०२४ ते २९-०८-२०२५ पर्यंत केलेल्या संघाच्या विविध कर्यक्रमा संबंधी निवेदिका 'अहवाल' सादर करणे.

३). दिनांक ०१-०४-२०२४ ते ३१-०३-२०२५ पर्यंत शासकीय लेखा परीक्षकांनी प्रमाणित केलेले नफा-तोटा पत्रक त्याचा तालेबंद रिपोर्ट मंजुर करणे.

४). २०२५-२०२६ साटी शासकीय लेखा परीक्षकांनी नियुक्त करणे आणि त्याचे मोबदला अनुदान ठरवण्याची परवानगी घेणे.

५). दिनांक २९-०६-२०२५ रोजी झालेल्या विषेश सर्व साधारण सभेचे इतिवृत्त सादर करणे आणि इमारत पुनर्बांधणी समितीचा अहवाल सादर करणे.

६). अध्यक्षांच्या परवानगीने इतर विषय.

**गंजी सितारामलू**
अध्यक्ष

**महेश्वरम चंद्रशेखर**
सरचिटणीस

**सुचनाः**

- कोरम पुर्ण न झाल्यास अर्धातास पुढे ढकलुन सकाळी १०-३० वाजता हजर असलेल्या सभासदांबरोबर संघाच्या त्याच जागे मध्ये सर्व साधारण सभा घेण्यात येईल.
- या सर्व साधारण सभेच्या एजंडाची प्रत नोटीस बोर्डवर लावण्यात आलेली आहे आणि मराठी दैनिक पत्रिका द ग्लोबल टाइम्स मधी जाहीरात केलेली आहे.
- दिनंक २९-०९-२०२४ रोजी झालेल्या सर्व साधारण सभेचे आणि दिनांक २९-०६-२०२५ रोजी झालेल्या विषेश सर्व साधारण सभेचे इतिवृत्त आणि दिनंक ०१-०४-२०२४ ते ३१-०३-२०२५ शासकीय लेख परीक्षकांनी प्रमाणित केलेले नफा-तोटा पत्राक त्याचा तालेबंद रिपोर्ट तसेच दिनांक ०१-०९-२०२४ ते २९-०८-२०२५ पर्यंत केलेल्या संघाच्या विविध कार्यकमां संबंधी निवेदिका 'अहवाल' चा प्रति साभासदाला ऑनलाइन (Online) पाठवत आहे अणि संघाचे (Website) वेबसाइटवर ठेवले.
- ऑनलाइन (Online) चि सुविधा नसन्याला २०२४-२०२५ या कालावदीची आडिट रिपोर्ट, हिशोब आणि संघाचे अहवाल संघाच्या कार्यलयात ठेवण्यात येणार आहे.
- संघाच्या कामकाजा बाबत सभासदांना काही स्पष्टीकरण पाहिजे असल्यास सर्व साधारण सभेच्या सात दिवस अगोदर संघाच्या कार्यळयात लेखी पत्र देणे आवश्यक आहे.

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి – 400 014

www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

Ref. : PYS/AGM Circular/01/2024-25 తేది - 22-08-2025

# సర్వసభ్య సమావేశము

**నోటీసు - సభ్యులకు మాత్రమే**

పద్మశాలి యువక సంఘం, ముంబయి యొక్క సర్వసభ్య సమావేశము తేది 14-09-2025 ఆదివారము రోజున ఉదయం 10-00 గం॥ లకు సంఘ భవనములో ఈ క్రింది విషయములు చర్చించి నిర్ణయించుటకు గాను జరుప నిశ్చయించబడినది.

## ఎజండా

1). **తేది 22-09-2024 రోజున జరిగిన సర్వసభ్య సమావేశము యొక్క మినిట్స్ ప్రవేశపెట్టి ఆమోదము పొందుట.**

2). **తేది 01-09-2024 నుండి 22-08-2025 వరకు జరిగిన సంఘ కార్యకలాపాల "నివేదిక" ను ప్రవేశ పెట్టుట.**

3). **తేది 01-04-2024 నుండి 31-03-2025 వరకు అధికృత ఆడిటర్ ద్వార తనఖీ చేయబడిన సంఘ ఆదాయవ్యయ లెక్కలు ప్రవేశపెట్టి ఆమోదము పొందుట.**

4). **2025-2026 కు గాను అధికృత ఆడిటర్‌ను నియమించుట మరియు వారి వేతనము నిర్ణయించుటకు ఆమోదము పొందుట.**

5). **తేది 22.06.2025 రోజున జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశము యొక్క మినిట్స్ ప్రవేశపెట్టుట మరియు భవణ పునః నిర్మాణ సమితి రిపోర్టును ప్రవేశ పెట్టుట.**

6). **అధ్యక్షుల అనుమతితో ఇతర విషయములు.**

| | |
|---|---|
| **గంజి సీతారాములు**<br>అధ్యక్షులు | **మహేశ్వరం చంద్రశేఖర్**<br>ప్రధాన కార్యదర్శి |

## గమనిక

- కోరము నిండని పక్షములో అర గంట వాయిదా వేసి, ఉదయము 10-30 గంటలకు హాజరైన సభ్యులతో సర్వసభ్య సమావేశము ఆదే స్థలములో ప్రారంభించబడును.
- ఈ ఎజండా యొక్క ప్రతిని సంఘ నోటీసు బోర్డుపై పెట్టబడినది మరియు మరాఠి ది గ్లోబల్ టైమ్స్ దినపత్రికలో ప్రచురించబడినది.
- తేది 22-09-2024 రోజున జరిగిన గత సర్వసభ్య సమావేశము మరియు తేది 22-06-2025 రోజున జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశము యొక్క మినిట్స్ అదేవిధంగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు లెక్కలు మరియు 01-09-2024 నుండి 22-08-2025 వరకు జరిగిన సంఘ కార్యకలాపాల నివేదిక ప్రచురించబడుచున్నది. ఈ నివేదికను సభ్యులకు అన్‌లైన్ (Online) ద్వార పంపబడును మరియు సంఘ వైబ్‌సైట్ (Website) లో పెట్టబడును.
- అన్‌లైన్ (Online) సౌకర్యము లేనివారికి, 2024-2025 సంవత్సరము ఆడిట్ అయిన లెక్కలు మరియు సంఘ కార్యకలాపాల నివేదికను సంఘ కార్యాలయములో పెట్టబడును.
- సంఘ సభ్యులు సంఘం విషయములో ఏలాంటి స్పష్టీకరణలు కావలసినచో సర్వసభ్య సమావేశమునకు వారము రోజుల ముందుగా వ్రాతపూర్వకముగా సంఘ కార్యాలయములో అందజేయవలెను.

# ముందు మాట

***సంఘ సభ్యులందరికి నమస్కారములు!***

మన సంఘము 1938 సంవత్సరములో స్థాపించబడినది. దీనిని స్థాపించుటకు స్థలసేకరణ మరియు ఇతర విషయముల కొరకై మన పెద్దలు చాల శ్రమ పడిన విషయము తామందరికి విధితమే, సంఘం 1938లో స్థాపించిన తరువాత ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ఎంతో దీక్షతో సంఘమునకు **"పద్మశాలి యువక సంఘం"** అని నామకరణము చేసిరి. అదే విధముగా 1940 సంవత్సరములో సొసైటి యక్ట్ Society Act Regn. No. 994 ప్రకారముగా సంఘమును రిజిష్టర్డ్ చేసిరి.

సంఘం యొక్క కార్యకలాపాలను జరుపుటకు సంఘమునకు స్వంత స్థలం లేనందున మన కుల పెద్దలు చాలా శ్రమపడి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులను సంప్రదించి 666 చదరపు గజముల స్థలము 999 సంవత్సరముల వరకు లీజూపై తీసుకొనిరి. అటు తరువాత సమయానుసారంగా 1959 సంవత్సరములో Bombay Public Trust Act Regn. No. F-595(B), సంఘమును చారిటి కమీషనర్ కార్యాలయములో రిజిష్టర్డ్ చేయించి, ప్రస్తుత భవనం నిర్మించిరి. సంఘం యొక్క భవనం నిర్మించిన తరువాత మన ఆధీనమునకు వచ్చే వరకు ఎన్నో ఇబ్బందులు వచ్చెను. అయిన వాటిని ఒక్కుమ్మడిగా ఎదుర్కొని సంఘ భవనాన్ని మన ఆధీనంలోనికి తీసుకొని సంఘం యొక్క కార్యకలాపాలు సక్రమముగా జరుపబడుచున్నవి. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ గ్రేటర్ ముంబయి వారు, మనకు స్థలము తేది 29.08.1940 నాడు లీజ్ (Lease) పై ఇచ్చినారు. కాని మనకు గత 60 సంవత్సరాల నుండి Lease Agreement లేనందున Estate Department లో లీజ్‌డీడ్ గురించి తేది 16.03.1998 రోజున దరఖాస్తు చేసి ప్రయత్నములు చేయగా చివరికి తేది 21.01.2000 రోజున మన భవనము **"పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)"** అను పేరుతో 999 సంవత్సరాల Lease పై Municipal Corpn. of Greater Mumbai నుండి Lease Agreement (లీజ్ ఒప్పందం) అందినది. సంఘం యొక్క కార్యక్రమముల వివరములు తేది 11.1.1940 నుండి 31.03.1950 వరకు ఒక దశవార్షిక నివేదిక. ఆ తరువాత 01.04.1950 నుండి 31.12.1984 వరకు 35 సంవత్సరముల నివేదిక మరియు అటు పిమ్మట ఆయా కార్యవర్గ సమితులవారు కార్యకలాపాల నివేదికను క్రమముగ ప్రవేశ పెట్టుచున్నారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ ప్యాన్ నం.(Income Tax Pan No.) తేది 31.05.2007 నాడు పొందడం జరిగింది. ఇన్‌కమ్ టాక్స్ 12A రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు (Regn. Certificate) తేది 24.10.2008 న పొందడం జరిగినది.

1969 నుండి పరాధీనంలో యున్న సంఘ **గది నం. 5** ను సంఘ పరము చేయుటకై 1969 నుండి అనేక సార్లు సంఘర్షణ జరిపి చివరకు తేది 22.03.2011 రోజున మరియు పరాధీనంలో ఉన్న ఇంకో **గది నెం 3** ను తేది 05.02.2018 రోజున సంఘ ఆధీనములోకి తీసుకోబడినది. అలాగే తరువాత ధర్మకర్తల సమితి తేది 01.05.2019 నాడు ఎన్నికై మరియు కార్యవర్గ సమితి తేది 11.08.2019 నాడు ఎన్నికైన వారు కోవిడ్ సమయములో కూడ చాల ప్రయత్నములు చేసి పరాధీనంలో ఉన్న **గది నం 2 ను** తేది 07.12.2020 రోజున సంఘ ఆధీనములోకి తీసుకోబడినది అని తెలుపుటకు సంతోషించుచున్నాము.

ఇదియును గాక సంఘ ఆశయాలు అనుసరించి ప్రతి సంవత్సరము మార్కండేయ మహాముని జయంతి, గాయత్రి ధారణ మహోత్సవం, స్త్రీలకు పసుపు కుంకుమ కార్యక్రమము, మహిళ యువతులకు రంగోళి, క్రీడలు మరియు యువకులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించబడుచున్నవి. ఆదే విధముగా 26 జనవరి గణతంత్ర దినోత్సవము, 15 అగస్టున స్వాతంత్ర దినోత్సవము జాతీయ పండుగలు మరియు సంఘ స్థాపన దినోత్సవం ఎప్రిల్ 17వ రోజున మరియు ఇతర హిందు సాంప్రదాయ పండుగలను కూడ జరుపుచున్నాము. బీద విద్యార్థులకు మరియు ఎస్.ఎస్.సి, హేచ్.ఎస్.సి., డిగ్రీ, డిప్లోమా విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయుచున్నాము. అదేవిధముగా ఆరోగ్య శిభిరములు, యోగ శిభిరములు నిర్వహించ బడుచున్నవి. సంఘ ఆశయాలలో ఒకటైన విద్యకు సంభందించి ఫ్రీ ప్రైమరీ పాఠశాలను కూడ నిర్వహించ బడుచున్నది.

కంపౌండ్ డ్రేనేజ్ మరియు లాదికరన్ బండలు పరుచుట పనులు 2021వ సంవత్సరములో శాసన సభ్యులగారి నిధి నుండి చేయించనైనది. అలాగే సంఘ ఆధ్వర్యములో జ్ఞాతి బాంధవుల కొరకు వధూ-వరుల పరిచయ వేదిక (పెళ్లి పందిరి) ఆన్‌లైన్‌లో తేది 07.03.2021 న **http://padmashaliyuvaksangh.in/matrimonial/** ప్రారంభించనైనది. గత సర్వసభ్య సమావేశము అమోదము ప్రకారముగా సంఘ కంపౌడ్‌లో శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి గుడి నిర్మించనైనది. తేది 8 మరియు 9.6.2022 రెండు రోజులలో అమ్మవారి పూజలు ఘనంగా జరిపి శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి ప్రతిష్టాపన చేయనైనది.

సంఘ భవణములో ముంబయి మహానగర పాలిక నుండి సరఫరా జరుగుచున్న నీటి పైపులు చాలా పురాతన మై రంధ్రములు పడి చెడిపోయి మనకు రావలసిన ప్రెషర్ రాక నీరు సరిపోక పోయేది. కావున తేది 10.02.2025 నాడు సంభితిత బియంసి (BMC) అధికారులను సంప్రదించి అట్టి నీటి పైపులను మెయిన్ పైపు నుండి నీటి ట్యాంక్ వరకు క్రొత్త పైపులను అమర్చించనైనది. దీని వలన మనకు నీటిసరఫరా మంచిగా జరుగుచున్నది.

తేది 01.04.2024 నుండి 31.03.2025 వరకు స్టాటుటరి ఆడిటర్ ద్వారా ఆడిట్ అయిన లెక్కలు మరియు తేది 01.09.2024 నుండి 22.08.2025 వరకు జరిగిన సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టు చున్నాము.

**ధన్యవాదములతో**

ఇట్లు
తమ భవదీయులు

**పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిష్టర్డ్)**

**అనబత్తుల ప్రమోద్**
ట్రస్టీ చైర్మన్

**గంజి సీతారాములు**
అధ్యక్షులు

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి - 400 014

www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

## BOARD OF TRUSTEES

**Trustee Chairman**
Shri Anabathula Pramod

**Managing Trustee**
Shri Ponna Srinivasulu

**Trustee Members**

Shri Tirandas Satyanarayana
Shri Chilivery Mahendra
Shri Kodi Chandramouli
Smt. Sangishetty Bhagyalaxmi D.

## MANAGING COMMITTEE

**President**
Shri Ganji Seetharamulu

**General Secretary**
Shri Maheshwaram Chandrashekhar

**Vice Presidents**
Shri Lakshetty Ravindra
Smt. Cheripalli Parameshwari K.

**Joint Secretaries**
Shri Dussa Amarendra
Shri Dornala Muralidhar
Smt. Perla Geetanjali K.

**Treasurer**
Shri Dornala Balaraju

**Asst. Treasurer**
Shri Ganji Mallesh

## COMMITTEE MEMBERS

Shri Boda Srinivas
Shri Kasturi Ganesh
Shri Nalla Kashayya
Shri Putta Ganesh
Shri Domal Shankar
Shri Kodi Govardhan
Shri Pagadimarri Satyanarayana
Shri Ravva Srihari
Shri Sunki Sushilkumar

## ధర్మకర్తల సమితి (BOARD OF TRUSTEES)

| | | |
|---|---|---|
| 1. | శ్రీ ఆనబత్తుల ప్రమోద్ | ట్రస్టీ చైర్మన్ |
| 2. | శ్రీ పొన్న శ్రీనివాసులు | మేనేజింగ్ ట్రస్టీ |
| 3. | శ్రీ తిరందాస్ సత్యనారాయణ | ట్రస్టీ సభ్యులు |
| 4. | శ్రీ కోడి చంద్రమౌళి | ట్రస్టీ సభ్యులు |
| 5. | శ్రీ చిలివేరి మహేంద్ర | ట్రస్టీ సభ్యులు |
| 6. | శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి D. | ట్రస్టీ సభ్యురాలు |

## కార్యవర్గ సమతి (MANAGING COMMITTEE)

| | | |
|---|---|---|
| 1. | శ్రీ గంజి సీతారాములు | అధ్యక్షులు |
| 2. | శ్రీ లక్‌శెట్టి రవీంద్ర | ఉపాధ్యక్షులు |
| 3. | శ్రీమతి చెరిపల్లి పరమేశ్వరి K. | ఉపాధ్యక్షురాలు |
| 4. | శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ | ప్రధాన కార్యదర్శి |
| 5. | శ్రీ దుస్స అమరేంద్ర | సంయుక్త కార్యదర్శి |
| 6. | శ్రీ దోర్నాల మురళీధర్ | సంయుక్త కార్యదర్శి |
| 7. | శ్రీమతి పేర్ల గీతాంజలి K. | సంయుక్త కార్యదర్శురాలు |
| 8. | శ్రీ దోర్నాల బాలరాజు | కోశాధికారి |
| 9. | శ్రీ గంజి మల్లేష్ | సహాయ కోశాధికారి |
| 10. | శ్రీ బోడ శ్రీనివాసు | కార్యవర్గ సభ్యులు |
| 11. | శ్రీ దోమల్ శంకర్ | కార్యవర్గ సభ్యులు |
| 12. | శ్రీ కస్తూరి గణేష్ | కార్యవర్గ సభ్యులు |
| 13. | శ్రీ కోడి గోవర్ధన్ | కార్యవర్గ సభ్యులు |
| 14. | శ్రీ నల్ల కాశయ్య | కార్యవర్గ సభ్యులు |
| 15. | శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ | కార్యవర్గ సభ్యులు |
| 16. | శ్రీ పుట్ట గణేష్ | కార్యవర్గ సభ్యులు |
| 17. | శ్రీ రవ్వ శ్రీహరి | కార్యవర్గ సభ్యులు |
| 18. | శ్రీ సుంకి సుశీల్‌కుమార్ | కార్యవర్గ సభ్యులు |

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి – 400 014

www.padmashaliyuvaksangh.in ❁ E-mail : padmashaliyuvaksangh@gmail.com

# ఉప సమితిలు / SUB COMMITTEES

## అడ్మినిస్ట్రేషన్

చైర్మన్
**శ్రీ కోడి గోవర్ధన్**

కన్వీనర్
**శ్రీ గంజి మల్లేష్**

సలహాదారులు
**శ్రీ ఆనబత్తుల ప్రమోద్**

## బిల్డింగ్ మెంటనెన్స్ సమితి

చైర్మన్
**శ్రీ బోడ శ్రీనివాసు**

కన్వీనర్
**శ్రీ లక్‌శెట్టి రవీంద్ర**

సలహాదారులు
**శ్రీ తిరందాస్ సత్యనారాయణ**

## విద్యా సమితి

చైర్మన్
**శ్రీ పుట్ట గణేష్**

కన్వీనర్
**శ్రీ దోర్నాల మురలీధర్**

సలహాదారులు
**శ్రీ పొన్న శ్రీనివాసులు**

## లైబ్రరీ మరియు సాంస్కృతిక సమితి

చైర్మన్
**శ్రీ రవ్వ శ్రీహరి**

కన్వీనర్
**శ్రీ దుస్స అమరేంద్ర**

సలహాదారులు
**శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మీ**

## క్రీడా సమితి

చైర్మన్
**శ్రీ సుంకి సుశీల్‌కుమార్**

కన్వీనర్
**శ్రీ కస్తూరి గణేష్**

సలహాదారులు
**శ్రీ పొన్న శ్రీనివాసులు**

## ఆధ్యాత్మిక సమితి

చైర్మన్
**శ్రీ దోమల్ శంకర్**

కన్వీనర్
**శ్రీ పుట్ట గణేష్**

సలహాదారులు
**శ్రీ తిరందాస్ సత్యనారాయణ**

## మెడికల్ సమితి

చైర్మన్
**శ్రీ కస్తూరి గణేష్**

కన్వీనర్
**శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ**

సలహాదారులు
**శ్రీ చిలివేరి మహేంద్ర**

## పెళ్ళి పందిరి

చైర్మన్
**శ్రీ నల్ల కాశయ్య**

కన్వీనర్
**శ్రీ కోడి గోవర్ధన్**

సలహాదారులు
**శ్రీ కోడి చంద్రమౌళి**

## మహిళ మండలి

అధ్యక్షురాలు
**శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మీ D.**

కార్యాదర్శురాలు
**శ్రీమతి చెరిపల్లి పరమేశ్వరి K.**

కోశాధికారి
**శ్రీమతి పేర్ల గీతాంజలి K.**

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి - 400 014

www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

## మహిళా మండలి / MAHILA MANDALI

అధ్యక్షురాలు

**శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి**

ఉపాధ్యక్షురాలు

**శ్రీమతి జిల్ల శారద**

కార్యదర్శురాలు

**శ్రీమతి చెరిపెల్లి పరమేశ్వరి**

సంయుక్త కార్యదర్శులు

**శ్రీమతి బిట్ల సోని**

కోషాధికారి

**శ్రీమతి పేర్ల గీతాంజలి**

సహా. కోశాధికారి

**శ్రీమతి ఏలే తేజశ్రీ**

సభ్యురాండ్లు

| | |
|---|---|
| **శ్రీమతి అడ్డగట్ల ఐశ్వర్య** | **శ్రీమతి అన్నం సరస్వతి** |
| **శ్రీమతి చెడుదూపు పద్మ** | **శ్రీమతి చెన్న శిరీష** |
| **శ్రీమతి దొంత ప్రభావతి** | **శ్రీమతి ఇడం పద్మ** |
| **శ్రీమతి గట్టుపెల్లి వాణి** | **శ్రీమతి గుజ్జరి జానవి** |
| **శ్రీమతి కైరంకొండ లక్ష్మి** | **శ్రీమతి కండ్లపల్లి కవిత** |
| **శ్రీమతి కస్తూరి సావిత్ర** | **శ్రీమతి మహేశ్వరం సాక్షి** |
| **శ్రీమతి మంచె సవిత** | **శ్రీమతి పగుడాల రోహిణి** |
| **శ్రీమతి సందు లత** | **శ్రీమతి సీత రేఖ** |

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి - 400 014

www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

## భవణ పునర్‌నిర్మాణ సమితి - 2023

శ్రీ ఆనబత్తుల ప్రమోద్

శ్రీ పొన్న శ్రీనివాసులు

శ్రీ తిరందాసు సత్యనారాయణ

శ్రీ కోడి చంద్రమౌళి

శ్రీ బుధారపు రాజారాం

శ్రీ అనుమల్ల సుభాష్

శ్రీ ఏలె శ్రీనివాస్

శ్రీ గంజి సీతారాములు

శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ - కన్వీనర్

శ్రీ దోర్నాల బాలరాజు

శ్రీ లక్షెట్టి రవీంద్ర

శ్రీ ముశం నారాయణ

శ్రీ పాపని సుధర్శన్

## భవణ పునర్ నిర్మాణ సమితి సమావేశముల హాజరి

తేది 05-07-2023 నుండి 22-08-2025 వరకు ప్రస్తుత భవణ పునర్ నిర్మాణ సమితి సమావేశములు జరిపిన 20 సమావేశములకు హాజరైన సభ్యులు

| క్ర. సంఖ్య | పేర్లు | హాజరి |
|---|---|---|
| 1. | శ్రీ ఆనబత్తుల ప్రమోద్ | 18 |
| 2. | శ్రీ గంజి సీతారాములు | 20 |
| 3. | శ్రీ పొన్న శ్రీనివాసులు | 16 |
| 4. | శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ – కన్వీనర్ | 19 |
| 5. | శ్రీ తిరందాస్ సత్యనారాయణ | 14 |
| 6. | శ్రీ కోడి చంద్రమౌళి | 17 |
| 7. | శ్రీ లక్షెట్టి రవీంద్ర | 12 |
| 8. | శ్రీ దోర్నాల బాలరాజు | 19 |
| 9. | శ్రీ బుధారపు రాజారాం | 13 |
| 10. | శ్రీ ముశం నారాయణ | 09 |
| 11. | శ్రీ అనుమల్ల సుభాష్ | 06 |
| 12. | శ్రీ పాపని సుధర్శన్ | 05 |
| 13. | శ్రీ ఏలె శ్రీనివాస్ | 13 |

ఈ విధముగా సమావేశములు ఏర్పాటు చేసి భవణ పునర్ నిర్మాణమునకు సంబంధించిన ముఖ్యమైన విషయములను ప్రవేశపెట్టి చర్చించి నిర్ణయములు తీసుకొని కార్యకలాపాలను నిర్వహించనైనది.

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి - 400 014

www.padmashaliyuvaksangh.in ❁ E-mail : padmashaliyuvaksangh@gmail.com

## సంయుక్త సమావేశముల హాజరి

తేది 01-09-2024 నుండి 22-08-2025 వరకు ప్రస్తుత ధర్మకర్తల మరియు
కార్యవర్గ సంయుక్త సమావేశములుజరిపిన 15 సమావేశములకు హాజరైన సభ్యులు

### ధర్మకర్తల సమితి

| క్ర. సంఖ్య | పేర్లు | పదవి | హాజరి |
|---|---|---|---|
| 1. | శ్రీ ఆనబత్తుల ప్రమోద్ | ట్రస్టీ చైర్మన్ | 14 |
| 2. | శ్రీ పొన్న శ్రీనివాసులు | మేనేజింగ్ ట్రస్టీ | 11 |
| 3. | శ్రీ తిరందాస్ సత్యనారాయణ | ట్రస్టీ సభ్యులు | 15 |
| 4. | శ్రీ కోడి చంద్రమౌళి | ట్రస్టీ సభ్యులు | 13 |
| 5. | శ్రీ చిలివేరి మహేంద్ర | ట్రస్టీ సభ్యులు | 06 |
| 6. | శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి D. | ట్రస్టీ సభ్యురాలు | 02 |

### కార్యవర్గ సమితి

| క్ర. సంఖ్య | పేర్లు | పదవి | హాజరి |
|---|---|---|---|
| 1. | శ్రీ గంజి సీతారాములు | అధ్యక్షులు | 15 |
| 2. | శ్రీ లక్షెట్టి రవీంద్ర | ఉపాధ్యక్షులు | 07 |
| 3. | శ్రీమతి చెరిపెల్లి పరమేశ్వరి K. | ఉపాధ్యక్షురాలు | 07 |
| 4. | శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ | ప్రధాన కార్యదర్శి | 15 |
| 5. | శ్రీ దుస్స అమరేంద్ర | సహాయ కార్యదర్శి | 10 |
| 6. | శ్రీ దోర్నాల మురళీధర్ | సహాయ కార్యదర్శి | 09 |
| 7. | శ్రీమతి పేర్ల గీతాంజలి K. | సహాయ కార్యదర్శురాలు | 06 |
| 8. | శ్రీ దోర్నాల బాలరాజు | కోశాధికారి | 14 |
| 9. | శ్రీ గంజి మల్లేష్ | సహాయ కోశాధికారి | 12 |
| 10. | శ్రీ బోడ శ్రీనివాసు | కార్యవర్గ సభ్యులు | 09 |
| 11. | శ్రీ దోమల్ శంకర్ | కార్యవర్గ సభ్యులు | 15 |
| 12. | శ్రీ కస్తూరి గణేష్ | కార్యవర్గ సభ్యులు | 04 |
| 13. | శ్రీ కోడి గోవర్ధన్ | కార్యవర్గ సభ్యులు | 09 |
| 14. | శ్రీ నల్ల కాశయ్య | కార్యవర్గ సభ్యులు | 15 |
| 15. | శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ | కార్యవర్గ సభ్యులు | 10 |
| 16. | శ్రీ పుట్ట గణేష్ | కార్యవర్గ సభ్యులు | 10 |
| 17. | శ్రీ రవ్వ శ్రీహరి | కార్యవర్గ సభ్యులు | 05 |
| 18. | శ్రీ సుంకి సుశీల్‌కుమార్ | కార్యవర్గ సభ్యులు | 05 |

ఈ విధముగా సమావేశములు ఏర్పాటు చేసి సంఘమునకు సంబంధించిన ముఖ్యమైన విషయములను ప్రవేశపెట్టి చర్చించి నిర్ణయములు తీసుకొని కార్యకలాపాలను నిర్వహించనైనది.

☎ 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595(B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940)

ప్లాట్ నం. 41, సదానంద్ జాధవ్ మార్గ్, కేశర్ బాగ్ వద్ద, నాయిగాం, దాదర్ (పూ), ముంబయి – 400 014

www.padmashaliyuvaksangh.in ❀ E-mail : padmashaliyuvaksangh@gmail.com

## ధర్మకర్తల సమావేశములు

**తేది 01-09-2024 నుండి 22-08-2025 వరకు ప్రస్తుత జరిపిన 03 సమావేశములకు హాజరైన సభ్యులు**

| క్ర. సంఖ్య | పేర్లు | పదవి | హాజరి |
|---|---|---|---|
| | **ధర్మకర్తల సమితి** | | |
| 1. | శ్రీ ఆనబత్తుల ప్రమోద్ | ట్రస్టీ చైర్మన్ | 03 |
| 2. | శ్రీ పొన్న శ్రీనివాసులు | మేనేజింగ్ ట్రస్టీ | 03 |
| 3. | శ్రీ తిరందాస్ సత్యనారాయణ | ట్రస్టీ సభ్యులు | 03 |
| 4. | శ్రీ కోడి చంద్రమౌళి | ట్రస్టీ సభ్యులు | 02 |
| 5. | శ్రీ చిలివేరి మహేంద్ర | ట్రస్టీ సభ్యులు | 02 |
| 6. | శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి D. | ట్రస్టీ సభ్యురాలు | 01 |
| | **ఎక్స్-ఆఫిషియా** | | |
| 1. | శ్రీ గంజి సీతారాములు | అధ్యక్షులు | 01 |
| 2. | శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ | ప్రధాన కార్యదర్శి | 03 |
| 3. | శ్రీ దోర్నాల బాలరాజు | కోశాధికారి | 03 |

## కార్యవర్గ సమితి సమావేశములు

**తేది 01-09-2024 నుండి 22-08-2025 వరకు జరిపిన 03 సమావేశములకు హాజరైన సభ్యులు**

| క్ర. సంఖ్య | పేర్లు | పదవి | హాజరి |
|---|---|---|---|
| | **కార్యవర్గ సమితి** | | |
| 1. | శ్రీ గంజి సీతారాములు | అధ్యక్షులు | 03 |
| 2. | శ్రీ లక్షెట్టి రవీంద్ర | ఉపాధ్యక్షులు | 03 |
| 3. | శ్రీమతి చెరిపెల్లి పరమేశ్వరి K. | ఉపాధ్యక్షురాలు | 01 |
| 4. | శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ | ప్రధాన కార్యదర్శి | 02 |
| 5. | శ్రీ దుస్స అమరేంద్ర | సహాయ కార్యదర్శి | 03 |
| 6. | శ్రీ దోర్నాల మురళీధర్ | సహాయ కార్యదర్శి | 01 |
| 7. | శ్రీమతి పేర్ల గీతాంజలి K. | సహాయ కార్యదర్శురాలు | 01 |
| 8. | శ్రీ దోర్నాల బాలరాజు | కోశాధికారి | 03 |
| 9. | శ్రీ గంజి మల్లేష్ | సహాయ కోశాధికారి | 02 |
| 10. | శ్రీ బోడ శ్రీనివాసు | కార్యవర్గ సభ్యులు | 03 |
| 11. | శ్రీ దోమల్ శంకర్ | కార్యవర్గ సభ్యులు | 03 |
| 12. | శ్రీ కస్తూరి గణేష్ | కార్యవర్గ సభ్యులు | 02 |
| 13. | శ్రీ కోడి గోవర్ధన్ | కార్యవర్గ సభ్యులు | 02 |
| 14. | శ్రీ నల్ల కాశయ్య | కార్యవర్గ సభ్యులు | 03 |
| 15. | శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ | కార్యవర్గ సభ్యులు | 02 |
| 16. | శ్రీ పుట్ట గణేష్ | కార్యవర్గ సభ్యులు | 01 |
| 17. | శ్రీ రవ్వ శ్రీహరి | కార్యవర్గ సభ్యులు | 01 |
| 18. | శ్రీ సుంకి సుశిల్‌కుమార్ | కార్యవర్గ సభ్యులు | 00 |
| | **ఎక్స్-ఆఫిషియా** | | |
| 1. | శ్రీ ఆనబత్తుల ప్రమోద్ | ట్రస్టీ చైర్మన్ | 03 |
| 2. | శ్రీ పొన్న శ్రీనివాసులు | మేనేజింగ్ ట్రస్టీ | 02 |

ఈ విధముగా సమావేశములు ఏర్పాటు చేసి సంఘమునకు సంబంధించిన ముఖ్యమైన విషయములను ప్రవేశపెట్టి చర్చించి నిర్ణయములు తీసుకొని కార్యకలాపాలను నిర్వహించనైనది.

# మన సంఘం ద్వార జరిగిన కార్యకలాపాలు

1. ధర్మకర్తల మరియు కార్యవర్గము యొక్క చేంజ్ రిపోర్టులు మరియు అధాయవ్యయ లెక్కలు చారిటి కమిషన్ కార్యాలయములో ఇప్పటి వరకు అఫ్‌డేటై ఉన్నది.

2. బియమ్‌సి (BMC) మ్యారేజ్ పర్‌మీషన్ పెండింగ్‌లో ఉన్న బ్యాలన్స్ పెనాల్టి మొత్తం చెల్లించడం జరిగినది ప్రస్తుతము ఇ సంవత్సరము యొక్క లెక్కలు జమకుర్చి అట్టి రొక్కము చెల్లించడము జరుగబడును అని తెలుపుచున్నాము.

3. కోమల్ క్యాటరింగ్ & డేకోరేటర్ వారి నుండి మోనోపోలి గురించి రూ॥ 11 లక్షలు బ్యాలన్స్ పెండింగ్‌లో ఉండెను దానికి గాను అతను ఇచ్చిన చెక్కు బౌన్స్ అయినందున కోమల్ క్యాటరింగ్ & డేకోరేటర్ పై అండర్ సెక్షన్ 138 క్రింద చెక్కు బౌన్స్ కేసు వేయడం జరిగినది. కేసు నం. 700419/2023 తేది 13.03.2023 ఇట్టి కేసును మన సంఘం లీగల్ సలహాదారులు అడ్వకేట్ శ్రీ మహేశ్ ధురి గారితో కేసు విషయములు చూసుకుంటున్నాము.

4. మన సంఘమునకు 80–జి విరాళము సర్టిఫికట్ (80-G Donation Certificate) కొరకై ఆదాయ పన్ను (ఇన్‌కమ్ టెక్స్) కార్యాలయముతో ప్రస్తుతము ప్రయత్నము జరుగుచున్నది.

5. సంఘ ఘటన నియమావళి సవరణకై తేది 31.10.2024 వరకు సూచనలు వ్రాత పూర్వకముగ ఇవ్వమని సభ్యులకు కోరడము జరిగినది అదేవిధముగా చాలా సూచనలు సభ్యులు పంపించినారు అట్టి సూచనలను కొందరు ప్రముఖులతో అనగా ఘటన గురించి ఆవగాహన ఉన్నవారితో కలసి కొన్ని సమావేశములు జరుపనైనది. అలాగే ఇతర సంఘాల ఘటనలను అభ్యసించి మన సంఘమునకు కావలసిన నియమాలను తయారు చేయుచున్నాము.

6. సంఘ భవనములో ముంబయి మహానగర పాలిక నుండి సరఫరా జరుగుచున్న నీటి పైపులు చాలా పురాతన మై రంధ్రములు పడి చెడిపోయి మనకు రావలసిన ప్రెషర్ రాక నీరు సరిపోక పోయేది. కావున తేది 10.02.2025 నాడు సంభితిత బియంసి (BMC) అధికారులను సంప్రదించి అట్టి నీటి పైపులను మెయిన్ పైపు నుండి నీటి ట్యాంక్ వరకు క్రొత్త పైపులను అమర్చించనైనది. దీని వలన మనకు నీటిసరఫరా మంచిగా జరుగుచున్నది అని తెలుపుచున్నాము.

7. మహిళ దినోత్సవం సందర్భంగా ముంబాయి ప్రాంతీయ పద్మశాలి సంఘం వారు తేది 12.04.2025 రోజున రాష్ట్రీయ మిల్ మజ్‌దూర్ సంఘ్ హాలులో మహిళల కొరకై సాంస్కృతిక కార్యక్రమము నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమమునకు గాను ప్రతి తెలుగు సంఘం వారికి ఒక పండుగపై కార్యక్రమము చేయాలని తెలిపినారు, అందులో మన పద్మశాలి యువక సంఘానికి “2000 సం॥ నుండి 2025 సం॥ వరకు మహీళలలో వచ్చిన మార్పులు” పై నృత్య నాటిక చేయాలని తెలిపినారు. మన సంఘ మహిళా మండలి వారు మరియు స్థానిక మహిళలు అందురు కలసి ఇట్టి కార్యక్రమమును దిగ్విజయముగా ప్రదర్శన చేయనైనది. అట్టి సాంస్కృతిక కార్యక్రమములో మన సంఘమునకు రెండవ సంవత్సరము కూడ ఉత్తమ ప్రదర్శనగా మొదటి బహుమతి పొందనైనది. అందుకు మహిళా మండళి వారికి ధన్యావాదములు తెలిపుచున్నాము.

8. భవన పున నిర్మాణ సమితితో కలిసి తేది 24.03.2024 నాటి సర్వసభ్య సమావేశము ఆదేశానుసారముగా భవన నిర్మాణ ప్లాన్స్ మరియు ప్రోజెక్ట్ రిపోర్టుల గురించి మొదలు బిల్డింగ్ సర్వే రిపోర్టు గురించి గవర్నమెంట్ లైసన్స్ సర్వేయర్‌తో రిపోర్టులు తయారు చేయించడం జరిగినది. అటు తరువాత ఇద్దరి ఆర్కిటెక్చర్ ద్వార భవన నిర్మాణ ప్లాన్స్‌లను మరియు ప్రోజెక్ట్ రిపోర్టులను తయారు చేయించడం జరిగినది. వీరి ఇద్దరి ఆర్కిటెక్చర్‌ల ప్లాన్స్‌లను తీసుకొని మనకు నచ్చిన దానిని ఒకరిది ఫైనల్ ప్లాను మరియు ప్రోజెక్ట్ రిపోర్టును తయారు చేయించడం జరిగింది. అదేవిధముగా భవన నిర్మాణమునకు కావలసిన ఖర్చులకై విరాళములు ఏ విధముగా సేకరించాలని మార్గం అన్వేషించడం జరుగుచున్నది. సంఘ భవణ పునర్ నిర్మాణ అవగాహన కొరకు వివిధ ప్రాంతాల సంఘాలలో సమావేశాలు నిర్వహించి దానికి జరుగు ఖర్చులను మరియు ఆర్థిక వనరుల విషయములను ప్రస్తావించనైనది. అదే విధంగా తేది 22.06.2025 నాడు ప్రత్యేక సర్వసభ్య సమావేశము పెట్టనైనది.

## మన సంఘంలో జరుగుచున్న కార్యక్రమాలు

1. సంఘ ఆధ్వర్యములో అంబిక యోగా కుటీర్ ద్వార యోగా శిభిరము ప్రతి ఆదివారము ఉదయం 7.00 గంటల నుండి 9.30 గంటల వరకు జరుపు చున్నాము. ఇప్పుడికి 41 శిభిరములు విజయవంతముగా జరిగినవి.
2. సంఘములో గ్రంథాలయము పేరున దిన, వార పత్రికలు చదువుటకు మరియు వాటిని పెట్టుటకు ప్రత్యేక స్టాండ్ ఏర్పాటు చేయనైనది. ఇందులో తెలుగు, ఇంగ్లీషు, హింది, మారాఠి దిన పత్రికలతో పాటు మాస పత్రికలు కూడ పెట్టడము జరుగుచున్నది.
3. ప్రీ-ప్రైమరి పాఠశాలలో రక్షాబంధనము, స్వాతంత్ర్య దినోత్సవము ఉపాధ్యాయుల దినోత్సవము, దీపావళి పార్టి, క్రిస్టమస్ పార్టి, గణతంత్ర దినోత్సవము, స్కూల్ పిక్‌నిక్ జరుపుతూ అలాగే ఆటల, చిత్రకళ, వేషభూష పోటీలను నిర్వహిస్తూ వార్షిక దినోత్సవము కూడ జరుపబడుచున్నది.
4. సంఘ అధ్వర్యములో వధూ-వరుల పరిచయ వేదిక (పెళ్లి పందిరి) ఆన్‌లైన్‌లో ప్రారంభించనైనది. **http://padmashaliyuvaksangh.in/matrimonial/ (PYS Matrimonial Online Website)** దీనికి కాను చాలా మంచి ప్రతిస్పందన వస్తున్నది.
5. సంఘ అధ్వర్యములో ఎన్ ఆర్ వై అకాడిమి ద్వార **'అబకాస్ వేదిక్ మ్యాత్స్ క్లాసు' "Abacus Vedic Maths"** ప్రారంభించనైనది, ప్రతి శనివారము మరియు అదివారము మన సంఘ పాఠశాలలో నిర్వహించ బడుచున్నది అలాగే మన సంఘ సభ్యుల పిల్లలకు 25% డిస్కంట్ ఇవ్వబడును.
6. మన సంఘంలో కరాటే క్లాస్ మరియు డ్యాన్స్ క్లాసులు తక్కువ ఫీసుతో ప్రారంభించనైనది, ఇట్టి అవకాశాన్ని సంఘ సభ్యులు వారి పిల్లల కొరకు సద్వినియోగము చేసుకోవలయునని తెలుపుచున్నాము.
7. ఎమ్.ఎ. పోధార్ రుగ్నాలయ్, వర్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిభిరములు జరుగుచున్నవి. అలాగే ఇన్‌సైట్ క్లినిక్ (ASG కంటి అసుపత్రి యునిట్) వారి సంయుక్త ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించ బడుచున్నది.


## మన సంఘం ద్వార జరగబోవు కార్యకలాపాలు

1. తేది 21.09.2025 నాడు పద్మశాలి జాతిపితమహా ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్‌బాపూజి గారి వర్ధంతి సంఘ భవణములో జరుప బడును.
2. తేది 27.09.2025 నాడు పద్మశాలి జాతిపితమహా ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్‌బాపూజి గారి జయంతి వేడుకలు మన సంఘ భవణములో జరుప బడును.
3. బతుకమ్మ పండుగలు అనగా ఎంగిలి పూవ్వు బతుకమ్మ ఆదివారము తేది 21.09.2025 మరియు సద్దుల బతుకమ్మ సోమవారము తేది 29.09.2025 న సంఘ భవణములో జరుపబడును.
4. దసరా పండుగ వేడుకలు గురువారము తేది 02.10.2025 నాడు జరుప బడును.
5. దీపావళి లక్ష్మిపూజ కార్యక్రమము మంగళవారము తేది 21.10.2025 నాడు జరుపబడును.
6. విద్యా సంవత్సరము 2024-2025లో పదవ తరగతి, పన్నెండవ తరగతి, డీగ్రీ, డిప్లామ మరియు గ్రాజ్యుయేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థి మరియు విద్యార్థులకు సన్మాన కార్యక్రమము అతి త్వరలో జరుపబడును.

కాబట్టి పై కార్యక్రమములకు సంఘ సభ్యులు తెలుగు బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన గలరని మనవి.

## మన సంఘం ద్వార చేసిన ఆర్థిక సహాయములు / విరాళాలు (2024-2025)


1. శ్రీ పద్మశాలి తెలుగు సంఘం, కోకిరి అగర్, అంటాప్‌హిల్ వారికి వారి సంఘ కార్యాలయము కొరకు ప్లాస్టిక్ ఖుర్చీలు మరియు భీరువ కొరకు రూ।। 20,000/- విరాళముగా ఇవ్వనైనది.
2. శ్రీమతి పెంట జమున, ముంబాయి గారికి వారి పిల్లల ఎజ్యుకేషన్ కోరకు రూ।। 10,000/- విరాళముగా ఇవ్వనైనది.
3. ముంబాయి ప్రాంతీయ పద్మశాలి సంఘం వారికి బతుకమ్మ పండుగ కొరకు రూ।। 10,000/- విరాళముగా ఇవ్వనైనది.
4. శ్రీ పద్మశాలి తెలుగు సమాజ్, సయిన్ కోలివాడ వారికి శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్సవము వేడుకల కోరకై వారి సోవినర్ కొరకు రూ।। 25,000/- విరాళముగా ఇవ్వనైనది.
5. ఆఖిల పద్మశాలి సమాజ్, కామాటిపూర, ముంబయి వారికి వారి 100 సంవత్సరముల వేడుకల కోరకై వారి సోవినర్ కొరకు రూ।। 15,000/- విరాళముగా ఇవ్వనైనది.



సంఘ స్థాపిత ప్రముఖులు, సంఘ భవన స్థలసేకరణ నిర్మాణమునకై ఆర్థిక మరియు అన్ని విదాల తోడ్పడిన వారు

**కీ॥శే॥ శ్రీ గుర్రపు వీరయ్య నాగయ్య (మాస్టర్) / Late Shri Gurrapu Veerayya Nagayya (Master)**

He has contributed funds to obtain the premises and to construct the Building for the Sangh



**Executive Committee Members of the Sangh**

Who have helped in securing the premises and construction of building for the sangh

*Left Side Sitting* : **Late Shri Ankala Rajayya, Late Shri Mungapati Narayana. Late Shri Udutha Ramayya, Late Shri Komati Venkayya.**

*Left Side Standing :* **Late Shri Golla Shivram, Late Shri Kyatham Nagayya, Late Shri Chakleti Veerayya**

# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

తేది 02.10.2024, బుధవారము రోజున ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ వేడుకలు





తేది 05.10.2024, శనివారము రోజున దాండియ మరియు కోలాటాల పండగ వేడుకలు





తేది 10.10.2024, గురువారము రోజున సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు







# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## తేది 26.10.2024, శనివారము విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారములు












## తేది 12.10.2024, శనివారము దసర స్నేహా సమ్మేళనము మరియు శమి వృక్షపూజ





## తేది 01.11.2024, శుక్రవారము రోజున దీపావళి లక్ష్మిపూజ వేడుకలు





# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## తేది 28 & 29.12.2024, శని & ఆదివారము క్యారమ్ & చెస్ ఆటల పోటీలు








## తేది 05.01.2025, ఆదివారము రోజన వెన్ను నొప్పి గురించి ప్రత్యేక యోగతరగతి





## తేది 04 & 05.01.2025, శని & ఆదివారము మహిళల ముగ్గుల పోటీలు మరియు ఆటల పోటీలు






# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

**తేది 12.01.2025, ఆదివారము క్యాన్సర్ స్క్రీనింగ్ టేస్ట్ ఫర్ లేడీస్ మెడికల్ క్యాంపు**




**తేది 14.01.2025, మంగళవారము మహిళా సమ్మేళణ - పసుపు కుంకుమ కార్యక్రమము**
















# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## తేది 18.01.2025, శనివారము పివైఎస్ స్కూలు పిల్లల ఫాన్సి డ్రెస్ (FANCY DRESS) పోటీలు









## తేది 26.01.2025, ఆదివారము రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు










# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

తేది 01.02.2025, శనివారము రోజున శ్రీ మార్కండేయ మహాముని జన్మదిన వేడుకలు













తేది 22.02.2025, శనివారము రోజున పివైఎస్ ప్రి-ప్రైమరి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

**తేది 22.02.2025, శనివారము రోజున పివైఎస్ ప్రి-ప్రైమరి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు**







**తేది 26.02.2025, బుధవారము రోజున మహా శివరాత్రి పూజ కార్యక్రమము**





**తేది 30.03.2025, ఆదివారము రోజున ఉగాది వేడుకలు**




**తేది 06.04.2025, ఆదివారము రోజున రక్తదాన మరియు కంటి పరీక్షల శిభిరము**






# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

తేది 17.04.2025, గురువారము రోజున 88వ సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు











తేది 08.06.2025, ఆదివారము రోజున ఉచిత వైద్య పరీక్ష శిబిరము.






తేది 21.06.2025, శనివారము రోజున 11వ ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు





# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

తేది 29.06.2025, ఆదివారము ఉచిత సువర్ణ ప్రాశాన్ మహాశిభిరము.





తేది 13.07.2025, ఆదివారము రోజున శ్రీ పోచమ్మ దేవి బోనాల పండుగ వేడుకలు







తేది 12.04.2025, ముంబాయి ప్రాంతీయ పద్మశాలి సంఘం వారి మహిళ దినోత్సవ వేడుకలు



# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## తేది 09.08.2025, శనివారము రోజున గాయత్రి ధారణ, జంధ్యాల పౌర్ణమి వేడుకలు









## తేది 15.08.2025, శుక్రవారము స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## భవన పునర్ నిర్మాణమునకై విరాళాలు సేకరించుట కొరకు వివిధ అనుభంధ సంఘాల మరియు ప్రముఖులతో సమావేశములు



పద్మశాలి యువక సంఘంలో భవన పునర్నిర్మాణ అప్పీల్ ఫారం & రసీదు ప్రారంభోత్సవం



స్థానిక ఎమ్.ఎల్.ఎ. శ్రీ కాళిదాస్ కొలంబ్కర్ గారితో చర్చ



టర్నర్ సానిటోరియం తెలుగు సంఘం, బోయివాడ



శ్రీ పద్మశాలి తెలుగు సంఘం, కోకిరి ఆగర్, ఆంటాప్‌హిల్



శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం, అంబేడ్కర్ నగర్



శ్రీ పద్మశాలి తెలుగు సమాజ్ సంఘం, సైన్ కోలివాడ



సంఘ భవనములో ముంబయి మహానగర పాలిక వారు తేది 10.02.2025 నాడు నీటి పైపులను మెయిన్ పైపు నుండి మన సంఘ ప్రాంగణము వరకు క్రొత్త పైపులను అమర్చించనైనది.

# మినిట్స్

**తేది 22-09-2024, ఆదివారము రోజున జరగిన సర్వసభ్య సమావేశము**

***సంఘ సభ్యులందరికి నమస్కారములు!...***

తేదీ 22 సెప్టెంబర్ 2024, ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు జరుగనున్న సర్వసభ్య సమావేశము కోరం నిండని పక్షమున  ఒకగంట వాయిదావేసి ఉదయం 11:00 గంటలకు పదాధికారులు దీప ప్రజ్వలన చేసి హాజరైన సభ్యులతో సమావేశం ప్రారంభించ బడినది.

**ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** ధర్మకర్తలను మరియు కార్యవర్గ సభ్యులను సభా వేదికపైకి ఆహ్వానించినారు అలాగే ఈ నాటి సర్వసభ్య సమావేశమునకు సంఘ అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు సభాధ్యక్షులుగా ఉంటారని తెలిపినారు.

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** మాట్లాడుతు సర్వసభ్య సమావేశమునకు హాజరైన సభ్యులకు స్వాగతం పలుకుతు ఇటీవల స్వర్గస్థులైన మన జీవత సభ్యులకు శ్రద్ధాంజలి ఘటించాలని కోరినారు మరియు ఈ కాలవ్యదిలో పరమ పదించిన  మన జీవిత సభ్యులకు ఆత్మకుశాంతి చేకుర్చుటకై హాజరైన సభ్యులందరు రెండు నిమిషముల మౌనము పాటించ వలసినదిగా కోరినారు. అందరు దానిని అనుసరించి రెండు నిమిషములు మౌనము వహించి నివాళులర్పించినారు.

అలాగే ఒక విషయము పట్ల సామరస్యంగా అవగహనతో చర్చ జరుప వలెనని హాజరైన సభ్యులను కోరినారు.

**<u>ఎజండా నం.1</u>**

**తేది 24.03.2024 రోజు నా జరిగిన సర్వసభ్య సమావేశం యొక్క మినిట్స్ ప్రవేశపెట్టి ఆమోదం పొందుట.**

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** ప్రధాన కార్యదర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారిని గత సర్వసభ్య సమావేశం యొక్క మినిట్స్ ను ప్రవేశపెట్టమని కోరినారు.

**ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** మాట్లాడుతూ మినిట్స్ అందరికి ఆన్‌లైన్ ద్వారా పంపించినాము అందులో ఏమైన రాని విషయాలు ఉంటే తెలియజేయమన్నారు లేక ఏమైన సందేహాలు ఉంటె సభాధ్యక్షులు అట్టి సందేహాలకు స్పష్టత ఇవ్వబడుతుంది అని అన్నారు.

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** మాట్లాడుతూ, ఎలాంటి సందేహాలు లేనందున, గత సమావేశం యొక్క మినిట్స్ అందరి సమ్మతితో ఆమోదించ బడ్డాయని ప్రకటించారు.

సూచించిన వారు – శ్రీ అనుమల్ల సుభాష్ గారు మరియు

బలపరచిన వారు – శ్రీ బుధారపు రాజారాం గారు

**ఫాలో ఆప్ యాక్షన్**

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** మాట్లాడుతు గత సమావేశంలో భవనం పునర్వికాస ప్రతిపాదన పై చర్చ జరిగెను అందులో సభ్యుల సూచన ప్రకారం ప్రత్యేక బ్యాంకు ఖాతా చేయ వలయునని మరియు

కొన్ని ప్రణాలికతో ముందుకు రావాలని నిర్ణయం జరిగెను అందుకే ఇట్టి సమావేశములో ఒక ప్రత్యేక ఎజెండాతో మేము మీ ముందుకు వచ్చాము మరియు ఘటన సవరణ పై ఇంతకుముందు సమావేశంలో చర్చ జరగెను కాని సమయం లేనందున అట్టి అజెండాను ప్రత్యేక సమావేశం పెట్టి చర్చించాలని నిర్ణయం జరిగింది. ఇట్టి సమావేశములు మీకు ఒక్క డ్రాఫ్ట్ ఘటన కాపీ ఇవ్వడం జరిగెను అందులో ఏమైన చేర్పులు మార్పులు ఉంటె తేది 31 అక్టోబర్ 2024 లోపు మాకు వ్రాతపూర్వకంగా అందచేయాలని సభాధ్యక్షులు కోరినారు.

**<u>ఎజెండా నం. 2</u>**

**తేది 4 మార్చి 2024 నుండి 31 ఆగస్ట్ 2024 జరిగిన సంఘ కార్యకలాపాలను ప్రవేశ పెట్టుట**

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారిని సంఘ కార్యకలాపాల నివేధికను ప్రవేశ పెట్టమని కోరినారు.

**ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** సంఘ కార్యకలాపాల వివరాలు నివేదికలో 45వ పేజీ నుండి ఫోటోలతో సహా ముద్రించబడ్డాయని తెలియజేశారు మరియు ఏవైనా సందేహాలు ఉంటే మేము వాటిని స్పష్టికరణ ఇవ్వగలము అని అన్నారు.

సంఘ కార్యకలాపాలలో అధ్యక్షులు మాట్లాడుతూ చారిటీ కమిషన్ ఆఫీసులో 2019 నుండి 2026 వరకు సమర్పించినా చేంజ్ రిపోర్ట్ ఆమోదం పొందడం జరిగెను అలాగే BMC లో ప్రస్తుతము మనకు ఎలాంటి బకాయలు లేవు చివరి మొత్తం కూడా మనము కట్టేసినాము అని తేలిపినారు.

రెండో ఎజెండా అందరి సమ్మతితో ఆమోదం పొందడం జరిగెను అని అధ్యక్షుడు గంజి సీతారాములు ప్రకటించారు.

సూచించిన వారు – శ్రీ కొండా రాజేంద్రప్రసాద్ గారు

బలపరచిన వారు – శ్రీ కైరంకొండ ప్రవీణ్ గారు

**<u>ఎజెండా నం. 3</u>**

**తేది 01-04-2023 నుండి 31-03-2024, వరకు అధికృత ఆడిటర్ ద్వార తనఖి చేయబడిన సంఘ ఆధాయవ్యయ లెక్కలు ప్రవేశపెట్టి ఆమోదము పొందుట.**

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారిని వార్షిక లెక్కలును ప్రవేశ పెట్టమని కోరారు.

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు –** మట్లాడుతు పేజీ నంబర్ 56 నుండి పేజీ నంబర్ 59 వరకు వార్షిక నివేదిక లెక్కలు ముద్రించబడిందని సభ్యులకు తెలియజేశారు మరియు పేజీ సంఖ్య 60 నుండి పేజీ సంఖ్య 69 వరకు మొత్తం వార్షిక ఖాతాలు ముద్రించబడ్డాయి అదేవిధంగా మీకు ఏవైనా సందేహాలు ఉంటే మరియు అవసరమైన వివరాలకు సమాధానం ఇవ్వగలమని తెలిపినారు.

**శ్రీ గంజి వెంకటేశ్వర్లు గారు –** వార్షిక లెక్కలలో ఈ క్రింది ప్రశ్నలు అడిగారు –

1) భవన మరమ్మతులు మరియు నిర్వాహణ ఖర్చుల వివరాలు మరియు ప్రతి సంవత్సరం దాదాపు రూ. 3 లక్షల ఖర్చులు జరుగుతున్నట్లు నేను గమనించానని ఆయన అన్నారు.

2) MCGM హాల్ అద్దె ఛార్జీల వివరాలు అడిగారు.

3) ఈ సంవత్సరం విరాళాల తగ్గింది మరియు అద్దె ఆదాయం కూడా తగ్గిందని అడిగెను.

4) ఆదాయం కంటే అదనపు ఖర్చు గణనీయంగా పెరిగిందని ఆయన తెలిపారు.

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు** – మాట్లాడుతూ శ్రీ గంజి వెంకటేష్ అడిగిన మొదటి అంశం మరమ్మతులు & నిర్వాహణ ఖర్చులు. ప్రధాన ఖర్చులు టెర్రస్ షెడ్ మరమ్మతు ఖర్చులు రూ. 1,43,000/–, మినీ హాల్ విద్యుత్ ఖర్చులు రూ. 19000/–, వాటర్ ట్యాంక్ మరమ్మతు ఖర్చులు రూ. 13000/–, నాలుగు ఏసీల నిర్వహణ ఛార్జీలు రూ. 7200/– మరియు సాధారణ రోజువారీ ఖర్చుల వివరాలు పెద్ద స్క్రీన్‌పై చూపబడ్డాయి.

రెండవ ప్రశ్న MCGM ఖర్చుల వివరాలు –

మూడు సంవత్సరాలుగా మేము వివాహ అనుమతి ఛార్జీలు చెల్లిస్తున్నాము మరియు ఇది దానిలోని భాగం.

మూడవ ప్రశ్న గది అద్దె తగ్గింది –

ఈ సంవత్సరం మేము ఒక గదిని మాత్రమే అద్దెకు ఇచ్చాము మరియు గతంలో మేము రెండు గదులను అద్దెకు ఇచ్చేవాళ్ళం. ఈ సంవత్సరం నుండి పాఠశాల తరగతికి ఒక గదిని ఉపయోగించడం ప్రారంభమైంది, కాబట్టి గది అద్దె తగ్గింది.

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు** కూడా ఈ క్రింది అంశాలపై స్పష్టత ఇచ్చారు –

హాలులో కార్యక్రమములు జరగగ పోవడం వలన ఆదాయం తగ్గింది మరియు క్యాటరర్ మోనోపోలీ రొక్కము కూడా తగ్గింది.

ఎం.సి.జి.ఎం. పాత బకాయిలు చెల్లించినందున ఆదాయం కంటే రూ. 15 లక్షలు ఖర్చులు పెరిగాయి.

**శ్రీ కొండ రాజేంద్ర ప్రసాద్ గారు –** ఈ క్రింది వివరాలను కోరారు –

1) గత రెండు సంవత్సరాలుగా మీరు మరమ్మతులు మరియు నిర్వహణ కోసం ఎందుకు ఎక్కువ ఖర్చు చేస్తున్నారని మరియు అన్ని మరమ్మతులు మరియు నిర్వహణ సంబంధిత పనులకు కొరకు మీరు ఏజెన్సీని ఎందుకు నియమించలేరని అని అడిగారు మరియు మీరు ఒక ఏజెన్సీని నియమిస్తే, వారు నిర్వహణకు సంబంధించిన అన్ని పనులను చూసుకుంటారు.

2) కార్యక్రమములు మరియు పండుగల ఖర్చుల వివరాలు, ప్రతి సంవత్సరం ఖర్చులు ఎందుకు పెరుగుతున్నాయి?

3) మార్కండేయ జయంతి ఊరేగింపు సందర్భంగా, సంగీతకారులు హిందీ సినిమా పాటలు ప్లే చేసారు, హిందీ పాటలు ఎందుకు ఉండాలని ఆయన అడిగారు?

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు** – మాట్లాడుతూ మరమ్మతులు & నిర్వహణ ఖర్చుల వివరాలను నేను అంతకుముందు ఇచ్చాను.

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – మట్లాడుతు మరమ్మతులు & నిర్వహణ ఖర్చులు మరియు కాంట్రాక్టర్ నియామకంపై సమాధానం ఇచ్చారు. ఖర్చులన్నీ హాలు శుభ్రపరచడం మరియు చెత్త సేకరణకు చెల్లింపుకు సంబంధించినవి. ఒక ఫంక్షన్ తర్వాత పెద్ద హాలు మరియు టెర్రస్ శుభ్రం చేయడానికి నెలకు రూ. 8000 సరియైనది. మా ప్రకారం కాంట్రాక్టర్ నియామకం ఖరీదైనది అవుతుంది, మీకు ఎవరికైనా తెలిస్తే దయచేసి ప్రతిపాదనతో రండి, అది సముచితమైతే ఖచ్చితంగా దానిని పరిశీలిస్తాము.

**శ్రీ సంగెపు లక్షకోటి గారు** – మాట్లాడుతు షెడ్ మరమ్మతుల పనులు ప్రతి సంవత్సరం జరుగుతాయ ?

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** పై ప్రశ్నకు సమాధానమిస్తూ, షెడ్ మరమ్మతు పనులు ప్రతి సంవత్సరం జరగవు. ఐదు నుండి ఆరు సంవత్సరాల క్రితం నిర్మించిన షెడ్ ఇప్పుడు పాడైపోయింది. షెడ్ మరమ్మత్తుకు సంబంధిత కాంట్రాక్టర్లతో మేము చర్చించాము. వారు షెడ్ మరమ్మతుకు మూడు పొరల రసాయన

కోటింగ్ సూచించారు, దీనికి కొత్తది కంటే తక్కువ ఖర్చు అవుతుంది తెలియజేసారు. కాబట్టి మేము వివిధ కాంట్రాక్టర్ల నుండి మూడు కొటేషన్లు తీసుకోని చర్చల తర్వాత, మేము దానిని ఒక కాంట్రాక్టర్‌కు అప్పగించాము మరియు పని పూర్తి చేయించుకున్నాము.

కార్యక్రమాలు మరియు పండుగలకు సంబంధించిన ఖర్చుల గురించి శ్రీ కొండా రాజేంద్ర ప్రసాద్ అడిగిన ప్రశ్నకు అధ్యక్షులు గంజి సీతారాములు సమాధానమిస్తూ, 2021–22లో కోవిడ్ కాలంలో, సంఘం మార్కండేయ జయంతి తప్ప మరే ఇతర కార్యక్రమాలను నిర్వహించ లేదు.

శ్రీ కొండా రాజేంద్ర ప్రసాద్ గారు అడిగిన మూడవ ప్రశ్నకు సమాధానంగా, శ్రీ మార్కండేయ జయంతి ఊరేగింపులో హిందీ సంగీతం ఏమిటి?

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** వెంటనే హిందీ పాటలు ప్లే చేయడం మానేసి భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాలని సంగీత బృందం వారికి చెప్పారని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** పైన పేర్కొన్న సంగీత సమస్యపై స్పష్టత ఇచ్చారు, నాలుగు గంటల్లో కొన్ని హిందీ పాటలు మాత్రమే ప్లే చేయబడ్డాయని మరియు రథముతో సహా ఈ కొత్త సంగీత వ్యవస్థతో ఖర్చులు కూడా తగ్గాయని అన్నారు. గతంలో రథము & సంగీత్ కోసం రూ. 40,000/– ఖర్చు చేసేవాళ్ళం ఇప్పుడు మనం 25,000/– రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నాము.

**శ్రీ దొంత శ్రీనివాస్ గారు –** మట్లాడుతు జీతాలు మరియు గౌరవ వేతనాలు, నీటి ఛార్జీలు ఎందుకు తగ్గినవి అని ప్రశ్నించారు.

**ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** మాట్లాడుతు విద్యార్థుల కొరత కారణంగా పాఠశాల తరగతి గదులు తగ్గించబడ్డాయి మరియు క్రమంగా ఇద్దరు ఉపాధ్యాయులు మరియు ఒక ఆయా జీతాలు తగ్గించబడ్డాయి అని తెలిపినారు

**శ్రీ గంజి వెంకటేష్ ప్రశ్నలు –**

1) యూనిటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ షేర్లలో పెట్టుబడిపై డివిడెండ్ చాలా తక్కువగా ఉంది మరియు పైన పేర్కొన్న షేర్లలో పెట్టుబడిపై ఎటువంటి ఆదాయం లేదు, దయచేసి వివరించండి.

2) అభ్యర్థుల నుండి ఎన్నికల డిపాజిట్లు స్వీకరించడం మరియు ఖాతాలలో మీరు ఎలా చూపిస్తారో దయచేసి వివరణ ఇవ్వండి.

3) నాలుగు సంవత్సరాల నుండి బ్యాలెన్స్ షీట్‌లో నష్టాలను ఎందుకు నిరంతరం చూపిస్తున్నారు ? మీరు నిరంతర నష్టాలను చూపిస్తే అది విరాళాల స్వీకరణలపై ప్రభావం చూపుతుంది అని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** మొదటి ప్రశ్నకు సమాధానం –

సంఘం నేరుగా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ షేర్లలో ఎలాంటి పెట్టుబడి పెట్టలేదు.

సంఘం కు PMC బ్యాంక్ లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మరియు ఫిక్స్డ్ డిపాజిట్ ఖాతా ఉండెను కానీ PMC బ్యాంకులో జరిగిన ఆర్థిక అవకతవకల కారణంగా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ దానిని స్వాధీనం చేసుకుంది. అప్పుడు RBI మార్గదర్శకాల ప్రకారం బ్యాంకు 15 లక్షల రూపాయల ప్రిఫరెన్స్ షేర్లను మరియు 60 లక్షల రూపాయల డిబెంచర్లను జారీ చేసింది. సంఘం బ్యాంకు నుండి సర్టిఫికెట్లను పొందింది.

**మొదటి ప్రశ్నకు సమాధానం** ప్రతి సంవత్సరం సంఘము 1% చొప్పున డిబెంచర్లపై 60,351/– రూపాయలు అందుకుంటుంది. బ్యాంక్ పబ్లిక్ ఇష్యూకి వెళ్ళినప్పుడు ప్రిఫరెన్స్ షేర్లు ఈక్విటీ షేర్లుగా మారుతాయి కానీ డిబెంచర్లపై ఎటువంటి హామీ లేదు.

**రెండవ ప్రశ్నకు సమాధానం –** కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు ఎన్నికల ఖర్చులను పెద్ద తెరపై చూపించి, బ్యాలెన్స్ షీట్‌లో అది ఎలా చూపబడిందో వివరించారు.

**మూడవ ప్రశ్నకు సమాధానం –**

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు MCGM వివాహ అనుమతి ఖర్చుల కారణంగా బ్యాలెన్స్ షీట్ నష్టాన్ని ప్రతిబింబిస్తుంది. గత మూడు సంవత్సరాలుగా నిరంతరం ఛార్జీలు చెల్లిస్తున్నాము. మొత్తం చెల్లించడానికి రూ।। 55 లక్షలు కానీ మా అభ్యర్థన మేరకు MCGM కొద్దికొద్దిగా చెల్లించుటకు (Part payment) అంగీకరించింది. 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ।। 27 లక్షలు, 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ।। 6 లక్షలు, 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ।। 15 లక్షలు మరియు 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ।। 7 లక్షలు కట్టినాము మరియు వాస్తవ ఛార్జీలు రూ. 2 లక్షల వరకు ఉండును. ఇవన్నీ క్లియర్ అయిన తర్వాత అదనపు ఖర్చులు ఉండవు మరియు రూ. 1.50 లక్షలు లేదా రూ. 2 లక్షల వరకు మాత్రమే సాధారణ MCGM ఛార్జీలు ఉంటాయి అని సమాధానము ఇచ్చినారు.

**శ్రీ దేవల్ల రాములు గారు** – మాట్లాడుతు గత సంవత్సరం విద్య కోసం రూ।। 3,29,000/– ఖర్చు చేయగా, ఈ సంవత్సరం రూ।। 3 లక్షలు ఖర్చు చేశారు. ఎందుకు విద్య కోసం ఖర్చులు తగ్గించారని ఆయన అడిగారు. సంఘం విద్య కోసం ఖర్చు చేయాల్సి ఉంది. మీరు ఇద్దరు విద్యార్థులకు మాత్రమే విద్యా విరాళం ఇచ్చారు, కానీ పెద్ద మొత్తాన్ని ఇతర విరాళంగా ఇచ్చారు. దయచేసి విద్యా ఖర్చుల కోసం ఖర్చు చేయాల్సి ఉంది అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతూ, మేము ఇద్దరు విద్యార్థులకు విద్యా విరాళం ఇచ్చామని అన్నారు. విద్యా సహాయం కోసం ఏదైనా దరఖాస్తు వస్తే, దాన్ని పరిశీలించిన తర్వాత మేము ఖచ్చితంగా విరాళం ఇస్తాము. విద్యకు మద్దతుగా ఇటీవల మరొక విరాళం అందించబడింది మరియు ఇది కొనసాగుతున్న ప్రక్రియ మేము కొనసాగుతున్న ప్రక్రియను ఆపలేదు. అతను/ఆమె సంఘ జీవిత సభ్యుల పిల్లలు అయి ఉండాలి. ఒకవేల సభ్యుడు కాకపోతే కానీ పద్మశాలి అయి ఉండాలి మరియు స్థానిక సంఘ పెద్దలు ప్రతిపాదించాలి.

**శ్రీ అనుమాండ్ల ఆనంద్ గారు –** మాట్లాడుతు MCGM కి ఎంత మొత్తం చెల్లించారో అందులో ఏదైనా జరిమానా లేదా వడ్డీ ఉందా అని అడిగారు? మరియు MCGM తో ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తయ్యాయ మరియు బ్యాలెన్స్ షీట్‌లో ఎందుకు నిబంధన (provision) లేదు అని అడిగారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు ఆ మొత్తానికి మేము ఎటువంటి జరిమానా లేదా వడ్డీ చెల్లించలేదని అన్నారు. ఈ మొత్తం వాస్తవ వివాహ అనుమతికి సంబంధించినది మాత్రమే మరియు గత చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆ మొత్తాన్ని మేము చెల్లించాము అని తెలిపినారు

**శ్రీ అనుమాండ్ల ఆనంద్ గారు –** మాట్లాడుతు AGM ఖర్చులు రూ।। 2,48,000/– ఎందుకు అంత ఎక్కువగా ఉన్నాయని అడిగారు.

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు –** మాట్లాడుతు గత సంవత్సరం రెండు సర్వసభ్య సమావేశములు ఒకే ఆర్థిక సంవత్సరంలో చేయడమువల్ల ఖర్చులు ఎక్కువగా ఉన్నవి మరియు ఖర్చుల వివరాలు కూడా చెప్పారు.

**శ్రీ కొండా రాజేంద్ర ప్రసాద్ గారు –** మాట్లాడుతు ఇతర కార్యకలాపాలతో పోలిస్తే వైద్య, యోగా & క్రీడలపై ఇంత తక్కువ ఖర్చు ఎందుకు అని అడిగారు మరియు ప్రీ–ప్రైమరీ స్కూల్ లో ఎందుకు తక్కువగా అడ్మిషన్లు అవుతున్నవి. అదే వేరే వారు చాలా మంచిగా నడుపుతున్నారు ప్రతి సవత్సరం వారి సంఖ్య పెరుగుతుంది

అదేవిధంగా మనం ప్రీ-ప్రైమరీ స్కూల్ ని అవుట్ సోర్స్ చేసి పద్మశాలి విద్యార్థులకు రాయితీ ఉండాలి, అలా జరిగితే మనకు మంచి ఆదాయం రావచ్చు, అది నా సూచన అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు భవిష్యత్తులో మరిన్ని వైద్య, యోగా మరియు క్రీడా కార్యకలాపాలు నిర్వహిస్తామని, మీ సూచనల మేరకు ప్రీ-ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి కూడా ప్రయత్నిస్తామని అన్నారు.

**శ్రీ కొండా రాజేంద్ర ప్రసాద్ గారు –** మాట్లాడుతు కుటుంబంలో మరణం సంభవించిన తర్వాత రాత్రి నిద్రించడానికి వచ్చే వారి కుటుంబ సభ్యులను ఎందుకు ఆపారని అడిగారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు కోవిడ్ కాలంలో ఇలాంటి కేసులు వస్తున్నాయని, అందుకే మన జీవిత సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారని, దానిని ఆపాలని కోరినారు ఇది అప్పటి కమీటి నిర్ణయము తీసుకున్నది అని తెలిపినారు.

**సభ్యులందరి అనుమతితో ఎజెండా నంబర్ 3 ఆమోదించబడింది.**

సూచించిన వారు – శ్రీ కొండా రాజేంద్ర ప్రసాద్ గారు

బలపరచిన వారు – శ్రీ దొంత శ్రీనివాసులు గారు

## ఎజండా నం. 4

**2024-2025 కు గాను అధికృత ఆడిటర్‌ను నియమించుట మరియు వారి వేతనము నిర్ణయించి ఆమోదము పొందుట.**

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు నియమం ప్రకారం మరియు మన ఆడిటర్ ప్రకారం, పైనా పేర్కొన్న ఎజెండాను AGMలో పెట్టి మరియు ఆడిటర్ వేతనానికి అవసరమైన ఆమోదం తీసుకోవాలని తెలియజేశారు. అందుకే, మేము ఎజెండాను పెట్టాము మరియు ఆడిటర్ వేతనం సంవత్సరానికి 20,000 రూపాయలు ఇది సభ్యులు ఆమోదించమని కోరుతున్నాం అని అన్నారు.

**సభ్యులందరి అనుమతితో ఎజెండా నంబర్ 4 ఆమోదించబడింది**

సూచించిన వారు – శ్రీ దుస్సా గణేష్ వైకుంఠం గారు

బలపరచిన వారు – శ్రీ దేవళ్ల రామచంద్ర గారు

## ఎజండా నం. 5

**భవన పునః నిర్మాణ సమితి రిపోర్టును మరియు భవన నిర్మాణ ప్రోజెక్ట్ రీపోర్టును ప్రవేశపెట్టి ఆ మోదము పొందుట.**

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు ప్రధాన కార్యదర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారిని భవన పున నిర్మాణ సమితి రిపోర్ట్ ను ప్రవేశపెట్టమని కోరినారు.

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – భవన పున నిర్మాణ సమితి రిపోర్ట్‌ను ప్రవేశ పెట్టినారు. ఆ తరువాత, అధ్యక్షుడు గంజి సీతారాములు భవన పునర్నిర్మాణ కమిటీ సభ్యుల పేర్లను చదివారు మరియు ఈ సభ్యులందరి సహాయంతో మేము ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ (డ్రాఫ్ట్) ప్రణాళికను సిద్ధం చేయగలిగాము మరియు ఆ తరువాత పెద్ద తెరపై ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్

రిపోర్ట్ ప్రణాళికను ప్రదర్శించారు. తరువాత, ట్రస్టీ సభ్యులు శ్రీ పొన్నా శ్రీనివాస్ పెద్ద తెరపై ప్రదర్శించబడిన ప్రణాళిక కు సంబంధించిన మరియు విరాళాల ఎలా సేకరించాలో వివరాలను అందించారు.

**సభ్యుల ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు**

**శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు** – మాట్లాడుతు ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ ప్లాన్ వాస్తు ప్రకారం ఉందా అని ప్రశ్నించారు. వాస్తు ప్రకారం ఉంటే మనకు బుకింగ్ మరియూ హాల్ మంచిగా ఉంటుంది అని తెలిపెను. అదేవిధంగా కిచెన్ మినీ హాల్ లో చూపించారు కాని మెయిన్ హాల్ లో కిచెన్ లేదు. రెండు హాల్లు ఒకేసారి బుకింగ్ అయితే ఎలా అని అడిగినారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు ప్రస్తుత భవనం వాస్తు ప్రకారం లేదు కానీ ఇప్పుడు చూపిన డ్రాఫ్ట్ ప్లాన్ వాస్తు ప్రకారం ఉంది. వంటగది మినీ హాల్‌లో ఉంది ఒకవేళ మినీ హాల్ మరియు మెయిన్ హాల్ బుక్ చేసుకుంటే మెయిన్ హాల్ వారు టెర్రస్‌పై వంటగదిని ఉపయోగించాల్సి ఉంటుంది అని అన్నారు.

**శ్రీ పగడిమర్రి రాములు గారు –** మాట్లాడుతు భవణ పునరాభివృద్ధి గురించి చాలా సంవత్సరాలుగా ఇలాంటి వార్తలు వింటున్నానని, కానీ ఏమీ జరగడం లేదని అన్నారు. ఇది నా అభ్యర్థన దయచేసి వీలైనంత త్వరగా పని ప్రారంభించండి. ప్రతి జీవిత సభ్యుడు ప్రతిపాదిత భవనం కోసం రూ. 1 లక్ష విరాళం ఇవ్వాలని కూడా ఆయన ప్రతిపాదించారు.

**శ్రీ దొంత శ్రీనివాసు గారు మాట్లడుతు –** ఇది ఒక డ్రీం ప్రాజెక్ట్, దీన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. దీనికి అంకితభావం మరియు పరిజ్ఞానం ఉన్న బృందం అవసరం మరియు శాశ్వత కమిటీ అవసరం, లేకపోతే సభ్యులు వస్తారు, కమిటీ పదవీకాలం ముగిసిన తర్వాత సభ్యులు వెళ్తారు దీని వలన ప్రాజెక్ట్ ప్రభావితం అవుతుంది.

**శ్రీ గుండు సత్యనారాయణ గారు** – మాట్లాడుతు సంఘంకు రెండు కొటేషన్స్ వచ్చాయని, కానీ ఇక్కడ ఒక కొటేషన్ గురించి చర్చిస్తున్నామని అన్నారు. బడ్జెట్ మరియు ఖర్చుల వారీగా రెండు కొటేషన్స్ మధ్య తేడా ఏమిటో మీరు మాకు తెలియజేయాలి. మనం రెండు కొటేషన్స్‌ను పోల్చి చూడాలి మరియు AGM లో రెండు కొటేషన్స్‌ను ప్రవేశ పెట్టాలి, అప్పుడు మాత్రమే ఏది ఉత్తమమో తెలుసుకుంటాము.

అలాగే ప్రస్తుత భవనం వైశాల్యం దాదాపు 6000 చదరపు అడుగులు కానీ ప్రణాళికలో చూపబడిన నిర్మాణ ప్రాంతం 3000 చదరపు అడుగులు మరియు మనకు 3000 చదరపు అడుగులు బ్యాలెన్స్ ఉందా అనేది నా సందేహం అదేవిధంగా ఎంత ఉచిత FSI మరియు ఫంజిబల్ FSI ఉన్నాయో కూడా తనిఖీ చేయండి. విరాళాల సేకరణకు సంబంధించి మరో విషయం, మీరు చెప్పినట్లుగా విరాళాలు సేకరించడం చాలా కష్టం.

ధర్మసత్రం కోసం ప్రజలు విరాళాలు ఇస్తారు కానీ ధార్మిక సంస్థలకు విరాళాల సేకరణ చాలా కష్టం. డ్రాఫ్ట్ ప్రాజెక్ట్‌లో ప్రధాన హాల్ 6వ అంతస్తులో ఉందని, కానీ 4వ అంతస్తుకు మార్చమని నా అభ్యర్థన భవిష్యత్తులో లిఫ్ట్ వంటి ఖర్చులు తగ్గుతాయని కూడా ఆయన సూచించారు. చివరగా, ఈ భవన నిర్మాణ ప్రాజెక్టులో మనకు పూర్తి పారదర్శకత అవసరమని మరియు మీరు చేపట్టిన ప్రతి పని గురించి ఎప్పటికప్పుడు మాకు తెలియజేస్తూ ఉండాలని, అవసరమైతే ప్రతి మూడు నెలలకోసారి సమావేశాలు నిర్వహించాలని ఆయన అన్నారు.

**శ్రీ బుదారం రాజారం గారు** – మాట్లాడుతు భవన పునర్నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు సేకరించడం అంత సులభం కాదని అన్నారు. మన జీవిత సభ్యులు లక్షల రూపాయలు విరాళం ఇచ్చేంత ధనవంతులు కాదు మరియు ఇతర రాష్ట్రాల నుండి విరాళాలు సేకరించడం కూడా సాధ్యం కాదు కానీ మనము వారి లేదా వారి కుటుంబ సభ్యుల పేర్లను హాల్ లేదా మరియు గదుల వద్ద పెట్టుతామని హామీ ఇస్తే వారు ఇవ్వవచ్చు. నల్లి కుప్పి స్వామి చెన్నైకి

చెందినది వ్యాపారవేత్త అలాంటి వారు విరాళాలు ఇవ్వవచ్చు అని అన్నారు.

**శ్రీ గంజి వెంకటేష్ గారు –** మాట్లాడుతు ఒక గది ఇంకా ఇతరుల ఆధీనంలో ఉందని, ఆ గదిని పొందడానికి ఏవైనా చర్చలు జరుగుతున్నాయా? భవనం పునర్నిర్మాణం పూర్తయిన తర్వాత అతను ఖాళీ చేయకపోవచ్చు లేదా ఖాళీ చేయడం కష్టం అని అన్నారు. ఇప్పుడు ప్రయత్నించండి, ఇప్పుడు అతనితో చర్చలు జరపడం మంచిది.

గత సర్వసభ్య సమావేశం యొక్క మినిట్స్ ను చదువుతున్నప్పుడు, మాజీ అధ్యక్షుడు శ్రీ అనుమల్ల సుభాష్ గారు మట్లాడుతు, ఒక వేళ మనం భవన పునర్నిర్మాణానికి వెళితే, సంఘ లీజు వ్యవధి 30 సంవత్సరాలకు తగ్గుతుందని అన్నారు, ఇది సరైనదే నా ? మరియు భవన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది మరియు భవన పునర్ నిర్మాణం తరువాత మీరు ఆశించే ఆదాయం ఎంత అని దయచేసి వివరించండి అని అడిగినారు.

**శ్రీ చిలివేరి మురళీధర్ గారు –** మాట్లాడుతు భవన పునర్నిర్మాణానికి ప్రతి జీవిత సభ్యుడి నుండి రూ. 25,000 విరాళంగా తీసుకుంటే భవిష్యత్తులో బుకింగ్‌లలో వారికి రాయితీ ఇవ్వాల్సి ఉండును అన్నారు.

**శ్రీ అనుమల్ల సుభాష్ గారు –** మాట్లాడుతు ప్రస్తుత ప్రణాళికలో చేర్పులు మరియు మార్పులు ఉంటాయని అన్నారు మనం చర్చిస్తూ ఉంటే, ఏదీ ఖరారు కాదు మరియు ఇప్పుడు ఖరారు చేయడం కూడా సాధ్యం కాదు మీరు మీ సూచనలను కమిటీకి వ్రాతపూర్వకంగా తెలియజేయండి వారు సమావేశాలలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటారు. మన ముఖ్య లక్ష్యం విరాళాలు సేకరించడం. తగినంత మొత్తం అందిన తర్వాత మనం వేరే గదిని కొనుగోలు చేయవచ్చు. ఇప్పుడు లీజుపై గంజి వెంకటేష్ ప్రశ్నకు సమాధానం ఇస్తాను. స్తంభాలు వేసి బయట నుండి నిర్మిస్తే లీజు తగ్గదు కానీ పూర్తిగా తిరిగి అభివృద్ధి చేస్తే ఆ లీజు 32 సంవత్సరాలకు తగ్గుతుంది అని అన్నారు.

**శ్రీ సంగెపు లక్షకోటి గారు** – మాట్లాడుతు ప్రస్తుత కమిటీ మరియు భవన నిర్మాణ సమితి మంచి ప్రణాళికను పొందడానికి ప్రయత్నించారని, అలా చేయడం అంత సులభం కాదని అన్నారు. ఇంతవరకు పునరాభివృద్ధి ఎందుకు జరగలేదని సభ్యులకు సందేహం ఉండె, కానీ ఇప్పుడు నిర్మాణ పునరాభివృద్ధి మంచి ఆకృతిలోకి వచ్చింది మరియు ఇప్పుడు పనులు వేగంగా జరుగుతాయని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. మరోసారి మా ముందు సమర్పించిన ప్రణాళికను నేను అభినందిస్తున్నాను మరియు విరాళాల సేకరణ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తర్వాత చర్చిస్తాం అని అన్నారు.

**శ్రీ కోడం రవీంద్ర గారు –** మాట్లాడుతు నేను భవన ప్రణాళికను తెరపై చూడలేదు కానీ సభ్యులు ఆర్కిటేక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ ప్రణాళిక చాలా బాగుందని అన్నారు. మనం ఇప్పుడు ఏ విధంగానైనా భవనాన్ని నిర్మించాలి ఇప్పుడు కాకపోతే భవిష్యత్తులో కూడా కష్టం. గతంలో ఈ హాలు పెద్దదిగా కనిపించేది మరియు మన సంఘ సభ్యులు ఇక్కడ వివాహాలు చేసుకున్నారు కానీ ఇప్పుడు కష్టం కాబట్టి పునర్నిర్మాణం తప్పనిసరి. సభ్యులు తమ సామర్థ్యాల ప్రకారం విరాళాలు ఇస్తారు మరియు ఎవరినీ బలవంతం చేయరాదు. మీరు ఈ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు ప్రారంభించారు, దయచేసి అదే విధంగా కొనసాగించండి, మేము అందరం పూర్తి మద్దతు మరియు సహకారం అందిస్తాము అని అన్నారు.

**శ్రీ ఏలె శ్రీనివాసు గారు** – మాట్లాడుతు ప్రస్తుత కమిటీ మరియు భవన నిర్మాణ కమిటీ భవన ప్రణాళికను తయారు చేసాము అన్నారు. ఈ పని ప్రారంభమైంది మరియు చివరి వరకు కొనసాగాలి మరియు ఇంతకు ముందు AGM లో కొంతమంది సభ్యులు విరాళాలను ప్రకటించారు అదేవిధంగా సభ్యులు విరాళం ఇస్తారు. మనము ప్రత్యేక సమావేశం ఏర్పాటు కుడా చేయాలి మరియు ఒక సమావేశాన్ని నిర్వహించి అందరి దాతలను

ఆహ్వానించాలి. కమిటీలో భాగం కావడానికి చాలా మంది సభ్యులు ఆసక్తి చూపుతున్నందున మేము భవన కమిటీని కూడా పెంచుతాము. ఇది నా ప్రత్యేక అభ్యర్థన మరియు విరాళ డ్రైవ్ కమిటీ కోసం శ్రీ కోమటి ప్రకాష్‌ను ప్రతిపాదిస్తున్నాను. మనము ఎవరినైనా తీసుకుంటే, పెద్ద విరాళాలు పొందడంలో మనకు సహాయం చేయవచ్చు మన సభ్యులను తక్కువ అంచనా వేయకండి.

**శ్రీ దొంత శ్రీనివాసు గారు –** మాట్లాడుతు డొనేషన్ డ్రైవ్ ప్లాన్ లో రూ॥ 50 లక్షలు ఎక్కువ డోనేషన్ చూపించారు కానీ చిన్న డోనేషన్ అంటే రూ॥ 1 లక్షలు మొదలైనవి ఎక్కడ చూపిస్తారు అని అడిగెను. మరొకటి మనం ఇంత పెద్ద ప్రాజెక్ట్ చేసేటప్పుడు ఓపిక అవసరం. ఇలాంటి పనికి అందరూ ముఖ్యమే. ఏ సభ్యుడిని విస్మరించవద్దు. దయచేసి తదుపరి సమావేశాలకు మంచి ప్రణాళికతో రండి, తప్పకుండా మద్దతు మరియు సహకారం అందిస్తాము అని అన్నారు.

**శ్రీ లక్షెట్టి రవీంద్ర గారు –** మాట్లాడుతు ఇతర సంఘాలు కూడా విరాళాల కార్యక్రమాన్ని ప్రారంభించినందున మనం వెంటనే విరాళాల కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు. మరొక ప్రశ్నఎవరైనా సభ్యుడు రూ॥ 2 లక్షలు విరాళం ఇవ్వాలనుకుంటే, ప్రస్తుతం వారి వద్ద లేకుంటే, భాగాలుగా విరాళాలు ఇవ్వడానికి ఆసక్తి చూపితే, అంగీకరిస్తారా ?. కమిటీ సభ్యులు ఎంతమంది విరాళం ఇచ్చారు? దాతృత్వం ఇంటి నుండే ప్రారంభమవుతుందని మనం చూపించాలి. ప్రజలకు తెలియాలి, ఈ కమిటీ పనిచేస్తుందని మరియు విరాళాలు కూడా ఇస్తుందని.

**శ్రీ బుధారం రాజారం గారు –** మాట్లాడుతు, అంతా బాగానే జరుగుతోంది, సభ్యులకు ప్రేరణ లభిస్తుంది మరియు వారు వెంటనే విరాళం ఇవ్వాలి. మీరు ఎంత విరాళం ఇస్తున్నారనేది సమస్య కాదు, మీరు ఇప్పుడు తక్కువ ఇచ్చినా, మళ్ళీ తర్వాత ఇచ్చినా తుది ప్రకటనలలో రెండు జోడించబడతాయి. మీరు ఎన్నిసార్లు విరాళం ఇస్తారనేది ముఖ్యం కాదు, మొత్తం సంఖ్య బోర్డులో ప్రదర్శించబడుతుంది. సభ్యులందరూ పూర్తిగా వినయంగా ముందుకు వచ్చి విరాళం ఇవ్వమని అభ్యర్థిస్తున్నాము.

**శ్రీ గంజి వెంకటేష్ గారు –** మాట్లాడుతు బ్యాంకు రుణం కోసం వెళితే తిరిగి చెల్లించగలమా అని అంచనా వేయాలి కానీ తప్పనిసరి బ్యాంకు రుణం కోసం వెళ్ళాలి అని అన్నారు.

**శ్రీ బేతు రఘుపతి గారు –** భవన పునర్నిర్మాణ సమితి వారు విరాళాలు ఇచ్చారా? మొదట వారు ఇస్తే, వేరే వారికి ఇవ్వాలని స్ఫూర్తి కలుగును. ఈ రోజు AGM లో చూపించిన డ్రాఫ్ట్ బిల్డింగ్ ప్లాన్ కేవలం ఈ రోజు హాజరైన అయినవారికి తెలుసు. ఐదే ప్లాన్ ను మన జీవిత సభ్యులు అందరికి పంపిస్తే వాట్సాప్ లో అందరు చూసుకుంటారు. వాటిని చూసిన సభ్యులు కూడా విరాళాలు ఇస్తారు అని అన్నారు.

**శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు –** సూచన, 80G సర్టిఫికేట్ పొందాలని మరియు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియా యాప్‌లను యాక్టివేట్ చేయాలని తెలిపినారు.

**ట్రస్టీ సభ్యులు శ్రీ పొన్న శ్రీనివాసులు గారు –** మాట్లాడుతు ప్రస్తుత ఖర్చులు సంఖ్యలు అంచనా మాత్రమే, ఇది తుది కాదు, ఒక్క సారి ప్రాజెక్ట్ ప్రారంభం అయితే ఖర్చులు సంఖ్య తగ్గవచ్చు. ప్రాజెక్ట్ ప్రారంభించిన తర్వాత అన్ని పనులను వృత్తిపరంగా చూసుకోవడానికి మేము కన్సల్టెంట్లను మొదలైన వారిని నియమిస్తాము. మీరు ఖర్చుల మొత్తం గురించి భయపడితే సాధారణ ప్రజలు గందరగోళానికి గురవుతారు మరియు వారు విరాళం ఇవ్వడానికి భయపడతారు మరియు మనం విరాళం కోసం బయటి ప్రాంతాలకు వెళితే, పర్యటన ఖర్చులు మొదలైనవి నా ఖర్చులు నేనే భరిస్తాను అని తెలిపినారు.

**ట్రస్టీ సభ్యులు శ్రీ తిరందాస్ సత్యనారాయణ గారు –** మాట్లాడుతు ప్రతిపాదిత భవన ప్రణాళిక ఎజెండాపై చర్చ గంటకు పైగా జరుగుతోందని అన్నారు. గతంలో కూడా భవన పునర్నిర్మాణ సంబంధిత కమిటీలు ఏర్పడ్డాయి మరియు వారు ప్రాజెక్టుపై పనిచేశారు కానీ కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా పని ముందుకు సాగలేదు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు సహకరించారు కాబట్టి మనం ఎవరినీ నిందించకూడదు అని తెలిపినారు.

శ్రీ దొంత శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సరైన పని ఇంకా ప్రారంభం కాలేదని, మేము ప్రాథమిక దశలోనే ఉన్నాము. ఇతర ట్రస్ట్ హోల్ల అభివృద్ధి ఎలా ఉందో మేము ఇంకా కనుగొనడంలో ఉన్నాము. విరాళాలు సేకరించడానికి మాత్రమే ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ ప్రణాళికను సిద్ధం చేసాము. ఇప్పుడు మనకు దాతలు అవసరం, దాతల కోసం వెతకాలి. దాతల పేర్లను ఇవ్వమని అభ్యర్థించారు, మేము దాతల జాబితాను తయారు చేస్తాము మరియు పరిమిత సభ్యులతో సమిష్టిగా దాతలను సంప్రదిస్తాము. దాతలను సంప్రదించడానికి మనకు 40 నుండి 50 మంది సభ్యులు అవసరం లేదు, కొద్ది మంది సభ్యులు మాత్రమే వెళ్లి దాతలను సంప్రదించగలరు. సంఘం వద్ద కనీసం 50% నుండి 60% నిధులు అందుబాటులో ఉంటేనే ఆ పని ప్రారంభిస్తాము అని మేము మీకు హామీ ఇస్తున్నాము అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – శ్రీ గుండు సత్యనారాయణ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మరొక కొటేషన్ పై చర్చ అనేది సరైనదే కానీ మనకు ఆ ఆర్కిటెక్ట్ అవసరమైన ఫార్మాట్ లో ఇవ్వలేదు. ఆ ఆర్కిటెక్ట్ ఔటర్ లైన్ ప్లాన్ మాత్రమే ఇచ్చాడు మరియు వివరణాత్మక కొటేషన్ ఇవ్వలేదు. చదరపు అడుగుల ప్రశ్నకు కూడా సమాధానంగా, అధ్యక్షుడు మొత్తం వైశాల్యం 6000 చదరపు అడుగులు మరియు యార్డ్ లో 666 అని చెప్పారు. దీనిలో మనకు అనుమతించదగిన భూమి 3000 చదరపు అడుగులు కార్పెట్ ఉంది మరియు మనకు FSI ఉచితంగా లభిస్తుంది. BMC నిబంధనల ప్రకారం, మనము 3 పోడియంలు మరియు టెర్రస్ తో సహా 6 అంతస్తుల వరకు నిర్మించవచ్చు. మేము అదనపు FSI కోసం వెళితే, దీనికి అదనంగా రూ. 10 కోట్లు ఖర్చవుతుంది మరియు 10 నుండి 11 అంతస్తుల వరకు నిర్మించవచ్చు కానీ అది తరువాత ఆలోచిస్తాము అని జవాబు ఇచ్చారు.

శ్రీ గుండు సత్యంరాయణ విరాళాలపై అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా, ధర్మ సత్రాలు కు విరాళాలు ఇవ్వడం కొంచెం కష్టమే కానీ మనం అన్ని విధాలుగా ప్రయత్నించాలని అధ్యక్షుడు గంజి సీతారాములు అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – విరాళం కోసం ప్రతి సభ్యుడిని సంప్రదిస్తాము మరియు వారు ఏ విరాళాన్ని ఇచ్చినా స్వీకరిస్తాము. గది నంబర్ 4 గురించి మేము ఆ వ్యక్తితో చర్చించడం ప్రారంభించాము కానీ మా వద్ద తగినంత నిధులు లేనందున మనము అతనిని బలవంతం చేయడం లేదు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు శ్రీ కోమటి ప్రకాష్‌ను డొనేషన్ డ్రైవ్ కమిటీలోకి తీసుకోవాలని శ్రీ ఏలే శ్రీనివాస్ గారు సూచించిన మేరకు, మేము అతనిని మరియు ఇతర సభ్యులను కూడా తీసుకుంటామని అన్నారు. జీవిత సభ్యులు ఎవరైనా వచ్చి దాతలు ఉన్నారని చెబితే మేము విరాళాల కోసం ఏ ప్రదేశానికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉంటాము అని అన్నారు.

**శ్రీ గుండు సత్యనారాయణ గారు –** మాట్లాడుతు సంఘం మొత్తం సభ్యులు 1800 మంది ఉన్నారని, కానీ నేడు కేవలం 90 మంది సభ్యులు మాత్రమే AGM కి హాజరవుతున్నారని అన్నారు. వార్షిక సమావేశంలో సరైన హాజరు ఎందుకు లేదు? సభ్యులు ఇక్కడికి వచ్చి ప్రశ్నలు అడుగుతారు కానీ వారికి సరైన సమాధానాలు రాకపోవడంతో సభ్యులు ఆసక్తి చూపడం లేదు అందువల్ల AGM హాజరు తగ్గింది మరియు నేడు భవన పునర్నిర్మాణ కమిటీ కూడా ఉంది మరియు ఒక పెద్ద పని జరుగుతోంది మరియు పారదర్శకత ఉండాలి అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు మొదట్లో బిల్డింగ్ రీ–డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ గురించి పెద్ద తెరపై వివరంగా తెలియజేశామని మరియు భూమి సర్వే నివేదికను తీసుకున్నామని అన్నారు మరియు రెండు ఆర్కిటెక్ కొటేషన్లకు సంబంధించి, ఇంతకు ముందు AGM ప్రకారం ఒక భవన పునః–అభివృద్ధి కమిటీ ఏర్పడింది మరియు ఆ కమిటీ సమావేశాలలో మేము రెండు కొటేషన్లను చర్చించి ఒకదాన్ని ఖరారు చేసాము, దానిని ఇక్కడ ప్రదర్శించాము. ప్రతిపాదనలో 100% పారదర్శకత ఉంది, మీరందరూ ఇతర ఆర్కిటెక్ట్ కొటేషన్లను చూడాలనుకుంటే, మేము ఇప్పుడే చూపిస్తాము మరియు తర్వాత చూడాలనుకునే ఏ సభ్యుడైనా మాకు కాల్ చేసి రండి, మేము కొటేషన్లను చూపిస్తాము అని అన్నారు.

**శ్రీ అనుమల్ల సుభాష్ గారు** – మరొక ఆర్కిటెక్ట్ కొటేషన్ కూడా చూపించాలని అన్నారు, కానీ ఇది ఈ రోజు ఫైనల్ కాదు, అన్ని అంశాలను చర్చించలేము. విరాళాల కోసం ప్రణాళిక అవసరం కాబట్టి మేము ఇది ఖరారు చేసాము మరియు మళ్ళీ సమావేశాలు నిర్వహించి అందరికీ ఎప్పటికప్పుడు తెలియజేయండి ఇప్పుడు ముందుకు వెళ్తాము మరియు మన ప్రధాన నినాదం విరాళాలు. ఇతర ట్రస్టులు విరాళాలు ప్రారంభించాయి కానీ మనము ఇంకా ప్రారంభించలేదు ఇప్పుడు మనం విరాళం ప్రారంభిస్తాము మరియు మనం నిర్ణయించుకుంటే ఏదైనా చేయగలం.

**శ్రీ గంజి హరిగోవింద్ గారు** – భవనం పునర్నిర్మాణం తర్వాత లీజు స్థితి ఏమిటీ ? అని అడిగారు

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – పునర్నిర్మాణం తర్వాత లీజు 33%కి తగ్గుతుంది అని తెలిపినారు.

**శ్రీ బేతు రఘుపతి గారు** – సభ్యులు కాని వారు పెద్ద మొత్తంలో విరాళం ఇస్తే సభ్యత్వం పొందుతారా? మరియు విరాళాల కోసం స్థానిక శాసనసభ సభ్యుడిని కూడా సంప్రదించవచ్చు అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు సభ్యులు కాని ఎవరైనా ఘటన ప్రకారం సభ్యులు కావచ్చు కానీ మొత్తాన్ని విరాళంగా ఇచ్చి సభ్యుడిగా మారడం మంచిది కాదు. మా సమావేశాలలో కూడా చర్చించి సభ్యత్వం కోసం ప్రయత్నిస్తాము మరియు ఇది చివరి సమావేశం కాదు, భవిష్యత్తులో అవసరమైన వాటిని కూడా చర్చించి తగిన నిర్ణయం తీసుకుందాం అని అన్నారు.

**సభ్యులందరి అనుమతితో ఈ ఎజెండా ఆమోదించబడింది**

సూచించిన వారు శ్రీ చిలివేరి మురళీధర్ గారు మరియు

బలపరచిన వారు శ్రీ అనబతుల గోవర్ధన్ గారు

## <u>ఎజండా నం. 6</u>

**అధ్యక్షుల అనుమతి తో ఇతర విషయములు**

**శ్రీ అనుమల్ల సుభాష్ గారు –** మాట్లాడుతు మనం పెద్ద కార్యక్రమాలు చేసేటప్పుడు అజీ మరియు మాజీ సభ్యులతో చర్చించాలి మరియు అది జరగడం లేదు మరియు అందరితో సంభాంధాలను పెంచుకోవాలని నా అభ్యర్థన. అలాగే ఇతర సంఘాలకు తక్కువ విరాళాలు ఇవ్వండి అని సూచన ఎందుకంటే ఇప్పుడు మనకు డబ్బు అవసరం అని అన్నారు.

**శ్రీ చెరిపెల్లి ముత్యాలు గారు –** మాట్లాడుతు భవన ప్రణాళిక ఆమోదం పొందిందా లేదా ? మరియు ఇప్పటివరకు ఎన్ని విరాళాలు వచ్చాయి ? అని అడిగినారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు ఇప్పటివరకు మేము BMC కి ప్రతిపాదనను సమర్పించలేదు ఎందుకంటే సభ్యుల నుండి ఇంకా ఆమోదం రాలేదు, సభ్యుల నుండి పూర్తి ఆమోదం పొందిన

తర్వాత BMC కి సమర్పించి, తరువాత భవన ప్రణాళిక ఆమోదం యొక్క స్థితిని తెలియజేస్తాము. మేము ఇంకా విరాళాల కోసం ప్రారంభించలేదు ఎందుకంటే ఈ రోజు ఆమోదించబడిన ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ ప్రణాళిక తరువాత విరాళాల కోసం వెళ్తాము.

**శ్రీ చిలివేరి మురళీధర్ గారు –** మాట్లాడుతు ఈ సంఘం మన ప్రాంతంలో పెద్ద సంఘం. ఇక్కడ నిర్వహించే వైద్య శిబిరాలకు మేము హాజరు కాలేకపోతున్నాము, రావడం కష్టం అయితుంది. అందుకే మా ప్రాంతాలలో కూడా వైద్య శిబిరాలు వంటివి నిర్వహించాలని నా సూచన. మీరు ఇలా చేస్తే సంఘ పేరు అందరి సభ్యుల వద్దకు చేరుతుంది మరియు విరాళాలు కూడా సులభంగా రావచ్చు

**శ్రీ లక్షెట్టి రవీంద్ర గారు –** మాట్లాడుతు ఘటన సవరణ కాపీ తెలుగు మరియు ఇంగ్లీష్ రెండు భాషలలో ఉండాలి అన్నారు.

**ట్రస్టీ చైర్మన్ శ్రీ కోడి చంద్రమౌళి గారు –** మాట్లాడుతు, BMC కి భవన ప్రతిపాదనను సమర్పించడానికి మన దగ్గర తగినంత నిధులు లేవు మరియు ముందుగా మనము గది నంబర్ 4ని ఖాళీ చేయాలి అని తెలిపినారు.

శ్రీ అనుమల్ల సుభాష్ అడిగిన ప్రశ్నకు, నేను అడిగాను ఎందుకు మాజీ సభ్యులుకు ఫోన్ చెయ్యడం లేదు, వారు సమాధానమిస్తూ మేము అన్నీ కార్యక్రమాల వివరాలు వాట్సాప్ గ్రూప్ లో వేస్తున్నాము మరియు ఒన్ టు ఓన్ కూడ పంపిస్తున్నాము ఆదేవిధముగ సంఘ సిబ్బంది నుండీ కూడా ఫోన్ వెళుతుంది అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు ఘటన ముసాయిదా కాపీ పంపిణీ చేయబడిందని తెలియజేశారు, ఎవరికైనా ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ కాపీ అందకపోతే, దయచేసి సంఘం మేనేజర్ నుండి తీసుకోండి అని తెలియజేశారు మరియు మీ సూచనలన్నీ తేదీ అక్టోబర్ 31, 2024 లేదా అంతకు ముందు మాకు పంపాలని ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ కాఫీలో ఒక గమనిక ఉందని కూడా ఆయన అన్నారు. ఘటనకు సంబంధించిన సూచనలు అందిన తర్వాత సభ్యులందరికీ ఇంగ్లీష్ మరియు తెలుగు రెండు భాషలలో తుది ఆర్కిటెక్చర్‌తో బిల్డింగు ప్లాన్ మరియు ప్రోజెక్ట్ రిపోర్ట్ మేము పంపుతాము, ఆ తర్వాత ఘటన సవరణపై చర్చ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడుతుంది, ప్రత్యేక సమావేశంలో చర్చ తర్వాత దానిని ఛారిటీ కమిషనర్‌కు సమర్పిస్తాము అని తెలిపినారు.

ఇంతటితో ఇట్టి సర్వసభ్య సమావేశము ముగిసినదని తెలుపుతు ప్రధాన కార్యధర్శి గారిని వందన సమార్పణ గావించ వలసినదిగ తెలిపినారు.

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – మాట్లాడుతు సర్వసభ్య సమావేశంనకు హాజరైన వారందరికి ధన్యవాదములు తెల్పుతు ఇక ముందు కూడ ఈలాగే హాజరు కాగలరు అని అన్నారు.

**జాతీయ గీతం తర్వాత వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసింది.**

ఇట్లు

**మహేశ్వరం చంద్రశేఖర్**

ప్రధాన కార్యదర్శి

# మినిట్స్

## తేది 22.06.2025, ఆదివారము రోజున జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశము

***సంఘ సభ్యులందరికి నమస్కారములు!...***

తేదీ 22.06.2025, ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు జరుగనున్న అత్యవసర సర్వసభ్య సమావేశము కోరం నిండని పక్షమున  ఒకగంట వాయిదావేసి ఉదయం 11:00 గంటలకు పదాధికారులు దీప ప్రజ్వలన చేసి హాజరైన సభ్యులతో సమావేశం ప్రారంభించ బడినది.

**ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** ధర్మకర్తలను కార్యవర్గ సభ్యులను మరియు భవణ నిర్మాణ సమితి సభ్యులను సభా వేదికపైకి ఆహ్వానించినారు అలాగే ఈ నాటి సర్వసభ్య సమావేశమునకు సంఘ అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు సభాధ్యక్షులుగా ఉంటారని తెలిపినారు.

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** మాట్లాడుతు అత్యవసర సర్వసభ్య సమావేశమునకు హాజరైన సభ్యులకు స్వాగతం పలుకుతు ఇటీవల స్వర్గస్థులైన మాజి కార్యవర్గ సభ్యులు కీ॥శే॥ శ్రీ కర్నాటి అంజయ్య గారికి శ్రద్ధాంజలి ఘటించాలని కోరినారు మరియు ఈ కాలావ్యదిలో పరమ పదించిన మన జీవిత సభ్యులకు అలాగే తేది 22.04.2025 నాడు పహల్‌గామ్‌లో టేరరిష్టుల దాడిలో చనిపోయిన 26 మందికి మరియు 12.06.2025 నాడు ప్లేన్ క్రాష్‌లో చనిపోయిన 242 మంది ప్రయాణికులకు మరియు 19 మంది ఇతరుల ఆత్మకుశాంతి చేకుర్చుటకై హాజరైన సభ్యులందరు రెండు నిమిషముల మౌనము పాటించ వలసినదిగా కోరినారు. అందరు దానిని అనుసరించి రెండు నిమిషములు మౌనము వహించి నివాళులర్పించినారు.

అలాగే ఒక విషయము పట్ల సామరస్యంగా అవగహనతో చర్చ జరుప వలెనని హాజరైన సభ్యులను కోరినారు.

**<u>ఎజండా నం.1</u>**

**సంఘ భవన పున నిర్మాణ పనుల ప్రస్తావన ఆమోదం గురించి బియంసిలో పత్రములు ప్రవేశపెట్టేముందు సంఘ సభ్యులకు తత్ సంభందిత వివరములను అవగతము చేయుట, వాటి తగు ఖర్చులు ఆమోదం పొందుట మరియు భవణ నిర్మాణమునకు ఆర్థిక నిధులను సమకూర్చుటకై ప్రణాళికలు సిద్దము చేయుట.**

**ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు –** ముందుగా భవణ పున నిర్మాణనికి వచ్చిన విరాళములను ప్రవేశ పెట్టినారు మరియు భవణ పుణర్ నిర్మాణ సమితికి విధిగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియ బ్యాంకులో ఒక అకౌంట్ కూడ తీయడం జరిగినదని తెలిపినారు అలాగే గత సర్వసభ్య సమావేశములో భవణ నిర్మాణానికి రెండు కోటేషన్స్ 1) సోమ్ డిజైనర్ మరియ 2). మందార్ మోరే వారివి వచ్చి ఉండేను కాని గత సర్వసభ్య సమావేశములో ఈ రెండు గాక ఇంకొక్కటి తీసుకొనండి అని చెప్పడం జరిగింది. అందుకు ఇప్పుడు మీ ముందుకు మూడు కోటేషన్స్ తీసుకు రావడం జరిగింది 1). సోమ్ డిజైనర్,  2). మందార్ మోరే మరియు 3) శెవుడే ఈ మూడు కోటేషన్స్‌ను తీసుకొవడం జరిగింది అని తెలిపినారు.

అలాగే విరాళముల గురించి తెలుపుతు మన స్థానిక సంఘాలకు వెల్లడం జరిగింది ఆ ఏరియాలలో ఉన్న ప్రముఖులను కూడా కలవడం జరిగింది. అలాగే ముందుగా శ్రీ పద్మశాలి తెలుగు సంఘం, కోకిరి ఆగర్‌కు వెళ్లడం జరిగినది అక్కడి సంఘ సభ్యులు కొంత విరాళములు ఇవ్వడం జరిగింది అని వారి పేర్లు తెలిపినారు. టర్నర్ సానిటోరియం తెలుగు సంఘం వెళ్లడం జరిగింది అక్కడి నుండి సంఘ సభ్యులు విరాళములు ఇవ్వడం జరిగింది. శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం, అంబేద్కర్ నగర్‌కు వెళ్లడం జరిగింది అలాగే సైన్ ఇందిర నగర్ కూడ వెళ్లడం జరిగింది అని తెలిపినారు.

**అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారు –** మాట్లాడుతు ఇప్పటి వరకు భవణ పుణ నిర్మాణం గురించి 18 మిటింగ్‌లు పెట్టడం జరిగింది అని తెలిపినారు.

**శ్రీ పొన్న శ్రీనివాసులు గారు –** మాట్లాడుతు మనకు వచ్చిన రిపోర్ట్‌లను చూపించ మన్నారు.

1). సోమ్ డిజౌనర్ వారి కోటేషన్ రూ॥ 14,47,61,689/– మొత్తం 14 కోట్లు 50 లక్షల దాకా వారు ఇవ్వడం జరిగింది, ఇది మొత్తము భవణం తయారు అయ్యే వరకు లోపలి ఫర్నిచర్ మనం చేసుకోవలయును.

2). మందార్ మోరె వారి కోటేషన్ రూ॥11,24,31,606/– మొత్తం 11 కోట్లు 4 లక్షల దాకా కోటేషన్ ఇవ్వడం జరిగింది. ఇతర ఖర్చుల వివరములు ఇవ్వలేదు.

3). ఎస్.పి. శెవ్‌డే వారి కోటేషన్ 12 కోట్లు దాకా ఇవ్వడం జరిగింది కాని ఇతర ఖర్చుల వివరములు ఇవ్వలేదు.

ఈ మూడు కోటేషన్‌లలో సోమ్ డిజౌనర్ వారు వివరంగా ఇచ్చినారు మరియు ఎ దానికి ఎంత సమయం పడుతుందొ మొత్తం వివరంగా ఇచ్చినారు అలాగే ఐఒభిడి వరకు 1 కోటి 40 లక్షలు అవుతుంది. ఇది మొదలు పెడితే కనీసం ఒక సంవత్సరము కావచ్చు అని తెలిపినారు.

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు విరళాలు ఇచ్చిన వారి పేర్లు ఈ క్రింది విధముగా తెలిపినారు.**

1). శ్రీ ముశం నారాయణ గారు – రూ॥ 1,01,116.00 ఇచ్చినారు

2). శ్రీ ఏలే శ్రీనివాసు గారు – ప్రకటించినవి రూ॥ 1,00,001.00 (ఇచ్చినవి రూ॥ 10,001.00)

3). శ్రీ శివభక్త మార్కండేయ ట్రస్టు – రూ॥ 5,000.00 ఇచ్చినారు

4). శ్రీ కుడిక్యాల బాలకిషన్ గారు – రూ॥ 10,000.00 ఇచ్చినారు

5). శ్రీ పొట్టబత్తిని బద్రయ్య గారు – ప్రకటించినవి రూ॥ 25,000.00 (ఇచ్చినవి రూ॥ 5,000.00)

6). శ్రీ జొర్రిగల సిద్ధిరాములు గారు – రూ॥ 5,000.00 ఇచ్చినారు

7). శ్రీ పాపని సుదర్శన్ గారు – రూ॥ 51,116.00 ఇచ్చినారు

8). శ్రీ కైరంకొండ ప్రవీన్ గారు – రూ॥ 11,111.00 ఇచ్చినారు

9). శ్రీ పొన్న శ్రీనివాసులు గారు – రూ॥ 11,111.00 ఇచ్చినారు

10). శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ గారు – ప్రకటించినవి రూ॥ 25,000.00 (ఇచ్చినవి రూ॥ 2,116.00)

11). శ్రీ పాపని వెంకటేశ్వర్లు గారు – రూ॥ 25,001.00 ఇచ్చినారు

12). శ్రీ బుధారపు రాజారాము గారు – ప్రకటించినవి రూ॥ 1,00,001.00 (ఇచ్చినవి రూ॥ 20,000.00)

13). శ్రీ గంజి సీతారాములు గారు – ప్రకటించినవి రూ॥ 1,11,116.00 (ఇచ్చినవి రూ॥ 11,116.00)

14). శ్రీ మహేశ్వరం చంద్రశేఖరు గారు – ప్రకటించినవి రూ॥ 1,11,000.00 (ఇచ్చినవి రూ॥ 11,000.00)

15). శ్రీ పుట్ట గణేష్ గారు – ప్రకటించినవి రూ॥ 1,11,222.00 (ఇచ్చినవి రూ॥ 11,222.00)

16). శ్రీ దొర్నాల బాలరాజు గారు – రూ॥ 1,01,000.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)

17). శ్రీ అనబత్తుల ప్రమోద్ గారు – రూ॥ 1,00,116.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)
18). శ్రీ దోమల్ శంకర్ గారు – రూ॥ 5,000.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)
19). శ్రీ లక్షెట్టి రవీంధ్ర గారు – రూ॥ 50,000.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)
20). శ్రీ గంజి మల్లేశ్ గారు – రూ॥ 25,000.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)
21). శ్రీ గుర్రం మధుసుధన్ గారు – రూ॥ 2,50,000.00 (ఇవ్వగలమని ప్రకటించినారు)

పైన పెర్కొన్న వారందరు భవణ పుణర్ నిర్మాణని విరాళములు ఇచ్చిన దాతలు అని తెలిపినారు.

**శ్రీ తిరందాసు సత్యనారాయణ గారు –** మాట్లాడుతు భవణ నిర్మాణము గురించి మొత్తం 18 సమావేశములు ఏర్పాటు చేయనైనది అందులో అయిన విషయలు చర్చలు పట్ల వివరించినారు అన్ని చర్చలు జరిగిన అనంతరము ఇప్పటి వరకు ఈ స్టేజ్ వరకు తీసుకరావడం జరిగింది బియంసిలో ఎంత ఖర్చు వస్తుందో ఆ ప్రాజెక్ట్‌లో చూపించడం జరిగింది, ఇప్పుడు మనకు కావాలి ఒకటిన్నర కోట్లు అందుకు ఇప్పుడు ముందుకు వెల్లుదాం ప్రస్తుతం మన దగ్గర అంత డబ్బులు లేవు. మేము కొంత మంది దాతల దగ్గరికి వెల్లడం జరిగింది వారు ఏమి అంటున్నారంటే మీ దగ్గర ఫైనల్ రిపోర్ట్ ఉందా, ఉంటే అది చూపించండి అని అనడం జరిగింది. కావున ఇప్పుడు వారు ఇచ్చిన కోటేషన్‌లు 14 లేదా 15 కొట్లు మొత్తం ఒకే సారి అంత డబ్బు అవసరం లేదు. ఎలా ఎలా డబ్బులు విరాళములు వస్తుంటాయో అదే విధంగా ముందుకు పోవచ్చు మనకు వచ్చిన కోటేషనులు కూడా అలాగే ఉన్నవి అని అన్నారు.

మనం ఒక్క ఏదైన కార్యక్రమము చేదాం అంటే మనకు కోట్లు డబ్బులు అయితే రావు లేదంటే మన సంఘ సభ్యుల దగ్గర కూడా విరాళములు తీసుకుందాం అనుకొండి అయిన ఒక్క ఇంట్లో ఒక మెంబర్ లేదు ప్రతి ఇంట్లో 4 నుండి 6, 7 మెంబర్స్ ఉన్నారు అనుకో అది కూడా వారికి బారం కాకుండా ఆలోచిస్తున్నాము వారికి తెలిసిన సూచనలు ఇచ్చినారు అని అన్నారు.

**చైర్మెన శ్రీ ఆనబత్తుల ప్రమోద్ గారు –** మాట్లాడుతు సభ్యులు ఎవరైన మాట్లాడేది ఉంటే మాట్లాడగలరని అన్నారు.

**శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు** – మాట్లాడుతు అందరికి నమస్కారములు, మూడు కోటేషనుండ్లు చుపించినారు అందులో ఒక్కటి సోమ్ డిజౌనర్ కోటేషన్ ఇచ్చినారు కదా అతను అర్కిటెక్చరా లేక అతని కొడుకా అని అడిగినారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు సోమ్ అర్కిటెక్చర్ వారి దగ్గర లైసెన్స్ ఉన్నది కొడుకు మరియు తండ్రి కలసి పని చేస్తారు అని అన్నారు.

**శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు** – మాట్లాడుతు సంఘంలో ఇంకొక గది దానిని కాళి చెసేది ఉంది ముందుగా ఆ గది తీసుకుంటే బాగుంటుంది మరియు దాతలు దాతలు అంటున్నారు ముందుగా నేను 5 లక్షలు ఇచ్చిన అనుకో నాకు ఏమి లాభం. మన దగ్గర 80జి లేదు ముందుగ 80జి తీసుకోవాలి మరియు సోషల్ మిడియలో మనది సంఘం గురించి పెట్టుతే కొంత మంది చూసి మనకు డబ్బులు వస్తావి ఏల అంటే ఫేస్ బుక్ మరియు ఇన్‌స్ట్రాగ్రమ్ లో మన సంఘ భవనం గురించి వెబ్‌సైట్ తయారు చేయండి అని సూచించినారు.

**చైర్మెన శ్రీ అనబత్తుల ప్రమోద్ గారు –** మాట్లాడుతు ఒక్క గది గురించి కాళి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం ముందుకు వెల్లుదాం కొద్ది రోజులలోనే గదిని తీసుకుందాం. గది అతనితో కూడా మాట్లాడటం జరిగింది. అతను కొద్దిగ సమయం కావాలి అని అన్నాడు. అలాగే 80జి గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపినారు.

**కోశాధికారి శ్రీ దోర్నాల బాలరాజు గారు–** మాట్లాడుతు మన సంఘ దగ్గర నిధులు ఇప్పుడి వరకు 62 లక్షలు మన దగ్గర ఉన్నవి అని తెలిపినారు.

**శ్రీ బుధారం రాజారాం గారు –** మాట్లాడతు అందరికి నమస్కారములు, ఈ రోజు అత్యవసర సర్వసభ్య సమావేశములో ఒక్కటే ఎజండా ఉంది. అది భవణ పుణర్ నిర్మాణ సమితి అని నోటీసులో ఉంది దానిని చదివినారు. ఈ కమిటి వారు ఇంత వరకు వారు తయారు చేసిన కోటేషనుల ప్రకారం చూపిస్తున్నారు. భవణం కట్టాలి అంటే మాములు మాటలు కావు డబ్బుతో కూడుకున్నది. ఇప్పుడు అసలు నిధులు ప్రోగు చేసుట అని అందులో వ్రాసి ఉంది అంటే సంఘంలో మొత్తం మెంబర్స్ 1800 వందల మంది ఉన్నారు. ఇప్పుడు సభ్యులు ఎంత మంది వచ్చినారు, కమిటి వారు వారి భాధ్యాతలో చాలా మంచిగా ఇప్పటి వరకు ప్రోగ్రెస్ తీసుకొచ్చినారు, వారికి మనం ఒక పని అప్పుజెప్పడం జరిగింది, కమిటి వారు చాలా ప్రయత్నం చేసినారు అందుకు ముందు డబ్బులు జమకావాలి. ఐఓడి పోయే ముందు మన దగ్గర 5 కోట్లు దాకా పెట్టుకొని వెల్లాలి అని సూచన ఇచ్చినారు. సభ్యులను అడిగినారు డబ్బులు ఎలా అయితె వస్తావో మీరే చెప్పాలి అని అన్నారు.

**చైర్మెన శ్రీ ఆనబత్తుల ప్రమోద్ గారు –** మాట్లాడుతు శ్రీ బుధారపు రాజారాం గారికి దన్యవాదములు తెలిపినారు. అలాగే ఇంక ఎవ్వరికైన సూచనలు ఇచ్చేది ఉంటే చెప్ప వచ్చును అని అన్నారు.

**శ్రీ పొన్న శ్రీనివాసులు గారు –** మాట్లాడుతు శ్రీ బుధారపు రాజారాం గారు వారు సంఘ సభ్యులు రాలేదు అని అన్నారు, అదే విధంగా నేను కూడా ప్రతి సంఘంలో కార్యక్రమము అయినప్పుడు చాలా వరకు ప్రతి ఒక్కరికి వాట్స్ప్ గ్రూపులో మేసెజ్ పంపుతాము, ప్రతి కార్యక్రమమునకు చాలా మంది రిప్లై వస్తుండే కాని ఈ రోజు ఇద్దరే రిప్లై ఇచ్చినారు. ఇది చాలా బాధకరం అనిపించింది. ఈ కోటేషన్లు తేవడానికి మేము చాలా కష్టపడి ఈ కోటేషన్లు తేవడం జరిగింది. అంత కష్టపడితేనే ఈ కోటేషన్లు తేవడం జరిగింది ఇక 80జి అది ప్రోసెస్లో ఉంది ఆలాగే ఇప్పుడు ఐఓడి ఆమోదం చేసుకుందాం ఇప్పుడు పాస్ చేసుకుంటే ఇది ఒక సంవత్సరము పడుతుంది అని తెలుపుతు అసలు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనది మీరు మీ సలహాలు ఇవ్వాలని కోరుచున్నాము అని అన్నారు.

**శ్రీ కోమటి ప్రకాశ్ గారు –** మాట్లాడుతు నేను చిన్నప్పటి నుండి వింటున్నాను భవణం కట్టుతాము అని నాకు ఎన్నో సంవత్సరాల నుండి ఈ భవణం నిర్మాణం కావాలి అని కలలు కంటున్నాను భవనం కట్టాలి అంటే మనం పెద్ద పెద్ద కార్యక్రమములు చేయాలి మనలో కూడా పెద్ద పెద్ద శ్రీమంతులు ఉన్నారు దీనిపై కొన్ని ఉదాహరణలు కూడ చెప్పిండు మరియు ఏదైన ఒక్క పెద్ద కార్యక్రమము చెస్తే అందరు వస్తె మనకు డబ్బులు ప్రోగు కావచ్చు అని అన్నారు. అలాగే పెద్ద పెద్ద కార్యక్రమములకు ఎమ్పి, ఎమ్ఎలెఎ మరియు నగర్ సేవక్లు మన కుల పెద్దలు శ్రీమంతులను కార్యక్రమములకు పిలుస్తే బాగుంటుది అని అతని అనుభవములో జరిగిన కొన్ని ఉదాహరణలు తెల్పినారు.

భవణం కట్టుతే ఎన్ని అంతస్తులు కిరాయికి ఇవ్వవచ్చు అలా అంటే హస్పిటల్ కు లేదా బ్యాంకు వారు ముందుకు వస్తారు అన్నారు. మరియు ఇప్పుడే మా సంఘంలో కమిటి చెంజ్ అయింది. ఈ విషయం పై మా సంఘంలో సర్వసభ్య సమావేశము పెట్టుకొని మా సంఘం తరుపున ఒక పెద్ద విరాళము ఇస్తాము మరియు నా తరుపున కూడా పెద్ద ఎత్తున విరాళము ఇస్తాను అని హామి ఇచ్చినారు.

**శ్రీ లక్షెట్టి రవీంద్ర గారు –** మాట్లాడుతు ముందు మనకు భవణం కట్టాలి అంటే డబ్బులు అవసరం ఉదాహరణకు శ్రీపోచమ్మ దేవి మందిరం కట్టాలి అంటే 4 లక్షలు విరాళములు తీసుకొచ్చి మందిరం కట్టడం జరిగింది. ఇప్పుడు సంఘంలో ఇంకొక గది తీసుకొవాలి అను కుంటున్నాము కదా అది ఎంతకు తీసుకొవలనో ఒక మొత్తం అనుకుంటే ఈ అత్యవసర సర్వసభ్య సమావేశములో పాస్ చేసుకుంటే బాగుంటుంది మరియు విరాళములు విరాళములు అంటున్నారు ఇంత వరకు కమిటి వారే ఇవ్వలేదు అని అన్నారు.

**శ్రీ ఆనబత్తుల సిద్దురాం గారు** – మాట్లాడుతు శ్రీ పొన్న శ్రీనివాసులు గారు మాత్రము నాకు సందేశం పెట్టినారు కాని కమిటి వారు ఎవ్వరు ఫోన్ కూడ చేయలేదు, విరాళములు ఇచ్చేవారికి గౌరవము ఇవ్వండి, పెద్ద పెద్ద విరాళములు ఇచ్చె వారికి గౌరవము ఇవ్వాలి అని సూచించారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు శ్రీ లక్షెట్టి రవీంద్ర గారు కమిటి వారు ఇంత వరకు విరాళము ఇవ్వలేదు కాబట్టి కమిటి వారు కూడ ఇవ్వవలయును అని అన్నారు.

**శ్రీ కోడి చంద్రమౌళి గారు** – మాట్లాడుతు కమిటి వారు ఇవ్వలేదంటే ఎమీ ఇచ్చారు ఎమి ఇచ్చారు అంటె ప్రతి రోజు పని చేయాలి మేము ఇచ్చెటప్పుడు ఇస్తాము మీరు సంఘానికి ఏమి ఇస్తున్నారో చెప్పాలి ? కమిటి మెంబర్లు సంఘం పనులు చేయాలి ముందే ఎంత ఇచ్చినారు అంటే ఇచ్చేటప్పుడు ఇస్తాం అన్నారు.

**శ్రీ అనుమల్ల సుభాష్ గారు** – మాట్లాడుతు అందరికి నమస్కారములు, ప్రతి ఒక్కరు సొంత విషయమలు ఇప్పుడు తీయకండి ఇప్పుడు మన బిల్డింగ్ కట్టాలి అంటే ముందు మనకు డబ్బులు కావాలి ఇప్పుడు ఐఓడి తీసుకొవాలి అంటే ఒక కోటిన్నర కావాలి మనకు విరాళములు కావాలి అందరు అనుకూలంగా ఉండాలి చిన్న పెద్ద అందరికి గౌరవము ఇవ్వాలి అని అన్నారు.

ఈ భవణము చాలా పెద్ద ప్రోసేస్ ఉంటుంది ఇప్పుడు ఐఓడి అమోదం చేసుకుంటే బాగుంటుంది అని తన అభిప్రాయన్ని చెప్పినారు అలాగే విరాళములు గురించి ఒక కమిటి వేస్తె బాగుంటుంది అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు భవణ పునర్ నిర్మాణానికి గత సర్వసభ్య సమావేశములో సమితిని ఏర్పాటు చేయనైనది ఇప్పటికే ధర్మకర్తలు మరియు కార్యవర్గ సమితి మరియు భవణ నిర్మాణ సమితి మూడు కమీటిలు ఉన్నావి. మల్లి ఇంకో కమిటి అంటె అలా కాదు మరియు విరాళముల గురించి ఒక కమిటి వేద్దాం వారికి ఆసక్తి ఉండాలి ఉన్నదానిలో అదనముగా చేసుకుందాం అని అన్నారు.

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – మాట్లాడుతు గత సర్వసభ్య సమావేశములో ఒక ఎజండా ఉండే భవణ పునర్ నిర్మాణము అని ఎజండా పెట్టడం జరిగింది అందులో భవన పునర్ నిర్మాణ సమితిని ఎన్నుకోవడం జరిగింది, కావాలంటే ప్రోజెక్ట్ మేనేజింగ్ కమిటి (పిఎమ్‌సి) దీనికి అనుభవం ఉన్న వారు అయి ఉండాలి దీని గురించి ఆడిషనల్‌గా భవన పునర్ నిర్మాణ సమితిలో జత చేద్దాం అని అన్నారు.

**శ్రీ తిరందాసు సత్యనారాయణ గారు –** మాట్లాడుతు మనము ఫండ్ రేసింగ్ అనుకుంటే వేరేసైడ్ అవుతుంది ఎవ్వరినైన కోఆఫ్ చేసుకోవాలంటే ఒక్క సంయుక్త సమావేశం పెట్టుకొని ఒక్కరిని లేదా ఇద్దరిని కోఆఫ్ చేసుకొండి, అందరు సూచనలు ఇచ్చినారు దీనిని మనము స్వీకరిస్తున్నాము అని అన్నారు.

**శ్రీ బుధారం రాజారాం గారు** – మాట్లాడుతు పిఎమ్‌సి ప్రోజెక్ట్ మేనేజింగ్ కమిటి వేస్తె బాగుంటుది అందులో అర్కిటేక్చర్, లాయర్, టెక్నికల్ వీరు ముగ్గురు ఉంటే బాగుంటుంది అని అన్నారు.

**శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు** – మాట్లాడుతు సంఘం బ్యాలన్స్ షీట్‌లో లాబాలుగ ఉంటే విరాళములు ఎవరైన ఇస్తారు ప్రతి సంవత్సరము లాస్‌లో ఉంటుంది అని అన్నారు.

**శ్రీ పొన్న శ్రీనివాసులు గారు** – మాట్లాడుతు 80జి ప్రగ్రేస్‌వ్‌లో ఉన్నది అలాగే శ్రీ లక్షెట్టి రవీంద్ర గారు కొన్ని ఉదాహరణలు తెల్పినారు ఒకటి శ్రీ పోచమ్మ గుడి కట్టింది అని సంఘంలో నుండి డబ్బులు తీయకుండా సంకల్పంతో ఉంటే కట్టవచ్చు అని అన్నారు.

**చైర్మెన శ్రీ ఆనబత్తుల సిద్దురాం గారు** – మాట్లాడుతు ముందు మనము ఒక గది తీసుకుందాము దాని గురించి 62 లక్షలు పక్కకు పెట్టాలి మన దగ్గర 2 కోట్లు ఉండాలి మన దగ్గర డబ్బులు పెట్టుకొని పని ప్రారంభం చేస్తె బాగుంటుంది అని అన్నారు.

**శ్రీ తిరందాసు సత్యనారాయణ గారు –** మాట్లాడుతు అందరి అభిప్రాయము ఫండ్ రేసింగ్ చేసుట, విరాళములకు వెల్లెటప్పుడు కొంత మంది ప్రముఖులను కూడా తీసుక వెల్లాలి అని అన్నారు.

**శ్రీ గుర్రం మధుసుధన్ గారు –** మాట్లాడుతు భవణం కట్టాలి అంటే మన దగ్గర 25% అయిన డబ్బులు పెట్టుకొని ముందుకు వెల్లుతే బాగుంటుంది మరియు బిల్డింగ్‌లో పార్కింగ్ అవసరం లేదు అది తీసివేస్తె ఇంక కొద్ది డబ్బులు తక్కువ కావచ్చు ప్లానింగ్‌లో కొద్దిగా చేంజ్ చేస్తె బాగుంటుది అలాగే నా తరుపున విరాళము రూ॥ 2,50,000.00 ఇస్తాను అని ఒప్పుకున్నారు.

**శ్రీ పూల రామలింగం గారు –** మాట్లాడుతు శ్రీ గుర్రం మధుసుదన్ గారు చెప్పినట్లు ఆ విధంగా వెల్లుతే మన దగ్గర డబ్బులు పెట్టికొని భవనం కట్టితే బాగుంటుంది అని అన్నారు. మన దగ్గర కొంత ఉంది అంటే మనం విరాళములు అడగవచ్చు అని తన అబిప్రాయం చెప్పినారు అలాగా నా తరుపున నాతోని ఎంత అయితే అంత ఇస్తాను అని అన్నారు.

**శ్రీ కొండ సత్యనారాయణ గారు –** మాట్లాడుతు నేను ఇచ్చే విరాళము కొరకు నాకు కొంత సమయం ఇవ్వండి మేము తెల్పుతాం అని అన్నారు.

**అధ్యక్షులు – శ్రీ గంజి సీతారాములు గారు** – మాట్లాడుతు పార్కింగ్ గురించి దానిపై ఆలోచించుతాము మరియు గది నం. 4 కూడా తీసుకుంటాము, ఇప్పుడు ఆమోదిస్తే గది తీసుకుంటాము అన్నారు గది గురించి అమోదం తెలిపినారు కాబట్టి గదిని తొందరగానే తీసుకుంటాము మరియు దుబ్బులు ఒక కోటిన్నర జమ అయిన తరువాత ఐఓడి తీసుకొనుట అని ఆమోదం పొందటం జరిగింది అని అన్నారు.

**శ్రీ దేవల్ల రాములు గారు** – మాట్లాడుతు బియంసి పర్మిషన్ అంటున్నారు ముందు గది కొనే ప్రయత్నం చేయండి ముందు అయితే గది తీసుకుంటే బాగుంటుది, బియంసి పర్మిషన్ ఇప్పుడు అవసరం లేదు అని వారి అభిప్రాయం తెలిపినారు.

**శ్రీ బుధారం రాజారాం గారు** – మాట్లాడుతు బియంసి కూడా పర్మిషన్ కూడా ఆమోదం చేసుకుందాము అని అన్నారు.

**శ్రీ కోడి చంద్రమౌళి గారు** – మాట్లాడుతు ముందు గది తీసుకుంటాము దాని తరువాత బియంసి పర్మిషన్ తీసుకుంటాము అని అన్నారు.

**ప్రధాన కార్యధర్శి – శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ గారు** – మాట్లాడుతు ఇప్పుడు రెండింటిని ఆమోదం ఒకటి గది మరియు రెండవది ఐఓడి ఆమోదం అయినట్లు తెలిపినారు.

సూచించిన వారు శ్రీ కొండ రాజేంద్రప్రసాద్ గారు మరియు
బలపరచిన వారు శ్రీ పాపని సుదర్శన్ గారు

ఇంతటితో సమావేశం జాతీయ గీతంతో ముగించనైనది.

ఇట్లు
**మహేశ్వరం చంద్రశేఖర్**
ప్రధాన కార్యదర్శి

# నివేదిక

**సంఘ సభ్యులకు నమస్కారములు !!**

**తేది 01.09.2024 నుండి 22.08.2025 వరకు జరిగిన కార్యక్రమములు తమరికి నివేదించు చున్నాము.**

## జరిగిన కార్యక్రమములు

### తేది 02.10.2024, బుధవారము రోజున ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం తేది 02.10.2024 రోజున సాయంత్రము 6.00 గం॥ నుండి రాత్రి 9.30 గంటల వరకు "ఎంగలిపువ్వు బతుకమ్మ పండుగ" నిర్వహించనైనది. బతుకమ్మ వేడుకలు మన తెలంగాణ రాష్ట్రములో ఎంతో వేడుకగా జరుపుకొను ఉత్సవం. స్థానిక మహిళలు సాంప్రదాయ పద్దతిగా రకరకాలపువ్వులతో బతుకమ్మను పేర్చి మహిళలు, బాలికలు "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో - బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ ఆడుతూ సాంప్రదాయాన్ని చాటారు. ఇట్టి బతుకమ్మ పండుగకు స్థానిక మహిళలు మరియు సంఘ మహిళా మండలి కార్యకర్తల ద్వారా జరుపనైనది.

ఇట్టి కార్యక్రమమునకు స్థానిక మహిళలు, బాలికలు మరియు మాజీ సభ్యురాళ్ళు తదితరులు పాల్గొన్నారు. అలాగే సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు మాట్లాడుతు బతుకమ్మ పండుగను మన దేశములోనే కాక దేశ విదేశాలలో కూడ ఆడుతున్నారు అని తెలుపుతు వచ్చే శనివారము తేది 05.10.2024 నాడు కోలాటం మరియు దాండియ కార్యక్రమము ఉంటుంది ఇందులో మహిళలు మరియు బాల బాలికలు అధిక సంఖ్యలో రాగాలరని తెలిపినారు. తేది 10.10.2024 గురువారము నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించ బడుతుంది అని తెలుపుతు సద్దుల బతుకమ్మ నాడు ఉత్తమ బతుకమ్మను పేర్చిన మరియు ఉత్తమముగా బతుకమ్మ ఆడిన మహిళలకు మరియు బాల బాలీకలకు బహుమతులు ఇవ్వబడును అని తెలిపినారు. సంఘ ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ మాట్లాడుతు ఇట్టి పండుగలకు మహిళలు మరియు బాల, బాలికలు అత్యధిక సంఖ్యలో సరియైన సమయంలో పాల్గొని ఈ కార్యక్రమములను జయప్రధము చేయగలరని తెలిపారు. ఈనాటి ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ కనుల విందుగా జరిగిందని వచ్చిన వారికి ధన్యవాధములు తెలుపుతు కృతజ్ఞతాభి వందన సమర్పణతో ముగిసినది...

### తేది 05.10.2024, శనివారము రోజున దాండియ మరియు కోలాటాల పండగ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం తేది 05.10.2024 రోజున సాయంత్రము 7.00 గం॥ నుండి రాత్రి 11.00 గంటల వరకు "కోలాటము మరియు దాండియ" నృత్యాలు ఎంతో ఘనంగ నిర్వహించనైనది. స్థానిక మహిళలు మరియు అమ్మాయిలు కాక ఇతర ప్రాంతాల నుండి సాంప్రదాయ పద్దతిగా ఆడడానికి తరలి వచ్చారు. ఇట్టి వేడుకలలో అధిక సంఖ్యలో మహిళలు మరియు బాలికలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమములో మంచిగ కోలాటము మరియు దాండియ ఆడినవారికి బహుమతులు ఇవ్వబడునని తెలిపినారు. ఇట్టి పోటీలకు అతిథి శ్రీమతి పారిపల్లి లత, తిలక్ నగర్ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు గారు మరియు గాజెంగి హారిక, కార్యధర్శి, మహారాష్ట్ర తెలుగు మహిళ సంస్థ గారు న్యాయ నిర్ణేతగా వ్యవహరించినారు. వారిన సంఘ మహిళా మండలి కార్యధర్శురాలు శ్రీమతి చెరిపెల్లి పరమేశ్వరి మరియు మహిళమండలి కోశాధికారి శ్రీమతి పేర్ల గీతాంజలి గారు శాలువ పుష్పగుచ్చతో సన్మానించ నైనది. ఇట్టి కార్యక్రమములో అధిక సంఖ్యలో పిల్లలు, పెద్దలు అందరు పాల్గొని విజయవంతం చేసినారు.

అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు బతుకమ్మ లాగే కోలాటము మరియు దాండియ మన దేశం అంతట అడుచున్నారు అని తెలుపుతు ఈ రోజు జరిగిన దాండియ మరియు కోలాటాల పోటిలో విజేతలైన వారికి సద్దుల బతుకమ్మ నాడు బహుమతులు ఇవ్వబడునని తెలిపినారు. సద్దుల బతుకమ్మ వచ్చే గురువారము తేది 10.10.2024 నాడు నిర్వహించ బడును ఇందులో కూడ మంచిగ బతుకమ్మను పేర్చిన వారికి మరియు బతుకమ్మ ఆడిన వారికి కూడ బహుమతులు ఇవ్వబడునని తెలిపినారు.

ఇట్టి కార్యక్రమమునకు మహిళా మండలి సభ్యులు, కార్యవర్గ సభ్యులు మరియు మాజి పదాధికారులు తదితరులు హాజరైనారు. ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు మాట్లాడుతు ఈ రోజు జరిగిన ఇట్టి కార్యక్రమమునకు తెలుగు మహిళలలు, బాలికలు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపినారు.

## తేది 10.10.2024, గురువారము రోజున సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ మహిళా మండలి ఆధ్వర్యంలో గురువారం తేది 10.10.2024 రోజున సాయంత్రము 7.00 గం॥ నుండి రాత్రి 10.30 గంటల వరకు "సద్దుల బతుకమ్మ పండగ" నిర్వహించనైనది. బతుకమ్మ వేడుకలు మన తెలంగాణ రాష్ట్రములో ఎంతో వేడుకగా జరుపుకొను ఉత్సవం. స్థానిక మహిళలు సాంప్రదాయ పద్దతిగా రకరకాలపువ్వులతో బతుకమ్మను పేర్చి మహిళలు, బాలికలు "బతుకమ్మ బతు కమ్మ ఉయ్యాలో – బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ ఆడుతూ సాంప్రదాయాన్ని చాటారు.

ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అథితిగా శ్రీమతి బట్టు సారిషా ప్రశాంత్ (Sr. Specialist in Operations with International Organazation - RXO Ligistics Pvt. Ltd and Social Worker) మరియు గౌరవ అథితిగా శ్రీమతి కముటం తనూజ ప్రకాశ్ (Saree Business & Member of Mahila Sangam at Vikhroli, Social Worker) గారు హాజరైనారు. ముఖ్య అథితి గారు మాట్లాడుతు ఇంత మంది తెలుగు వారు వచ్చి బతుకమ్మ ఆడుతున్నారు మీ అందరిని ఇలా ఆడడం చూసి చాలా సంతోషంగా ఉన్నాది ఇలాగే ప్రతి సంవత్సరము ఆడాలి అలాగే మీరు కాకుండా మీ పిల్లలకు కూడ మన పండుగల గురించి తెలుపుతు వారిని కూడ మీతో తీసుకవచ్చి వారికి మన సాంప్రాదాయలను నేర్పాలి అని తెలుపుతు ఇంత మంచి కార్యక్రమమును నిర్వహిస్తున్నందున పద్మశాలి యువక సంఘం వారిని అభినందిస్తున్నాను అని అన్నారు. అలాగే ఉత్తమముగా బతుకమ్మ అడిన మహిళలకు, ఉత్తమముగా ఆడిన ఆడపడుచులకు మరియు ఉత్తమముగా బతుకమ్మ పేర్చిన వారిని న్యాయనిర్ణేయత ఎంతగానే శ్రమించి విజేయతలను నిర్ణయించినారు. వారు మాట్లాడుతు నన్ను ఇక్కడికి పిలిచినందుకు పద్మశాలి యువక సంఘం కార్యవర్గముకు ధన్యవాదములు ఇంత మంచి బతుకమ్మ ఆటలు ఆడుతున్న ఆడ పడుచులను చూస్తే చాలా ఆనందంగా ఉన్నది మీ అందరిని చూసి నాకు కూడ బతుకమ్మ మీతో అడాలని ఉన్నదని అందరితో వారు కూడ బతుకమ్మను ఆడి చాలా ఆనందిచారు.

ఉత్తమముగా బతుకమ్మ పేర్చిన మహిళలలో మొదటి బహుమతి శ్రీమతి బిట్ల మంజుల, రెండవ బహుమతి శ్రీమతి ఆనబత్తుల నిర్మలా మరియు మూడవ బహుమతి శ్రీమతి మహేశ్వరం సాక్షి గారు అలాగే ఉత్తమముగా బతుకమ్మ అడిన మహిళలు మొదటి బహుమతి శ్రీమతి పేర్ల కవిత, రెండవ బహుమతి శ్రీమతి బిట్ల విజయ మూడవ బహుమతి శ్రీమతి గోలి సుమిత్ర మరియు ఉత్తమముగా అడిన అడపడుచులకు మొదటి బహుమతి ఆనబత్తుల దక్ష, రెండవ బహుమతి చెరిపెల్లి సిద్దిక, ముడవ బహుమతి కొండ వంశిత అలాగే సాంప్రదాయబద్దంగా తయారైన మహిళగా ఆనబత్తుల వాణి మరియు బతుకమ్మ సంభారాలకు హాజరైన మహిళలకు లక్కి డ్రా తీయనైనది అందులో ముగ్గురికి బహుమతులు ఇవ్వనైనది. దసరా కోలాటల రోజున విజేతలయిన మహిళలలుకు మరియు ఆడపడుచులకు కూడ సంఘ పదాధికారుల చేత బహుమతులు ఇవ్వడం జరిగినది. సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు మన తెలంగాణ సాంస్కృతిని కాపాడాలని ఈ రోజు చిన్న పిల్లలు కూడ పెద్దవారితో బతుకమ్మలో పాల్గొ నడం చాలా సంతోషంగ ఉన్నాది అలాగే వచ్చిన వారందరికి విజయ దశమి దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఇట్టి కార్యక్రమమునకు సంఘ మహిళ మండలి ఉపాధ్యక్షురాలు జిల్ల శారధ, కార్యదర్శురాలు చెరిపెల్లి పరమేశ్వరి, సహా కార్యదర్శిరాలు బిట్ల సోని, కోశాధికారి పేర్ల గీతాంజలి, సభ్యురాళ్ళు అడ్డగట్ల ఐశ్వర్య, చెడుదుపు పద్మ, గుజ్జరి జానవి, కైరంకొండ లక్ష్మి, కస్తూరి సావిత్ర, మహేశ్వరం సాక్షి, మరియు ధర్మకర్తల మండలి చైర్మెన్ కోడి చంద్రమౌళి, మేనిజంగ్ ట్రస్టీ ఆనబత్తుల ప్రమోద్, ట్రస్టీ తిరందాసు సత్యనారాయణ, పొన్న శ్రీనివాసులు, చిలివేరి మహేంద్ర మరియు కార్యవర్గం సభ్యులు అధ్యక్షులు గంజి సీతారాములు, ఉపాధ్యక్షులు లక్షేట్టి రవింద్ర, ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్, కోశాధికారి దోర్నాల బాలరాజు, నల్ల కాశయ్య, దోమల్ శంకర్, పుట్ట గణేష్ మరియు మాజి పదాధికారులు తదితరులు హాజరైనారు. ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు మాట్లాడుతు ఈ రోజు జరిగిన ఇట్టి కార్యక్రమమునకు తెలుగు మహిళలలు, బాలబాలికలు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపినారు. అలాగే మహిళ మండలి కార్యధర్శురాలు మాట్లాడుతు బతుకమ్మ పండుగను మన దేశములోనే కాక దేశ విదేశాలలో కూడ ఆడుతున్నారు అని తెలిపారు. అలాగే బతుకమ్మ పండుగకు సహకరించిన వారందరికి ధన్యవాధములు తెలుపుతు ఇట్టి బతుకమ్మ పండుగ కనుల విందుగా జరిగిందని వచ్చిన వారికి ధన్యవాధములు తెలుపుతు కృతజ్ఞతాభి వందన సమర్పణతో ముగిసినది...

## తేది 26.10.2024, శనివారము విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారములు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం ఆధ్వర్యంలో తేది 26/10/2024 శనివారం సాయంత్రం 5.30 గంటలకు S.S.C., H.S.C., Degree, Post Graduation, Diploma 2023 - 2024 (విద్యా సంవత్సరము) సంవత్సరములో ఉత్తీర్ణులైన విద్యార్ధిని మరియు విధ్యార్థులకు బహుమతులు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిలతో సంఘ ప్రముఖులు శ్రీ మార్కండేయ మహాముని మరియు సరస్వతి దేవి పటమునకు పూలమాల అర్పించి సభ ప్రారంభించనైనది. ముఖ్య అతిథిగా శ్రీ కముటం రవీంద్ర గారు B.Tech, MBA, MIE, GDMM, Founder & CEO, Vidyarthimitra.org మరియు మోటివేషన్ స్పికర్ కుమారి మహిత గోనే గారు B.Sc in Biotechnology, Life Coach & Motivational Speaker విచ్చేసినారు. అధ్యక్షులు గంజి సీతారాములు గారు సంఘ చరిత్ర తెలుపుతూ విచ్చేసిన ముఖ్య అతిథులకు సంఘము తరపున ధన్యవాధములు తెలిపి వచ్చిన అతిథులను పుష్పగుచ్ఛ మరియు శాలువతో సత్కరించినారు.

ముఖ్య అతిథులు శ్రీ కముటం రవీంద్ర ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులకు ఏ విధముగా నడుచుకోవాలో మార్గదర్శనము చేసినారు. తమ పట్టుదలతో అలాగే నిమగ్నతతో చదువాలని తెలిపినారు, మన తెలుగు వారు చాల తెలివైనవారు అమేరికలో ఎక్కువ శాతం తెలుగు వారే చాల పెద్ద పెద్ద పదవులలో ఉన్నారు మీరు కూడ శ్రద్దగా చదువుకొని మాకంటే పెద్ద పదువులను అదిరోహించాలని తెలిపినారు.

అలాగే ఎవరికైన ఎటువంటి మార్గధర్శనం కావాలన్న ఆన్‌లైన్లో వెబ్‌సైట్‌లో విద్యార్థిమిత్ర.ఓఆర్‌జి (www.vidyarthimitra.org) లో నన్ను సంప్రదించగలరని తెలిపినారు. అధేవిధంగా ఇంతమంది విద్యార్థులను సన్మానిస్తూన్న కార్యవర్గమును ప్రశంసించారు. మోటివేషన్ స్పికర్ కుమారి మహిత గోనే గారు మాట్లాడుతు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు మార్గదర్శను చేసినారు. అలాగే ప్రోజెక్టర్ పై స్లైడ్స్ చూపిస్తూ ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్ గురించి మరియు జీవితంలో సెల్ఫ్ కంపోటిషన్, సెల్ఫ్ మోటివేషన్ గురించి వివరిస్తు వారు ముందుకు ఎలా పోవాలి ఎలా తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకోని వారి జీవితాశాయన్ని సాధించు కోవాలో విద్యార్థుకు చాలా చక్కగా వివరించారు.

2023-2024 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాదించిన సూమారు 215 మంది విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విధ్యార్థిని మరియు విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొని దిగ్విజయము చేసినారు.

అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు ప్రస్తుతం విద్యార్థులు సామాజిక మాధ్యామాల్లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని సోషల్ మిడియాను తగ్గించి చదువుపై దృష్టి పెట్లాలని అన్నారు. అలాగే ఉత్తీర్ణులైన

విద్యార్థులను ప్రశంసిస్తూ ఇట్టి కార్యక్రమము నిర్వహించిన కార్యవర్గ సమితికి ధన్యవాదములు తెలిపినారు. ఇట్టి కార్యక్రమము సంఘ కార్యవర్గ సభ్యులు, విద్యాసమితి చైర్మెన్ పుట్ట గణేష్, విద్యాసమితి కన్వీనర్ దోర్నాల మురళిధర్ మరియు విద్యాసమితి సలహాదారులు పొన్న శ్రీనివాసులు తదితరుల ద్వార నిర్వహించనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ జీవిత సభ్యులు, ఇతరసంఘాలా పదాధికారులు, మాజి పదాధికారులు, మాజి కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. అలాగే ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు సభ్యులందరికి ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమమును రాష్ట్రీయగీతంతో వందన సమర్పన గావించారు.

## తేది 12.10.2024, శనివారము దసర స్నేహ సమ్మేళనము మరియు శమి వృక్షపూజ

పద్మశాలి యువక సంఘం ఆధ్వర్యంలో శనివారము తేది 12.10.2024 రోజున “దసర స్నేహ సమ్మేళనము మరియు శమీ వృక్షపూజ” ఉదయం 10.30 గంటల ప్రారంభించనైనది. సంఘ పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, మాజి పదాధికారులు, వివిధ సంఘ సభ్యులు మరియు స్థానికముగ ఉన్న నాగరికులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు. **“శమె శమెయతే పాపం, శమె శత్రువినాశనం, అర్జునస్యధనుర్ధారి, రామస్య ప్రియదర్శనం”** అని జపిస్తు శమీ వృక్షము చుట్టు ప్రదర్శనలు చేసినారు. ఇట్టి దసరా పూజ కార్యక్రమము సంఘ పధాదికారులచే పూజ కార్యక్రమము నిర్వహించనైనది. ఆ తర్వాత పెద్దలు చిన్నలు కలసి దసర స్నేహ సమ్మేళనము గావించిరి ఇందులో పెద్దలతో చిన్నలు ఆశీర్వదములు పొందినారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాదికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. ఆలాగే ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు మరియు సభ్యులందరికి దసరా శుభాకాంక్షలు తెలుపి వారందరికి ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సవర్పన గావించారు.

## తేది 01.11.2024, శుక్రవారము రోజున దీపావళి లక్ష్మిపూజ వేడుకలు

పద్మశాలి యువక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారము తేది 01.11.2024 రోజున ‘దీపావళి లక్ష్మి పూజ వేడుకలు” ఉదయం 10.30 గంటల ప్రారంభించనైనది. ఇట్టి దీపావళి లక్ష్మి పూజా కార్యక్రమము సంఘ మేనెజింగ్ ట్రస్టీ ఆనబత్తుల ప్రమోద్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ అధ్యాత్మిక సమితి చైర్మెన్ దోమల్ శంకర్ మరియు అధ్యాత్మిక సమితి కన్వినర్ పుట్ట గణేష్ గారిచే పురోహితులు శ్రీ పగడిమర్రి రాములుతో పూజా కార్యక్రమము నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమములో అత్యంత శోభామయంగా దీపాలతో ‘శుభా దీపావళి’ అని వెలిగించి ఆ తర్వాత పెద్దలు చిన్నలు కలసి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే దీపావళి పండుగను పురస్కరించుకొని సంఘములో పనిచేయు స్టాఫ్‌కు మరియు పద్మశాలి యువక సంఘం ప్రి-ప్రైమరి స్కూలు టీచర్లకు ఆయలకు దీపావళి బోనస్ మరియు స్వీట్ ఇచ్చి సన్మానించనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాదికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. వచ్చిన అందరికి తీర్థప్రసాదముదోపాటు అల్పహారము ఇవ్వనైనది. సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు మరియు సభ్యులందరికి దీపావళి శుభాకాంక్షలు తెలుపినారు. ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వారందరికి ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

## తేది 28 & 29.12.2024, శని & ఆదివారము క్యారమ్ & చెస్ ఆటల పోటీలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ క్రీడా సమితి ఆధ్వర్యమున క్యారమ్, చెస్ మరియు వివిధ ఆటలపోటీలు తేది 28.12.2024 శనివారం మరియు 29.12.2024 ఆదివారం రెండు రోజులు నిర్వహించారు ఈ ఆటలపోటీలలో పిల్లలు సూమారు 122 మంది పాల్గొన్నారు.

ఇందులో 6 నుండి 15 వయసు వారు, 15 నుండి ఆపై వయసు విధముగ గ్రూపులు చేసి పోటీలు నిర్వహించినారు. ఇట్టి క్యారమ్ పోటీలు శ్రీ కట్ట వాసుదేవ్, Chief referee Carrom గారు మరియు చెస్ పోటిలు శ్రీ విజయ్ తిక్ గారు న్యాయ నిర్ణేతలుగా నిర్వహించారు. క్యారమ్ పోటీలలో మెన్స్ ఒపెన్‌లో వినాయక్ శ్రీమల్, అండర్ 15లో రాగవ్ చింతకింది మరియు మహిళలలో చిలివేరి జ్యోతి గారు మొదటి బహుమతి గెలుచుకున్నారు అలాగే చెస్ పోటీలలో మెన్స్ ఒపెన్‌లో చెడుదుప్ సంకేత్, అండర్ 15లో పాము ఆంశుమాన్ గారు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఇట్టి పోటీలు క్యారమ్, చెస్ మరియు ఇతర ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు గణతంత్ర్య దినోత్సవము నాడు తేది 26.01.2025 ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఇవ్వబడునని సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు తెలిపినారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాదికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. ఇట్టి క్రీడల కార్యక్రమములో పాల్గొన్న పిల్లలకు మరియు పెద్దలకు అందరికి ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ ధన్యవాధముల తెలిపినారు.

## తేది 05.01.2025, ఆదివారము రోజన వెన్ను నొప్పి గురించి ప్రత్యేక యోగతరగతి

పద్మశాలి యువక సంఘం, నాయిగాం దాదర్ అధ్వర్యంలో అంభిక యోగ కుటీర్ (థాణే) సంయుక్తముగ వారి 2024-25 వజ్రోత్సవ సంవత్సర సందర్భముగా వెన్ను నొప్పి గురించి ప్రత్యేక యోగతరగతి తేది 05.01.2025 ఆదివారము రోజున ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించనైనది. అంభిక యోగ కుటీరు వారు గత ఎన్నో సంవత్సరములుగా ప్రతి ఆదివారము యోగ శిబిరము పద్మశాలి యువక సంఘంలో జరుపుతున్నారు. యోగ శిభిరములో అధిక సంఖ్యలో పురుషులు మరియు మహిళలు హాజరైనారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అథితిగ డాక్టర్ ఎక్తా సింగాల్ (Physiotherapist) గారు హజరైనారు. అంభిక యోగ కుటీర్ యొక్క యోగ గురువులు లమ్‌తురే గారు హాజరైన సాధకులకు వెన్ను నొప్పి గురించి ప్రోజేక్టర్‌తో పిపిటి ద్వార చూపించుచు మనకు వెన్ను నొప్పి ఎలా వస్తది దాని గురించి వివరిస్తు అట్టి వెన్ను నొప్పిని ఎలా నివారించలో తెలుపుతు ఏ యోగ ఆసానాలు వేస్తె బాగుంటుంది అని చాలా వివరంగ వివరించినారు. అలాగే ఈ కార్యక్రమానికి అంభిక యోగ కుటీర్ యొక్క యోగ గురువులు ఎక్‌నాథ్ సారంగి, డి.కె. లమ్‌తురే, శ్రీమతి సోనల్ కాలే, వేణుగోపాల్, జితెన్ పాలావ్, కేధారి గాలాండే గారు మరియు ఇతర యోగ గురువులు పాల్గొన్నారు. యోగ ద్వార జ్ఞాపకశక్తి, అజీర్ణ నివారణ మనశ్శాంతి లభించునని సాధకులు తెలిపినారు. సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడతు ఇట్టి యోగ ద్వార మనలో ఉన్న చాల వరకు వ్యాధులనుండి విముక్తి పొంద గలుగుతాము అలాగే ఇట్టి యోగ మన భారత దేశంలోనే కాక ప్రపంచములో కూడ ప్రఖ్యాతి కలిగినదని తెల్పినారు.

ముంబయి లాంటి వాతావరణ కాలుష్యము మరియు వేదనతో కూడిన జీవితానికి వేధనావిముక్తి మరియు వ్యాధిముక్తి శరీరాన్ని తయారు చేయుటకు మరియు దమ్ము, అసిడిటి (Acidity), హై-లో బ్లడ్ ప్రెసర్, నడిమునొప్పి, వెన్ను పూసలో నొప్పి (Spondilises), థైరాయిడ్ (Thyroid), మధుమేహము (Diabetes), సర్ది-దగ్గు, పార్షపునొప్పి (Mygrance), కొలస్ట్రాల్, శ్వాసకోశకు సంభందించిన వ్యాధి, ఎలర్జి, కీళ్ళ నొప్పులు, డిప్రెషన్ మరియు కడుపునొప్పి మొదలగు వ్యాధులనుండి విముక్తి పొందుటకు యోగ ఎంతో అవసరమని ప్రతి వ్యక్తి రోజు యోగ అభ్యాసము చేయాలని యోగ గురువులు వచ్చిన వారికి తెలియజేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు మాట్లాడుతు మన సంఘములో ప్రతి ఆదివారము ఉదయం 7.30 గంటల నుండి 9.30 గంటల వరకు ఉచితముగా యోగ శిభిరములు అంభిక యోగ కుటీర్ వారు నేర్పుచున్నారు కాబట్టి సభ్యులు అందరు ఇట్టి

అవకాశాన్ని వినియోగించు కోవలెనని అన్నారు.

ఇట్టి శిభిరానికి సంఘ మేనేజింగ్ ట్రస్టీ ఆనబత్తుల ప్రమోద్ మరియు సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు, ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్, కమిటి సభ్యులు దోమల్ శంకర్, మాజి పధాధికారులు మరియు సంఘ సభ్యులు హాజరైనారు

హాజరైన యోగ గురువులను పుష్పగుచ్ఛములతో సన్మానించెనైనది. ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ ఈ శిభిరానికి హాజరైన సభ్యులకు యోగ గురువులకు మరియు యోగ శిభిరానికి హాజరైన వారందరికి ధన్యవాదములు తెల్పినారు.

## తేది 04 & 05.01.2025, శని & ఆదివారము మహిళల ముగ్గుల పోటీలు మరియు ఆటల పోటీలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ మహిళా మండలి అధ్వర్యములో తేది 04.01.2025 శనివారము రోజున ముగ్గులపోటీలు మరియు 05.01.2025 ఆదివారము రోజున ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములు సంఘ మహిళా కార్యదర్శి శ్రీమతి చెరిపేల్లి పరమేశ్వరి మరియు కోశాధికారి శ్రీమతి పేర్ల గీతాంజలి గారిచే ప్రారంభించనైనది. ఇట్టి ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మరియు న్యాయనిర్ణేతగ శ్రీమతి రితిక దేశ్‌ముఖ్ గారు హాజరైనారు. ఇట్టి కార్యక్రమములలో అధిక సంఖ్యలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు. తెలుగింటి ఆడపడుచులు ఎంతో అందమైన ముగ్గులు వేసినారు. అలాగే ఆటల పోటీలలో కూడ అధిక సంఖ్యలో మహిళలు మరియు బాలికలు పాల్గొన్నారు. హాజరైన వారిచే వివిధ అటల పోటీలు నిర్వహించనైనది. ఇట్టి ముగ్గుల పోటీలో మరియు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు సంక్రాంతి 14.01.2025 రోజున ఇవ్వబడునని సంఘ ప్రదాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖరు గారు తెలిపినారు.

ఇట్టి కార్యక్రమమునకు సంఘ మహిళా మండలి ఉపాధ్యక్షురాలు జిల్ల శారధ, కార్యదర్శురాలు చెరిపెల్లి పరమేశ్వరి, సహా కార్యదర్శిరాలు బిట్ల సోని, కోశాధికారి పేర్ల గీతాంజలి, ఉప కోశాధికారి ఏలే తేజశ్రీ సభ్యురాళ్ళు అడ్డగట్ల ఐశ్వర్య, చెడుదూపు పద్మ, దొంత ప్రభావతి, ఇడం పద్మ, కైరంకొండ లక్ష్మి, కండ్లపేల్లి కవిత, కస్తూరి సావిత్ర, మహేశ్వరం సాక్షి, పగుడాల రోహిణి మరియు ధర్మకర్తల మండలి చైర్మెన్ కోడి చంద్రమౌళి, ట్రస్టీ తిరందాసు సత్యనారాయణ మరియు కార్యవర్గం అధ్యక్షులు గంజి సీతారాములు, ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్, దోర్నాల మురళీధర్, పుట్ట గణేష్ మరియు మాజి పదాధికారులు మరియు సభ్యులు తదితరులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమములకు సహకరించిన వారందరికి ధన్యవాధములు తెలుపుతు కృతజ్ఞతాభి వందన సమర్పణతో ముగిసినది...

## తేది 12.01.2025, ఆదివారము క్యాన్సర్ స్క్రీనింగ్ టేస్ట్ ఫర్ లేడిస్ మెడికల్ క్యాంపు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ మరియు క్యాన్సర్ కేర్ రిసర్చ్ సెంటర్ మరియు శ్రీగాధి ఫాండేషన్ వారి సంయుక్తముగా తేది 12.01.2025, ఆదివారము రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రము 4 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టేస్ట్ ఫర్ లేడిస్ క్యాంపును నిర్వహించనైనది. ఇట్టి క్యాంపులో సుమారు 55 మంది మహిళలు పాల్గొని ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపు యొక్కలాభాన్ని పొందినారు.

ఇట్టి క్యాంపులో బ్రెష్ట్ మరియు సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టేస్టె (Breast & Cervical Cancer Screening Test (Mamography & PAP Smear Test) లను నిర్వహించ బడినది. శ్రీగాధి ఫాండేషన్ అధ్యక్షులు మాట్లాడుతు ఇప్పటి పరిస్థితిలో ముందు జాగ్రత్త కొరకై ఇట్టి టెస్ట్‌లు చాల అవసరమని తెలుపుతు ఇట్టి క్యాంపు నిర్వహించడానికి సహకరించిన పద్మశాలి యువక సంఘం కార్యవర్గానికి ధన్యవాదములు తెలిపినారు.

సంఘ ప్రధాన కార్యధర్శ మహేశ్వరం చంద్రశేఖర్ గారు మాట్లాడు హాజరైన మహిళలకు డాక్టర్లు చాలా మంచిగ టెస్ట్‌లు నిర్వహించి వారికి తగిన సలహాలు ఇచ్చినందుకు మరియు మన సంఘంలో ఇట్టి మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు అందరి డాక్టర్ల ధన్యవాదములు తెలిపినారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమములకు సహకరించిన వారందరికి ధన్యవాధములు తెలుపుతు కృతజ్ఞతాభి వందన సమర్పణతో ముగిసినది...

## తేది 14.01.2025, మంగళవారము మహిళా సమ్మేళణ - పసుపు కుంకుమ కార్యక్రమము

పద్మశాలి యువక సంఘం, నాయిగావ్ మహిళ మండలి ద్వార సంక్రాంతి పండుగ సందర్భమున తేది 14.01.2025 మంగళవారము రోజున సాయంత్రం 5.30 గంటలనుండి మహిళా పసుపు కుంకుమ మరియు సాంస్కృతిక కార్యక్రమములు సంఘ భవనములో ఘనంగా జరుపనైనది. ఇందులో ముఖ్య అతిథిగ శ్రీమతి ఇంజపూరి స్నేహ శ్రీధర్ B.Com, Working with WNS Global Services As Team Leader గారు, శ్రీమతి ఊర్మిళా ఉల్లాస్ పాంచాల్ Corporator గారు హాజరైనారు. ఇట్టి కార్యక్రమానికి సుమారుగ 800 మహిళలు మరియు 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. తేది 4.01.2025 మరియు 5.01.2025 రోజున జరిగిన ముగ్గులు మరియు ఇతర ఆటలపోటీలలో గెలిచిన మహిళలకు, బాలికలకు బహుమతుల వితరణ జరిగినది. ముఖ్య అతిథి ఇంజపూరి స్నేహ శ్రీధర్ గారు మాట్లాడుతూ 'ఈ రోజు మన పల్లెలో సంక్రాంతి జరుపుకుంటున్నట్లు అనుభూతి పొందినాను మరియు అదేవిధముగా ఈ రోజు మహిళలు మరియు బాలబాలికలు చేసిన నృత్య ప్రదర్శన అద్భుతముగా ఉన్నది అని ప్రశంచినారు. మహిళలు అన్ని రంగములలో ముందుకు రావలెనని స్ఫూర్తినిచ్చినారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి ఊర్మిల ఉల్లాస్ పాంచాల్ మాట్లాడుతూ "నేను ఇప్పటి వరకు ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు బాలబాలికలు సంక్రాంతి సంభరాల్లో పాల్గొనటము చూడలేదు. ఇంత మంది మహిళలు,బాల బాలికలను చూసి చాలా ఆనందంగా ఉన్నదని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమమునకు నన్ను అహ్వానించినందుకు నేను చాలా అదృష్టముగా భావించుచున్నాను అని వ్యక్తపరిచారు.

ఈ సందర్భంలో వివిధ నృత్య గాన మొదలగు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు సంక్రాంతి మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత గురించి మరియు భావి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు మహిళ మండలి చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించుతు అన్ని రంగాలలో మహిళలు ముందుకు వచ్చి మన సంఘ కార్యక్రమములలో ముఖ్య అథితులుగా రావాలని కోరినారు.

ఇట్టి కార్యక్రమములో పాల్గొన్న మహిళలందరికి మహిళ మండళివారు పసుపు కుంకుమతో పాటు చిన్న కానుకలు ఇచ్చి కార్యక్రమము విజయవంతముగా జరిపినారు. ఇట్టి కార్యక్రమమునకు సంఘ మహిళా మండళి ఉపాధ్యక్షురాలు జిల్ల శారధ, కార్యదర్శురాలు చెరిపెల్లి పరమేశ్వరి, సహా కార్యదర్శిరాలు బిట్ల సోని, కోశాధికారి పేర్ల గీతాంజలి, సహ కోశాధికారి ఏలే తేజశ్రీ, సభ్యురాళ్ళు అడ్డగట్ల ఐశ్వర్య, చెడుదూపు పద్మ, చెన్న శిరిష, దొంత ప్రభావతి, ఇడం పద్మ, గుజ్జరి జానవి, కైరంకొండ లక్ష్మి, కండ్లపెల్లి కవిత, కస్తూరి సావిత్ర, మహేశ్వరం సాక్షి, మంచె సవిత, పగుడాల రోహిణి, సందు లత, సీత రేఖ మరియు మాజి పదాధికారులు తదితరులు హాజరైనారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు హాజరైనారు.

మహిళా మండళి కార్యధర్శురాలు చెరిపెల్లి పరమేశ్వరి మాట్లాడుతు ఈ రోజు జరిగిన ఇట్టి కార్యక్రమమునకు తెలుగు మహిళలు, బాలబాలికలు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపినారు. అలాగే ఇట్టి కార్యక్రమమునకు సహకరించిన వారందరికి ధన్యవాధములు తెలుపుతు ఈ కార్యక్రమము కనుల విందుగా జరిగిందని వచ్చిన వారికి ధన్యవాధములు తెలుపుతు కృతజ్ఞతాభి వందన సమర్పణతో కార్యక్రమమును ముగించనైనది...

## తేది 18.01.2025, శనివారము పివైఎస్ స్కూలు పిల్లల ఫాన్సి డ్రెస్ (FANCY DRESS) పోటీలు

తేది 18.01.2025 శనివారం సాయంత్రము 5.30 గంటలకు "పద్మశాలి యువక సంఘం ప్రీ ప్రైమరి పాఠశాల" ఆధ్వర్యమున విద్యార్థి విద్యార్థినిలకు ఫాన్సి డ్రెస్ పోటీలు నిర్వహించ బడినది. ఈ కార్యక్రమము సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్, విధ్యా సమితి చైర్మెన్ పుట్ట గణేష్, కార్యవర్గ సభ్యులు మరియు వచ్చిన న్యాయనిర్ణేతల ఆధ్వర్యమున దీప ప్రజ్వలనతో ప్రారంభించనైనది. ఇందులో సుమారు 100 మంది పిల్లలు రక రకాల వేషధారణతో పాల్గొని వారి పరిచయలాను తెలిపినారు. చిన్నారి పిల్లలు వివిధ వేషభూషణలో పాల్గొని వచ్చిన అహ్వానితులను మైమరపించినారు. ఈ కార్యక్రమమునకు న్యాయనిర్ణేతగ శ్రీ బిట్లింగ్ రాజేంద్ర, క్యాలిగ్రాఫర్ (World Record) గ్రహిత గారు హాజరైనారు అలాగే ఇట్టి పోటీలకు న్యాయనిర్ణేతగ వ్యవహరించారు. శ్రీ బిట్లింగ్ రాజేంద్ర గారు మాట్లాడుతు ఇట్టి పోటీలలో పాల్గొన్న ప్రతి విధ్యార్థి తమ ప్రతిభను ప్రధర్శించారు ఇంత చిన్న పిల్లలను ఇలాంటి వేషభూషణలో చూస్తుంటే చాలా ముచ్చటగ ఉన్నది మరియు పద్మశాలి యువక సంఘం వారు ఇట్టి స్కూలు నడుపుచున్నందుకు మరియు ఇటువంటి కార్యాక్రమములు నిర్వహించు చున్నందుకు సంఘ కార్యావర్గానికి అభినంద నలు తెలిపినారు. ఇందులో ప్రతి గ్రూపు ఆధారంగ మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు సుచిస్తూ మొత్తము 18 బహుమతులు సూచించ బడినది. అలాగే బెస్ట్ అవుటఫ్‌ది వేస్ట్‌లో పాల్గొన్న వారికి కూడ న్యాయనిర్ణేయ తగా వ్యవహరించి వాటిలో గెలిచినవారిని కూడ సూచించినారు. ఇట్టి పోటీలలో గెలిచిన వారికి బహుమతులు స్కూల్ వార్షికోత్సవము రోజున ఇవ్వబడునని సంఘ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు తెలిపినారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు అలాగే స్కూలు టీచర్లు, ఆయాలు పాల్గొని విజయవంతం చేసినారు. అలాగే సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు సంఘం ద్వార జరగబోవు కార్యక్రమముల గురించి వివరించారు ఆలాగే స్కూలు టీచర్లకు, ఆయాలకు ఇట్టి కార్యక్రమమును విజయవంతంగ నిర్వహించినందుకు అభినందిస్తూ అలాగే వచ్చిన అప్వనితులకు మరియు పాఠశాల పిల్లల తల్లితండ్రులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలుపుతు ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినందుకు అందిరికి ధన్యవాదములు తెలిపినారు.

## తేది 26.01.2025, ఆదివారము రోజున దణతంత్ర దినోత్సవ వేడుకలు

తేది 26.01.2025 ఆదివారం రోజున ఉదయం 9.30 గంటలకు పద్మశాలి యువక సంఘం, నాయిగావ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుక వైభవముగ జరిగినది. సంఘ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆనబత్తుల ప్రమోద్ గారి శుభ హస్తములచే జాతీయ ధ్యజారోహణ జరిగినది. ఇందులో బాల బాలికలు పెద్దలు పాల్గొని జాతీయ గీతమును ఆలపించినారు. అలాగే సంఘ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆనబత్తుల ప్రమోద్ గారు గణతంత్ర్య దినోత్సవము గురించి వివరించినారు సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు ఈ కార్యక్రమమునకు వచ్చిన బాలబాలికలు, తల్లిదండ్రులకు, సంఘ సభ్యులకు గణతంత్ర్య దినోత్సవము మరియు స్వాతంత్ర దినోత్సవము గురించి తెలుపుతు వీటి మధ్యఉన్న భేదములను తెలిపినారు. అలాగే విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు మరియు సభ్యులందరికి రాబోవు కార్యక్రమము అనగా శ్రీ మార్కండేయ మహాముని జయంతి వేడుకల గురించి తెలుపుతు అందరు ఆరోజున శ్రీ మార్కండేయ మహాముని వేడుకలలో పాల్గొన వలసినదిగ తెలుపినారు. అలాగే పద్మశాలి యువక సంఘం ప్రీ ప్రైమరి స్కూలు పిల్లల ఆటల పోటీలలో విజేతలయిన వారు సుమారు 60 మంది పిల్లలకు బహుమతులు ఇవ్వడము జరిగినది అలాగే డిసెంబరు నెలలో నిర్వహించిన చెస్, క్యారమ్ మరియు ఇతర ఆటల పోటిలలో విజేతలు అయినవారికి మరియు పద్మశాలి సెంచరి కప్ 2023 కామటిపుర వారు నిర్వహించిన క్రికెట్ జట్టులో పాల్గొని రన్నరఫ్‌గా పద్మశాలి యువక సంఘం టీమ్ గెలుపొందినది. ఇట్టి టీమ్‌లో పాల్గొన్న వారికి మెమోంటో మరియు కానుకలను ఇచ్చి సన్మానించనైనది. అలాగే ఇట్టి గణతంత్ర్య దినోత్సవములో పాల్గొన్న స్థానిక బాలబాలికలకు కానుకలు ఇవ్వనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి

పదాధికారులు, కార్యవర్గ సభ్యులు  అలాగే బాల బాలికలు అదిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వారందరికి ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

## తేది 01.02.2025, శనివారము రోజున శ్రీ మార్కండేయ మహాముని జన్మదిన వేడుకలు

పద్మశాలి యువక సంఘం నాయిగాం, ముంబాయి ద్వార శ్రీ శివభక్త మార్కేండేయ మహాముని జన్మదినోత్సవ వేడుకలు తేది 01.02.2025 శనివారము రోజున ఘనంగా జరుపుకున్నాము. ఉదయం 8.00 గంటలకు మంగళ వాయిద్యముతో పద్మశాలి జ్ఞాతి ధ్వజారోహణము సంఘ అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు గారి శుభహస్తములచే గావించబడెను. ఆ తర్వాత గణపతి పూజ, నవగ్రహ పూజ మరియు అష్టదిక్పాలక పూజ లింగాభిషేకము శతనామ పూజ మరియు హెూమమను గావించనైనది. ఇట్టి పూజకు అధ్యక్షులు గంజి సీతారాములు, రమ్య దంపతుల మరియు గాజుల అమిత్ గణేష్, తేజశ్రీ దంపతులచే పూజ కార్యక్రమము జరుపనైనది. ఈ కార్యక్రమమునకు సభ్యులు స్త్రీలు పురుషులు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొనిరి. ఆతర్వాత ఉదయం 11.0 గంటలకు పద్మశాలి కులవృత్తికి చెందిన చేనేత మొగ్గం మరియు కులదేవుడు మార్కేండయ మహాముని మూర్తితో ఘనంగ ఊరేగింపు జరుపనైనది. ఈ ఊరేగింపును బాజా బజంత్రీలతో మహిళలు నృత్యములు చేయుచు మరియు తలపై కళశములు ఎత్తుకొని దాదర్ నయిగాం నుండి బోయివాడ, వడాల నుండి సంఘం వరకు రథం పై ఊరేగింపు చేయుచు చేనేత మొగ్గంపై వస్త్రము నేయుచు ఊరేగింపు సాగించ బడినది.

రాత్రి 7.00 గంటల నుండి రాత్రి 11.30 గంటల వరకు అన్నసంతార్పణ జరపునైనది. ఇట్టి అన్నసంతార్పణకు మన సంఘ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హాజరై తీర్థప్రసాదములు మరియు అన్న సంతార్పణ గ్రహించి శ్రీ మార్కేండేయ మహాముని ఆశీస్సులు పొందిరి. ఈ కార్యక్రమమునకు స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీ కాళిదాస్ కోలంబ్కర్ గారు, స్థానిక నగర సేవకురాలు ఊర్మిల ఉల్లాస్ పాంచాల్ గారు, మాజీ నగర సేవకులు శ్రీ సునిల్ మోరే గారు హాజరైనారు అలాగే స్థానిక మరియు ఇతర సంఘ పెద్దలు, సంఘ సభ్యులు మొదలగు వారు హాజరై మార్కేండేయ మహాముని ఆశీస్సులు పొందిరి మరియు వీరిని అధ్యక్షులు మరియు మేనెజింగ్ ట్రస్టీ గారిచే పుష్పగుచ్ఛలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమములో అన్నదాన దాతలకు కానుకలతో సత్కరించనైనది. వీరందరికి అధ్యక్షులు గంజి  సీతారాములు గారు ధన్యవాదములు తెలిపిరి.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు అలాగే బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. కార్యక్రమానికి హాజరైన వారందరికి  ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వారందరికి ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

## తేది 22.02.2025, శనివారము రోజున పివైఎస్ ప్రి-ప్రైమరి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

పద్మశాలి యువక సంఘం (రిజి.), నాయిగాం, దాదర్ ఆధ్వర్యమలో నడుపబడు ప్రి-ప్రైమరి పాఠశాల వార్షికోత్సవ దినము తేది 22.02.2025 శనివారము రోజన సాయంత్రము 5.30 గంటల నుండి సంఘ భవణములో ప్రి-ప్రైమరి పాఠశాల వార్షికోత్సవ సంబరాలు ఘనముగా జరిగినవి. స్కూలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి అందరిని ఆనంద పరిచిరి. ఇట్టి కార్యక్రమమునకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయినారు. సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు సంఘం స్కూలు ద్వార నిర్వహింబడుతున్న కార్యకలాపాల గురించి తెలుపుతు Nursery, Jr. Kg., Sr. Kg. తో పాటు Play Group ప్రారంభించినాము అని సభికులకు తెలిపినారు. ఇట్టి వార్షికోత్సవమునకు ముఖ్య అతిథిగా DR. NAINA SURYAKANT LOKHANDE, Teacher - D.S. High School, Sion, Mumbai గారు మరియు గౌరవ అతిథిగా SMT. ANUMALLA SUJATHA SUBHASH, Teacher - St Paul's Convent High School,

Dadar (E), Mumbai గారు హాజరైనారు. ముఖ్య అతిథి డా॥ నయిన సుర్యాకాంత్ లోఖండే గారు మాట్లాడుతు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన చాలా బాగున్నది వీరి భవిష్యత్తు కూడ అదేవిధముగ ఉండాలని కోరుకుంటున్నాని మరియు పిల్లలను ఏ విధముగా చూసుకోవాలి వారిని ఎల పెంచాలి అని పిల్లల తల్లితండ్రులకు తెలిపారు. గౌరవ అతిథి శ్రీమతి అనుమల్ల సుజాత సుభాష్ గారు మాట్లాడుతు ప్రస్తుతము నడుస్తున్న పాఠశాల మొదలై 30 సంవత్సరములు కావస్తున్నది, ఇంత చిన్న పిల్లలకు బోధిస్తున్న టీచర్లకు అభినందనలు తెలిపినారు అలాగే ఈ సంఘం మరియు స్కూలు దినాదినాభివృద్ధి చెందుతు ఇలాంటి కార్యక్రమములు ఎన్నో జరుపుచున్నందున అభినందించారు.

ఈ కార్యక్రమములో స్కూల్ ఆటల పోటీలలో, ఫ్యాన్సి డ్రేస్, చిత్రలేఖనము, బెస్ట్ స్టూడెండ్ ఆఫ్ ఇయర్ గా ఎన్నికైన విధ్యార్థులకు బహుమతులు ముఖ్య అతిథి ద్వార ఇవ్వడం జరిగినది, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారి ద్వార స్కూలు వార్షిక రిపోర్టు, స్కూలు మరియు సంఘ చరిత్ర చదివి వినిపించడం జరిగినది మరియు అతిథులను సత్కారించనైనది అలాగే స్కూలు టీచర్స్ మరియు ఆయాలను మరియు సంఘ ఉద్యోగులను కానుకలు మరియు పుష్పగుచ్చంతో సన్మానించనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినందుకు పాఠశాల సిబ్బందికి మరియు ప్రత్యేక్షంగా పరోక్షంగా సహాయం చేసిన వారందరికి ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు ధన్యవాధములు తేలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

## తేది 26.02.2025, బుధవారము రోజున మహా శివరాత్రి పూజ కార్యక్రమము

పద్మశాలి యువక సంఘం, నాయిగవ్‌లో తేది 26.02.2025 బుధవారము రోజున ఉదయం 10.30 గంటలకు సంఘ భవణములో "మహా శివరాత్రి" పురస్కరించుకొని పరమశివుని పూజ కార్యక్రమము నిర్వహించనైనది. ఇట్టి పూజా కార్యక్రమమును అధ్యక్షులు గంజి సీతారాములు, సంఘ చైర్మెన్ కోడి చంద్రమౌలి, మెనేజింగ్ ట్రస్టీ ఆనబత్తుల ప్రమోద్, మరియు సంఘ కోశాధికారి దోర్నాల బాలారాజు గారిచే పూజారి పగిడిమర్రి రాములుగారు శివర్చాన, లింగాష్టకము, లింగాభిషేకం, మంగళహారతి పూజ కార్యక్రమము నిర్వహించనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాదికారులు, కార్యవర్గ సభ్యులు మరియు తెలుగువారు పాల్గొని పరమ శివుని దర్శించుకొని తీర్థ ప్రసాదము తీసుకోని ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినారు. సంఘ అధ్యక్షులు వచ్చిన వారికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపుతు హాజరైనవారందరికి ధన్యావాదములు తెలిపినారు.

## తేది 30.03.2025, ఆదివారము రోజున ఉగాది వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ ఆధ్వర్యములో తేది 30.03.2025 ఆదివారము రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఉదయం 10.00 గంటలకు శ్రీ రాముని పూజ మరియు పంచాంగ పఠనం గావించనైనది. ఆలాగే ఇట్టి పూజ అధ్యక్షులు గంజి సితారాములు, సంఘ చైర్మెన్ ఆనబత్తుల ప్రమోద్, మేనేజింగ్ ట్రస్టీ పొన్న శ్రీనివాసులు, ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ మరియు కోశాధికారి దోర్నాల బాలారాజు గారిచే ఘనంగా నిర్వహించనైనది. అధ్యక్షులు గంజి సీతారాములు గారు వచ్చిన వారందరికి మన తెలుగు సంప్రాదాయ ఉగాది మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. మన సంఘములో జరుగబోవు కార్యక్రములు అనగ 17.04.2025 గురువారము రోజున జరిగే సంఘస్థాపన దినోత్సవమునుకు ఇలాగే అందరు రావాలని కోరినారు. అలాగే ఇట్టి కార్యక్రమమునకు వచ్చిన సభ్యులకు జ్ఞాతి బాంధవులకు పచ్చడితో పాటు ఆల్పాబారము సిరా ప్రసాదము వితరణ చేయనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు. ఇట్టి కార్యక్రమమునకు

వచ్చిన వారందరికి  ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వచ్చినవారందరికి ధన్యవాదములు అలాగే ఉగాది తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తేలుపుతు కార్యక్రమమును ముగించనైనది.

## తేది 06.04.2025, ఆదివారము రోజున రక్తదాన మరియు కంటి పరీక్షల శిభిరము

పద్మశాలి యువక సంఘం నాయిగాం, ముంబాయి, ఆశాయూన్ చారిటేబుల్ ట్రస్ట్ మరియు తరున్ మిత్ర మండళి వారి సంయుక్త ఆధ్వర్యంలో "రక్తధాన శిభిరము" తేది 06.04.2025, ఆదివారము రోజున ఉదయం 9.30 గం॥ ల నుండి మ॥ 2.00 గంటలవరకు జరుపనైనది. ఇట్టి రక్తధాన శిబిరానికి హాజరైన సుశ్రుశా హాస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్స్ మరియు సంఘ కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తల సభ్యులచే శ్రీ మార్కండేయ పూజ నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ఉదయం 9.45 ని॥ లకు ప్రారంబించనైనది. ఇట్టి రక్తదాన శిభిరంలో తెలుగు వారితో సహ స్థానిక నివాసులు సుమారు 60 మంది పాల్గొన్నారు. 40 మంది అర్హులైన వారు రక్తదానం చేసినారు.రక్తదానం చేసిన ధాతలకు ప్రశంసలుగా ఆశాయూన్ చారిటేబుల్ ట్రస్ట్  ద్వారా సర్టిఫికేట్ మరియు కానుక బహుకరించనైనది.

అలాగే ఇన్‌సైట్ క్లినిక్ (ASG కంటి అసుపత్రి యునిట్) వారి సంయుక్త ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించనైనది. ఇట్టి శిభిరంలో సుమారు 80 మంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమమునకు శ్రీ కాళిదాస్ కోలంబకర్, ఎం.ఎల్.ఎ. గారు ముఖ్య అతిథిగ వచ్చి రక్తదానం మరియు కంటి పరీక్ష శిబిరములలో పాల్గొన్నవారికి ప్రోత్సహించి కృతజ్ఞతలు తెలుపుతు పద్మశాలి యువక సంఘం చేస్తున్న ఇట్టి శిభిరములు నిర్వహించినందుకు అభినందనలు తెలియ చేసారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమములకు వచ్చిన పెద్దలకు, సంఘ సభ్యులకు రక్తదాన ధాతలకు అధ్యక్షులు గంజి సీతారాములు గారు ధన్యవాదములు తెలిపినారు. ప్రదాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వందన సమర్పణ గావించినారు

## తేది 12.04.2025, ముంబాయి ప్రాంతీయ పద్మశాలి సంఘం వారి మహిళ దినోత్సవ వేడుకలు

మహిళ దినోత్సవం సందర్భంగా ముంబాయి ప్రాంతీయ పద్మశాలి సంఘం వారు తేది 12.04.2025 రోజున రాష్ట్రీయ మిల్ మజ్‌దూర్ సంఘ్ హాలులో మహిళల కొరకై సాంస్కృతిక కార్యక్రమము నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమమునకు గాను ప్రతి తెలుగు సంఘం వారికి ఒక పండుగపై కార్యక్రమము చేయాలని తెలిపినారు, అందులో మన పద్మశాలి యువక సంఘానికి "2000 సం॥ నుండి 2025 సం॥ వరకు మహీళలలో వచ్చిన మార్పులు" పై నృత్య నాటిక చేయాలని తెలిపినారు. మన సంఘ మహిళా మండలి వారు మరియు స్థానిక మహిళలు అందురు కలసి ఇట్టి కార్యక్రమమును దిగ్విజయముగా ప్రదర్శన చేయనైనది.  అట్టి సాంస్కృతిక కార్యక్రమములో మన సంఘమునకు వరసగ రెండవ సంవత్సరమూ కూడ ఉత్తమ ప్రదర్శనగా మొదటి బహుమతి పొందనైనది. ఇట్టి కార్యక్రమములో పాల్గొన్నవారు చెరిపెల్లి పరమేశ్వరి, పేర్ల గీతాంజలి, జిల్ల శారధ, చెడుదూపు పద్మ, అడ్డగట్ల ఐశ్వర్య, మహేశ్వరం సాక్షి, ఇడం పద్మ, గుజ్జరి జాహ్నవి, కండ్లపెల్లి కవిత, సీతా రేఖ, ముశం లక్ష్మి, శ్రీపతి సులోచన, గంజి రమ్య, మహేశ్వరం నిర్మల, మహేశ్వరం సురేఖ, ఆనబత్తుల విమల, సంగిశెట్టి పుష్పలత, సంగిశెట్టి కీర్తిక, దొర్నాల కవిత, దుస్స కవిత, పున్న చంద్రకళ, దొర్నాల సంధ్య, బిట్ల మంజుల, బోగ నాగశ్రీ, బోడ సరిత, గుండ్లపెల్లి జయ, కస్తూరి సంధ్య, కండ్లపెల్లి దీపిక, సీతా రేశ్మి, సంగిశెట్టి సౌమ్య  ఇట్టి కార్యక్రమానికి కొరియోగ్రాఫర్‌గా శ్రీ కాకెర కిషోర్ గారు మరియు నిఖిత సురమ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేసినందుకు వారికే కాదు మనకు కూడ ఇది గర్వకారణము కావున వారందరికి ధర్మకర్తలు మరియు కార్యవర్గ సభ్యులు మహిళ మండళి వారికి ధన్యావాదములు తెలిపినారు.

## తేది 17.04.2025, గురువారము రోజన 88వ సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం దాదర్ వారి అధ్వర్యంలో 88వ సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు తేది 17.04.2025, గురువారము రోజున సా॥ 6.30 గంటలకు సంఘ హాలులో జరుపబడినది. సంఘ పదాధికా

రులతో దీపప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభిచనైనది. అలాగే ఇట్టి కార్యక్రమములో శ్రీ వేముల ప్రవీన్ గారి రాఘాస్ మ్యూజికల్ ఆర్కేష్ట్రా బృందం వారిచే సంగీత కార్యక్రమము నిర్వహించనైనది. సంగీత కార్యక్రమ ములో భక్తి మరియు పాత మనోరంజకరమైన పాటలు మరియు కొత్త పాటలు పాడి వచ్చిన వారిని ఆనంద పరిచినారు

ఇట్టి కార్యక్రమమునకు మాజి కార్పోరేటర్ శ్రీ సునిల్ మోరే గారు మరియు శ్రీమతి ఊర్మిళ పంచాల్ గారు హాజరైనారు. శ్రీ సునిల్ మోరే గారు మాట్లాడుతు తనకు పద్మశాలీలతో చాల అనుభంధము ఉన్నది వారు నిర్వహించే ప్రతి కార్యక్రమమునకు నేను హాజరౌతాను వారు నిర్వహించే ప్రతి కార్యక్రమము చాలా బాగుంటుంది, అలాగే ఈ సారి వారు ప్రస్తుత సంఘ భవనమును పున నిర్వహించాలని పూనుకున్నారు ఇది చాలా ఆనందకరమైన విషయము దీని గురించి వారిని ఒక రోజున మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎక్‌నాథ్ శిందే గారితో కలిపిస్తాను మరియు వారితో మాట్లాడి ఇట్టి భవణ నిర్మాణమునకు ఎటువంటి సహాయము కావాలన్న నేను మీకు సహాయ పడుతానని హామి ఇచ్చారు.

అలాగే శ్రీమతి ఊర్మిళ పాంచాల్ గారు మాట్లాడుతు పద్మశాలి యువక సంఘం మరియు స్థానిక తెలుగు ప్రజలంటే నాకు చాలా అభిమానము, అందరు నాతో ఆత్మియతగ ఉంటారు మరియు వారు నిర్వహించే ప్రతి కార్యక్రమమునకు నన్ను ఆహ్వానిస్తారు వారికి ధన్యవాదములు మరియు వారు సంకల్పించిన ఇట్టి భవణ పున నిర్మాణమునకు తనతో ఎటువంటి సహాయము కావలన్న నేను ముందుంటాను అని తెలిపినారు.

సంఘ అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు తేది 12.04.2025 శనివారము రోజున రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘ్ హాలులో ముంబాయి ప్రంతీయ పద్మశాలి సంఘం వారు నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవములో పద్మశాలి యువక సంఘం మహిళ మండళి వారు ప్రదర్శించిన నృత్య నాటికకు మొదటి బహుమతి వచ్చినందుకు వారందరిని అభినందనలు తెలిపినారు మరియు నృత్య నాటికలో పాల్గొన్న మహిళలందరికి పుష్పగుచ్చతో, కానుక ఇచ్చి వారందరిను సన్మానించనైనది. అలాగే విచ్చేసిన ప్రముఖులను, అనుబంధ సంఘముల పధాధికారులను శాలువ పుష్పగుచ్చతో సన్మానించనైనది.

ట్రస్టీ సభ్యులు తిరందాసు సత్యనారాయణ గారు పద్మశాలి సంఘం చరిత్ర తెలుపుతు ఆనాటి పెద్దలు ఎన్ని కష్టాలను ఓర్చుకోని మన సంఘాన్ని నిలబెట్టినారు. ఒక్కొక్కపైస జమ చేసి ఈ సంఘాన్ని ఎలా ముందుకు తీసుకువచ్చినారు వివరంగ తెలుపుతు ప్రస్తుతము మన సంఘం పాతగైనది మరియు ఇలాంటి పరిస్థితిలో మనకు ఎక్కువ బుకింగ్‌లు రావడం లేదు అందుకని ఇట్టి సంఘ భవణాన్ని పుణర్ నిర్మించాలని సంకల్పించినాము దానికి మన వారు తోచినంత సహాయ సహకారాలు అందించాలని వచ్చిన వారిని కోరినారు. వచ్చిన వారందరికి భవణ పునర్ నిర్మాణ యొక్క ఆర్కిటెక్షర్ ద్వార ప్రతిపాదించిన టెంపరరి లేఅవుట్‌ను పిపిటి ద్వార తెరపై చూపించ బడినది.

సంఘ ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు స్థాపన దినోత్సము అభినందనలు తెలుపుతు నేటి యువకులు పనుల ఒత్తిడి వలన ముందుకు రావటం లేదు, కాని యువకులు ముందుకు రావాలి, ఇప్పుడు ఉన్నవారు మాజీ వారి సహకారముతో భవన పునర్ నిర్మాణమునకు సహాయ పడాలని ఆలాగే భవణ నిర్మాణము గురించి తోడ్పడాలని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు మరియు మహిళ మండళితో పాటు మాజి పదాధికారులు మరియు సంఘ సభ్యులు హాజరయినారు.

ఈట్టి కార్యక్రమమునకు ప్రత్యక్షముగ, పరోక్షముగా సలహా సహకారములు అందచేసిన మరియు హజరైన సభ్యులందరికి సంఘ ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు మరియు సభ్యులందరికి  ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

**తేది 08.06.2025, ఆదివారము రోజున ఉచిత వైద్య పరీక్ష శిభిరము.**

పద్మశాలి యువక సంఘం నాయిగాం, ముంబాయి, మరియు క్రిటికేర్ అసియ మల్టిస్పేషలిటి హస్పిటల్ అండ్ రిసర్చ్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "ఉచిత ఆరోగ్య పరీక్ష శిభిరము" తేది 08.06.2025, ఆదివారము

రోజున ఉదయం 9.00 గం॥ ల నుండి మ॥ 2.30 గంటలవరకు జరుపనైనది. ఇట్టి శిబిరానికి హాజరైన క్రిటికేర్ అసియ హాస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్స్ మరియు సంఘ కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తల సభ్యులచే శ్రీ మార్కండేయ పూజ నిర్వహించి ఆరోగ్య శిభిరాన్ని ఉదయం 9.30 ని॥ లకు ప్రారంభించనైనది. ఇట్టి ఉచిత ఆరోగ్య శిభిరంలో తెలుగు వారితో సహ స్థానిక నివాసులు సుమారు 120 మంది పాల్గొన్నారు.

ఇట్టి ఆరోగ్య శిభిరంలో వచ్చిన వారికి బోన్ మినరల్ డెన్సిటి టెస్ట్ (Bone Mineral density test), రెండమ్ బ్లోడ్ శుఘర్ (Random Blood sugar), ఫ్యాట్ అనలైసర్ (Fat Analyser), ఎలో్క్ట్రోకార్డోగ్రామ్ (ఇసిజి) (Electrocardiogram (ECG)), జనరల్ ప్రాక్టిషనర్ కన్సల్టేషన్ (General Practitioner Consultation) మరియు డైట్ కన్సల్టేషన్ (Diet Consultation) ఉచితముగా నిర్వహించనైనది. క్రీటికల్ ఏసియ హస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్స్ డా॥ జిగ్నేష్ పటేల్ (అర్థో & స్పన్ కన్సల్టంట్), డా॥ రాశా (జనరల్ ప్రాక్టిషనర్), డా॥ సిద్రా చౌదరి (డైటిషన్), శ్రీ శివకుమార్ తడక (గ్రూప్ సిఈఓ), సిస్టర్ అధితి బోడేకర్, సిస్టర్ నేహా ధాతే గారు పాల్గొన్నారు. ఆలాగే వచ్చిన సభ్యులకు ఎంతో ఒపికగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితముగా మందులుకూడ పంపినిచేసినారు. ఇట్టి శిభిరాన్ని విజయవంతం చేసి వచ్చిన వారికి ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్స్‌కు మరియు సిస్టర్స్‌కు సంఘ పదాధికారులచే పుష్పగుచ్ఛలతో సత్కరించనైనది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరైనారు. ఈ కార్యక్రమములకు వచ్చిన పెద్దలకు, సంఘ సభ్యులకు మరియు ఇట్టి ఉచిత వైద్య పరీక్ష శిభిరాన్ని సద్వినియోగము చేసుకున్న వారందరికి అధ్యక్షులు గంజి సీతారాములు గారు ధన్యవాదములు తెలిపినారు. ప్రదాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ వందన సమర్పణ గావించినారు

## తేది 21.06.2025, శనివారము రోజున 11వ ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం దాదర్ అధ్వర్యంలో అంబిక యోగ కుటీర్ (థాణే) సంయుక్తముగ 11 వ ప్రపంచ యోగ దినోత్సవము పురస్కరించుకొని ప్రత్యేక యోగ శిభిరాన్ని శనివారము తేది 21.06.2025 రోజున సాయంత్రము 6.00 గంటల నుండి కొన సాగించినారు. అంభిక యోగ కుటీరు వారు గత ఎన్నో సంవత్సరములుగా ప్రతి అదివారము యోగ శిభిరము పద్మశాలి యువక సంఘంలో జరుపుతున్నారు. ఇప్పటికి 34 బ్యాచ్‌లు, ఒక బ్యాచ్ 12 వారముల చొప్పున విజయవంతముగ జరిగినవి. ఈ సంత్సరము 35వ బ్యాచ్ ప్రారంభించనైనది. ప్రపంచ యోగ శిభిరములో అధిక సంఖ్యలో పురుషులు మరియు మహిళలు హజరైనారు. ఈ కార్యక్రమానికి అంభిక యోగ కుటీర్ యొక్క యోగ గురువులు ఎక్‌నాథ్ సారంగి, డి.కె. లమ్‌తురే, శ్రీమతి సోనల్ కాలే, వేణుగోపాల్, జితెన్ పాలావ్, కేధారి గాలాండే గారు మరియు ఇతర యోగ గురువులు పాల్గొన్నారు. యోగ ద్వార జ్ఞాపకశక్తి, ఆజీర్ణ నివారణ మనశ్శాంతి లభించునని సాధకులు తెలిపినారు. ఈ యోగ ద్వార మన భారత దేశం ప్రపంచములో ప్రఖ్యాతి కలిగినదని తెల్పినారు.

ముంబయి లాంటి వాతావరణ కాలుష్యము మరియు వేధనతో కూడిన జీవితానికి వేదనావిముక్తి మరియు వ్యాధిముక్తి శరీరాన్ని తయారు చేయుటకు మరియు దమ్ము, అసిడిటి (Acidity), హై–లో బ్లడ్ ప్రెసర్, నడిమునొప్పి, వెన్ను పూసలో నొప్పి (Spondilises), థైరాయిడ్ (Thyroid), మధుమేహము (Diabetes), సర్ది–దగ్గు, పార్శ్వపునొప్పి (Mygrance), కొలస్ట్రాల్, శ్వాసకోశకు సంబందించిన వ్యాధి, ఎలర్జి, కీళ్ళ నొప్పులు, డిప్రెషన్ మరియు కడుపునొప్పి మొదలగు వ్యాధులనుండి విముక్తి పొందుటకు యోగ ఎంతో అవసరమని ప్రతి వ్యక్తి రోజు యోగఅభ్యాసము చేయాలని యోగ గురువులు వచ్చిన వారికి తెలియజేశారు. అంతర్జాతీయ యోగ పుస్తకమును ప్రింటు చేయించి అందరికి ఇవ్వడము జరిగినది. అదేవిధముగా 34వ బ్యాచు పూర్తి చేసిన మరియు అంతర్జాతీయ యోగ శిభిరానికి హాజరైన సాధకులకు సర్టిఫికేట్స్ మరియు ప్రింటుచేసిన యోగ పుస్తకము ఇవ్వడము జరిగింది.

అధ్యక్షులు గంజి సీతారాములు గారు మాట్లాడుతు యోగ శిభిరానికి హాజరైన వారందరికి ప్రపంచ యోగ దినోత్సవ శుభాకాక్షలు తెలిపుతు ఆరోగ్యమే మహాభాగ్యం (హెల్త్ ఇజ్ వేల్త్) కాబట్టి సంఘంలో జరుగుచున్న యోగ క్లాసులో పాల్గొని ఈ సదవకాశాన్ని అందరు వినియోగించు కోగలరని కోరినారు ఆలాగే హాజరైన యోగ గురువులను పుష్పగుచ్ఛములతో సన్మానించెనైనది. ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ ఈ శిభిరానికి హాజరైన సభ్యులకు యోగ గురువులకు మరియు యోగ శిబిరానికి హాజరైన వారందరికి ధన్యవాదములు తెల్పినారు.

## తేది 29.06.2025, ఆదివారము ఉచిత సువర్ణ ప్రాశాన్ మహాశిభిరము.

పద్మశాలి యువక సంఘం మరియు ఎమ్. ఎ. పోదార్ రుగ్‌నాలయ్, వర్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో తేది 29/06/2025 ఆదివారం రోజున ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పిల్లలకోరకై ఉచిత "సువర్ణ ప్రాశాన్ మహాశిభిరము" నిర్వహించబడినది. 0-12 సంవత్సరపు బాల బాలికలకు అరోగ్య నిమిత్తము, ఉత్తమ రోగప్రతికారక్షమత, కుశాగ్రబుద్ధిమత్త , దీర్ఘాయుష్యు మరియు సర్వరోగ నివారణ పొందుటకై సువర్ణ ప్రాశనము చుక్కలు వేయబడినది. ఇట్టి ఉచిత ఆరోగ్య శిభిరానికి ఇంచుమించు 80 వరకు బాలబాలికలు ఇట్టి ఆరోగ్య శిభిరానికి హాజరై ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకున్నారు.

ఈ శిభిరమునకు ఎమ్. ఎ. పోదార్ రుగ్‌నాలయ్ నుండి ముఖ్య అథితులుగా శ్రీ శ్రీనివాస రావు గారు Former Principal Advisor - Planning Commission మరియు డా॥ నికేతన్ జోడ్‌పే Deputy Medical Superintendent- M.A.Podar Hospital గారు హాజరైనారు. ముఖ్య అథితి గారు మాట్లాడుతు చిన్న పిల్లలకు చిన్నతనమునుండే జాగ్రత్తలు వహించాలి అలాగే ఇట్టి సువర్ణ ప్రాశన్ చుక్కలను ప్రతి నెల పుష్య నక్షత్రము రోజున ఇవ్వవలయునని తెలిపినారు. ఇలాంటి వైద్యకీయ సేవలను నిర్వహించుచున్న సంఘ పధాదికారులను అభినందించుచు పోదార్ రుగ్‌నాలయ్ నుండి ఎలాంటి సహాయము అవసరమైన తనవంతుగ అట్టి సహాయమును తప్పకుండ చేయగలనని అలాగే ఇట్టి సంఘ అభివృద్ధి కోరకు కూడ తనతో అయిన సహాయము తప్పకుండ చేస్తానని అన్నారు. అలాగే పోదార్ మెడికల్ కాలేజ్ నుండి వచ్చిన డాక్టర్ల టిమ్ చాల చక్కగా సహకరించి శిబిరానికి వచ్చిన పిల్లలను ఎంతో ఒపికగ పరీక్షించి వారికి సువర్ణ ప్రాశన్ చుక్కలు వేసినందులకు మరియు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగపరుచుకున్నా వారందరికి పద్మశాలి యువక సంఘం తరపున అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు దన్యవాదములు తెలుపుతు వచ్చిన ముఖ్య అథితులను మరియు డాక్టర్లను పుష్పగుచ్ఛతో సన్మానించననైది.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు మరియు పద్మశాలి యువక సంఘం ప్రి ప్రైమరి స్కూలు టీచర్లు మరియు ఆయాలు పాల్గొన్నారు మరియు ఇట్టి కార్యక్రమమునకు మాజి పదాదికారులు, సంఘ సభ్యులు మరియు పిల్లలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినందులకు మెనేజింగ్ ట్రస్టీ పొన్న శ్రీనివాసులు అందరికి ధన్యవాధములు తేలిపినారు.

## తేది 13 మరియు 20.07.2025 ఆదివారము రోజున శ్రీ పోచమ్మ దేవి బోనాల పండుగ వేడుకలు

ప్రతి సంవత్సరము మాదిరిగా ఈ సంవత్సరము కూడ పోచమ్మదేవి పూజ తేది 13-07-2025 ఆదివారము రోజున ఉదయం 8.00 గంటలకు అభిషేకము,హెూమము మరియు దేవి పూజలు సాయంత్రము 4.00 గంటల వరకు, ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి పూజలు శ్రీ & శ్రీమతి మిరియాల రోజ గౌతమ్ మరియు శ్రీ & శ్రీమతి వంగరి సలోని రాహుల్ దంపతుల చేత శ్రీ లక్ష్మిపతి శర్మ పంతులు గారు ఇట్టి పూజా కార్యక్రమము నిర్వహించనైనది. ఆలాగే ఉదయం నుండి సాయంత్రము వరకు పురుషులు, మహిళలు, అమ్మాయిలు, తలలపై బోనాలు ఎత్తుకొని పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి బోనాలు, ఇంట్లో తయారు చేసిన ప్రసాదము లు అర్పించి, వోడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చే అమ్మావారి అశీర్వదములు తీసుకోన్నారు. ఇక్కడ అమ్మావారి ప్రసాదములు శాఖహారములే అర్పించ బడుతుంది ఇది ఇక్కడి ప్రత్యేకత. ఇట్టి కార్యక్రమమునకు స్థానిక ఎంమ్. ఎల్. ఎ. శ్రీ కాలిదాసు కోలంబ్‌కర్ గారు హాజరై శ్రీ పోచమ్మదేవిని దర్శించుకొని అమ్మవారి అశీర్యాదములు పొందినారు.

అమ్మవారి పూజ ప్రసాదము  వచ్చిన భక్తులందరికి పంచిపెట్టినారు. ఈ కార్యక్రమాన్ని సంఘ చెర్మేన్ ఆనబత్తుల ప్రమోద్, మెనేజంగ్ ట్రస్టీ పొన్న శ్రీనివాసులు, కోడి చంద్రమౌళి, తిరందాసు సత్యనారాయణ అధ్యక్షులు గంజి సీతారాములు, ఉపాధ్యక్షులు లక్షెట్టి రవీంద్ర, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్, సహాయ కార్యదర్శురాలు శ్రీమతి పేర్ల గీతాంజలి, కోశాధికారి దోర్నాల బాలరాజు మరియు అధ్యాత్మిక సమితి చైర్మెన్  దోమల శంకర్, అధ్యాత్మిక సమితి కన్వినర్ పుట్ట గణేష్, కార్యర్గ సభ్యులు, పగిడిమర్రి సత్యనారాయణ గారు హజరైనారు. అలాగే మాజీ పధాధికారులు, స్థానిక సంఘ పదాధికారు మరియు సంఘ సభ్యులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమములో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగ నిర్వహింనైనది. ప్రతి సంవత్సరము ఇట్టి పూజ కార్యక్రమమునకు వచ్చి అమ్మవారి పూజ ప్రసాదములు మరియు అశీర్వాదములు తీసుకోవలేనని అలాగే ప్రతి సంవత్సరము ఇలాగే వచ్చి అమ్మవారి పూజలు చేసి వారి అశీర్వాదములు తీసుకోవలని ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ గారు తెలిపినారు.

## తేది 09.08.2025, శనివారము రోజున గాయత్రి ధారణ, జంధ్యాల పౌర్ణమి వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం దాదర్ వారి అధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి పురస్కరించుకుని తేది 9.08.2025 శనివారము రోజున గాయత్రి ధారణ ఘనంగ నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమము మంగళ వాయిద్యాలతో సంఘ కార్యవర్గ సభ్యులు మరియు ఆధ్యాత్మిక సమితి కన్వీనర్ శ్రీ పుట్ట గణేష్ గారు జ్ఞాతి ధ్వజారోహన గావించారు. తర్వాత సంఘ ప్రధాన కార్యధర్శి శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ సతీమని శ్రీమతి మహేశ్వరం సురేఖ దంపతులు మార్కండేయ మహాముని, గాయత్రి దేవి పూజను మరియు హెూమము బ్రహ్మణోత్తములచే నిర్వహించారు. వచ్చిన వారికి జంధ్యాల వితరణ చేసి అదే యజ్ఞోపవీత ధారణం సాంప్రదాయ పద్దతిలో సభ్యులచే నిర్వహించారు. పూజ కార్యక్రమము అయిన తరువాత వచ్చిన సభ్యులకు ప్రసాదముల వితరణ చేయబడినది. ఇట్టి కార్యక్రమునకు అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు ఆలాగే అధ్యక్షులు గంజి సీతారాములు విచ్చేసిన ఆజి మాజీ పదాధికారులకు మరియు సభ్యులందరికి జంధ్యాల పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపినారు మరియు ప్రధాన కార్యధర్శి మహేశ్వరం చంద్రశేఖర్ ధన్యావాదములు తెలుపుతు కార్యక్రమముకు వందన సమర్పన గావించారు.

## తేది 15.08.2025, శుక్రవారము స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పద్మశాలి యువక సంఘం, నాయిగాం, దాదర్ ఆధ్వర్యంలో 79వ సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తేది 15.08.2025 శుక్రవారము ఉదయం 9.30 గంటలకు సంఘ కోశాధికారి దోర్నాల బాలారాజు గారి శుభ హస్తములచే రాష్ట్రీయ ద్వజారోహణ జరిపినారు మరియు విచ్చేసిన అందరికి 79వ సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవ మహెూత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమానికి సంఘ ధర్మకర్తలు, సంఘ కార్యవర్గసభ్యులు మరియు సంఘ జీవిత సభ్యులు, మాజి పదాధికారులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు సంఘ సభ్యులు పద్మశాలి యువక సంఘం ప్రైమరీ స్కూల్ విధ్యార్థిని విధ్యార్థులు టీచర్లు, సంఘ సభ్యుల బాలబాలికలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమమును ఘనంగా జరిపినారు.

ఈ సందర్భములో  అధ్యక్షులు శ్రీ గంజి సీతారాములు 79వ సంవత్సరము గురించి మరియు సంఘ చరిత్ర తెలుపుతు, ప్రస్తుత సంవత్సరము మన స్కూలులో జరుగుచున్న కార్యక్రలాపాలు ఝునగ వేదిక్ మ్యాథ్స్, డాన్స్ క్లాసు  మరియు కారాటే క్లాసులు కూడ జరుగుచున్నవి. ఇట్టి అవకాశాన్ని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవలని తెలిపినారు.  ఇట్టి కార్యక్రమమును విజయవంతము చేసినందుకు విచ్చేసిన ఆజి మాజీ పదాదికారులకు, సంఘ సభ్యులకు మరియు బాలబాలికలకు సంఘ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రశేఖర్ అందరికి ధన్యవాదములు తెల్పినారు.

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజి.)

## శ్రీ శివభక్త మార్కండేయ మహాముని జన్మదినోత్సవము తేది 01-02-2025 రోజున విరాళములు ఇచ్చిన

## ధర్మదాతలు

| పేరు | | రూ\|\| |
|---|---|---|
| ❋ శ్రీ రచ్చ భాస్కర్ / Racha Bhaskar | .............. | 15,000 |
| ❋ శ్రీ సంగిశెట్టి సురేంద్ర / Sangishetty Surendra (Hyderabad) | .............. | 11,016 |
| ❋ శ్రీ ఆనబత్తుల సిద్ధిరాం / Anabthula Sidram | .............. | 10,001 |
| ❋ శ్రీ కస్తూరి శ్రీనివాస్ నారాయణ / Kasturi Srinivas Narayana | .............. | 10,000 |
| ❋ శ్రీ పాపని సుధర్శన్ బాలయ్య / Papani Sudarshan Balayya (Borivali).......... | | 8,111 |
| ❋ శ్రీ గంజి సీతారాములు రాములు / Ganji Seetharamulu Ramulu | .............. | 6,001 |
| ❋ శ్రీ గాజుల అమిత్ గణేష్ / Gajula Amit Ganesh | .............. | 6,001 |
| ❋ శ్రీమతి పుట్ట ప్రమీల ఈశ్వరయ్య / Putta Pramila Eshwarayya | .............. | 5,562 |
| ❋ శ్రీ మహేశ్వరం వెంకటేష్ రాములు/Maheshwaram Venkatesh Ramulu........ | | 5,116 |
| ❋ శ్రీ వనం సత్యనారాయణ జగన్నథం/Vanam Satyanarayana Jagannadhan..... | | 5,101 |
| ❋ శ్రీ కోడి చంద్రమౌళి రామయ్య / Kodi Chandramouli Ramayya | .............. | 5,001 |
| ❋ శ్రీ గంజి చిరంజీవులు కిష్టయ్య / Ganji Chiranjeevulu Kistaiah | .............. | 5,001 |
| ❋ శ్రీ చెరిపెల్లి భావణఋషి /Cheripelli Bhavanarushi | ............... | 3,501 |
| ❋ శ్రీ పొన్న వేంకటచలం (శ్రీ పొన్న శ్రీనివాసులు)/Ponna Venkatachalam (Ponna Srinivas) | | 3,501 |
| ❋ శ్రీ గంజి గోవర్ధన్ ఈశ్వరయ్య / Ganji Govardhan Eshwaraiah | .............. | 3,333 |
| ❋ శ్రీ జిల్ల పురుషోత్తం / Jilla Purushottam | .............. | 3,001 |
| ❋ రమేష్ క్లాతింగ్ కంపని / Ramesh Clothing Company | .............. | 3,000 |
| ❋ శ్రీ సునిల్ మోరే (నగర్ సెవక్) / Sunil More (Nagarsewak) | .............. | 3,000 |
| ❋ శ్రీ దునక మురళి మల్లయ్య / Dunka Murali Mallayya | .............. | 2,516 |
| ❋ శ్రీ చెన్న రుపేశ్ గోవింద్ / Channa Rupesh Govind | .............. | 2,501 |
| ❋ శ్రీ దోర్నాల బాలరాజు పరమేశా / Dornala Balaraju | .............. | 2,501 |
| ❋ శ్రీ వనం స్వామి / Vanam Swamy | .............. | 2,501 |
| ❋ శ్రీ గుండు సతీష్ యదగిరి / Gundu Satish Yadagiri | .............. | 2,501 |
| ❋ శ్రీ గుండు సతీష్ చంద్రమౌళి / Gundu Satish Chandramouli | .............. | 2,501 |
| ❋ శ్రీ అంకాల రాజేష్ విఠల్ / Ankala Rajesh Vithal | .............. | 2,501 |
| ❋ శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ క్రిష్ణయ్య/Maheshwaram Chandrashekhar Krishnayya | | 2,501 |
| ❋ శ్రీ బోడ కుమార స్వామి / Boda Kumara Swami | .............. | 2,501 |
| ❋ శ్రీ పుట్ట గణేష్ ఈశ్వరయ్య / Putta Ganesh Eshwarayya | .............. | 2,223 |
| ❋ శ్రీ గంజి హారిగోవింద్ / Ganji Harigovind | .............. | 2,155 |
| ❋ శ్రీ తిరందాసు సత్యనారాయణ / Tirandas Satyanarayana | .............. | 2,016 |
| ❋ శ్రీ రవ్వ శ్రీహారి మర్కండేయ / Ravva Srihari Markandaya | .............. | 2,016 |
| ❋ శ్రీ సుంకి సుశీల్‌కుమార్ ఈస్తారి / Sunki Sushilkumar Estari | .............. | 2,016 |
| ❋ శ్రీ ఆనబత్తుల ప్రమోద్ సిద్దిరామ్ / Anabathula Pramod Sidram | .............. | 2,016 |

| పేరు | రూ॥ |
|---|---|
| ❊ శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి ధనంజయ్/Sangishetty Bhagyalaxmi Dhananjay | 2,001 |
| ❊ శ్రీ ఏలె శ్రీనివాస్ నారాయణ / Yele Srinivas Narayana .............. | 2,001 |
| ❊ శ్రీ గుండు నవీన్ యాదగిరి / Gundu Navin Yadagiri .............. | 2,001 |
| ❊ శ్రీ చిలివేరి మహేంద్ర మల్లయ్య / Chilivery Mahendar Mallayya .............. | 2,001 |
| ❊ శ్రీ వి.జే. డేకరేటర్స్ & క్యాటరర్స్ / V.J. Decorators & Caterers .............. | 2,000 |
| ❊ శ్రీ బోడ శ్రీనివాసు బాలరాజు / Boda Srinivas Balaraju .............. | 1,611 |
| ❊ శ్రీ పేర్ల చంద్రకళ హనుమంతు / Perla Chandrakala Hanumantha............ | 1,555 |
| ❊ శ్రీ చెరిపెల్లి పరమేశ్వరి కనకప్రసాద్/Cheripelli Parameshwari Kanakaprasad... | 1,555 |
| ❊ శ్రీ గాజుల సునిల్ నారాయణ / Gajul Sunil Narayan .............. | 1,516 |
| ❊ శ్రీ గంజి మల్లేశ్ / Ganji Mallesh .............. | 1,501 |
| ❊ శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ / Pagidimarri Satyanarayana .............. | 1,501 |
| ❊ శ్రీ దోర్నాల మురళిధర్ విరయ్య / Dornala Muralidhar Virayya .............. | 1,501 |
| ❊ శ్రీ దుస్స అమరేంద్ర రామస్వామి / Dussa Amarendra Ramaswamy........... | 1,501 |
| ❊ శ్రీ కస్తూరి గణేష్ పర్వతాలు / Kasturi Ganesh Parvathalu .............. | 1,501 |
| ❊ శ్రీ పొట్టబత్తిని నరేంద్ర / Pottabathini Narendra .............. | 1,501 |
| ❊ శ్రీ నల్ల కాశయ్య / Nalla Kashayya R .............. | 1,501 |
| ❊ శ్రీ మిరియాల ఆరతి శ్రీకాంత్ (శేర్ల) / Miraya Aarti Shrikant (Sherla).......... | 1,501 |
| ❊ శ్రీ కోడి గోవర్ధన్ జానయ్య / Kodi Govardhan Janayya .............. | 1,501 |
| ❊ శ్రీ వనం శుభం శేఖర్ / Vanamala Shubham Shekhar .............. | 1,501 |
| ❊ శ్రీ దోమల్ శంకర్ / Domal Shankar .............. | 1,500 |
| ❊ శ్రీ లక్షెట్టి రవీంద్ర / Lakshetty Ravindra .............. | 1,500 |
| ❊ శ్రీ దుస్స వైకుంఠం ఐలయ్య / Dussa Vaikuntam Aailayya .............. | 1,116 |
| ❊ శ్రీ అడ్డగట్ల మురళి లక్ష్మిరాజం/Addagatla Murali Laxmirajam .............. | 1,116 |
| ❊ శ్రీమతి వనం స్వప్న మల్లికార్జున్ / Vanam Swapna Mallikarjun (USA).......... | 1,116 |
| ❊ శ్రీ పుట్ట శ్రీనివాస్ ఈశ్వరయ్య / Putta Shriniwas Eshwarayya .............. | 1,116 |
| ❊ శ్రీమతి పుట్ట విజయలక్ష్మి ఈశ్వరయ్య / Putta Vijayalaxmi Eshwarayya.......... | 1,116 |
| ❊ శ్రీ జెల్ల సత్యనారాయణ పరందాములు / Jella Satyanarayana Paramdamulu.. | 1,116 |
| ❊ శ్రీ వంగరి వెంకటేశ్ సత్యనారాయణ / Vangari Venkatesh Satyanarayana...... | 1,116 |
| ❊ శ్రీమతి మంచే సవిత శ్రీనివాసు / Manche Savitha Srinivas .............. | 1,116 |
| ❊ శ్రీ మహేశ్వరం మచ్చేందర్ / Maheshwaram Machendra .............. | 1,116 |
| ❊ శ్రీ పోతన్ సుధర్శన్ / Pothan Sudarshan .............. | 1,111 |
| ❊ శ్రీ జగదీశ్ దామోధర్ / Jagdish Damodar .............. | 1,101 |
| ❊ శ్రీ గుర్రపు మధుసుధన్ / Gurrapu Madhusudhan .............. | 1,100 |
| ❊ శ్రీ అనుమల్ల సుభాష్ సత్యనారాయణ / Anumalla Subhash S .............. | 1,100 |
| ❊ శ్రీమతి రీయ ఓంబల్‌కర్ / Riya Ombalkar .............. | 1,016 |
| ❊ శ్రీ ఇమ్మటి హేమాద్రి శేశాద్రి / Immati Hemadri Sheshadri .............. | 1,001 |
| ❊ శ్రీ చెరిపెల్లి సురేంద్ర / Cheripelli Surendra .............. | 1,001 |
| ❊ శ్రీ పులిజాల గణేష్ / Pulijala Ganesh .............. | 1,001 |

| పేరు | రూ॥ |
|---|---|
| ❊ శ్రీ రాత్నకర్ పవర్ (గైడ్) / Ratnakar Pawar (Guide) | 1,001 |
| ❊ శ్రీ కర్నాటి కృష్ణ వెంకటయ్య / Karnati Krishna Venkaiah | 1,001 |
| ❊ శ్రీ కైరంకోండ శ్రీనివాసు / Kairamkonda Srininivas | 1,001 |
| ❊ శ్రీ గాడిపెల్లి గణేష్ & కుటుంబం / Gadipalli Ganesh & Family | 1,001 |
| ❊ శ్రీమతి గడ్డం భాగ్య ప్రభాకర్ / Gaddam Bhagya Prabhakar | 1,001 |
| ❊ శ్రీ కోండ సత్యనారాయణ / Konda Satyanarayana | 1,000 |
| ❊ శ్రీ మహేశ్వరం నరేంద్ర రాములు / Maheshwaram Narendra R. | 555 |
| ❊ శ్రీ చెన్న సాయినాథ్ ఆనంద్ / Chenna Sainath Anand | 551 |
| ❊ శ్రీ చెన్న విశ్వనాథ్ / Chenna Vishwanath | 550 |
| ❊ శ్రీ కళ్యాణపు రవీద్ర / Kalyanapu Ravinder | 525 |
| ❊ శ్రీ ఉడుత నరసింహ / Uduta Narsimha | 502 |
| ❊ శ్రీమతి చిలుకూరి నాగమణి / Chiliukuri Nagavani | 501 |
| ❊ శ్రీ కోదురి రమేష్ నారాయణ / Koduri Ramesh Narayan | 501 |
| ❊ శాంతి కాఫి హోమ్ / Shanti Café Home | 501 |
| ❊ శ్రీ మునిపెల్లి యాధగిరి / Munipelli Yadagiri | 501 |
| ❊ శ్రీ పారెల్లి రాజ్‌మహేంద్ర / Parelli Rajamahendhar | 501 |
| ❊ శ్రీమతి ముశం లక్ష్మి నారాయణ / Musham Laxmi Narayana | 501 |
| ❊ శ్రీమతి సంగిశెట్టి గీత / Sagishetty Geeta | 501 |
| ❊ శ్రీ దుస్స మోహన్‌రావు / Dussa Mohanrao | 501 |
| ❊ శ్రీ నందాల వెంకటేశ్ / Venkatesh N. Nandala | 501 |
| ❊ శ్రీ గాజుల అనిల్ ఆనంద్ / Gajul Anil Anand | 501 |
| ❊ శ్రీ పిలిపాటి రవి వెంకటస్వామి / Pulipati Ravi Venkatswamy | 501 |
| ❊ శ్రీ మేకల ప్రభాకర్ నారాయణ / Mekal Prabhakar Narayana | 501 |
| ❊ శ్రీ చిటిమిల్లా రాములు / Chittimalla Ramulu | 501 |
| ❊ శ్రీ పగిడమర్రి జగన్నాధం / Pagidimarri Jaganadham | 501 |
| ❊ శ్రీ కోండ రాజేంద్రప్రసాద్ / Konda Rajendraprasad | 501 |
| ❊ శ్రీ రవీంద్ర నర్సింగ్ అనబత్తుల / Ravindra Narsingh Anabathula | 501 |
| ❊ శ్రీ చిట్యాల అనంతరాములు మహాదేవ్ / Chityala Anantharamilu Mahadev.... | 501 |
| ❊ శ్రీ తుమ్మ సదాశివ్ / Tumma Sadashiv | 501 |
| ❊ శ్రీమతి ఇడం లత / Edam Lata | 501 |
| ❊ శ్రీ బైరి సురేష్ / Bairi Suresh | 501 |
| ❊ శ్రీమతి లతిక జనార్ధన్ పోతన్ / Latika Janardan Pothan | 501 |
| ❊ శ్రీ కారంపురి నర్సింహస్వామి / Karampuri Narsimhaswamy | 501 |
| ❊ శ్రీ బోగ ఆనంద్ / Boga Anand | 501 |
| ❊ శ్రీ ఆదేపు దయానంద్ / Adepu Dayanand | 501 |
| ❊ శ్రీ మహేశ్వరం నాగభుషనం కృష్ణయ్య / Maheshwaram Nagabhushanam Krishnayya | 501 |
| ❊ శ్రీ నమని రాములు గురువయ్య / Namani Ramulu Guruvayya | 501 |
| ❊ శ్రీ సీత గణేష్ / Sita Ganesh | 501 |

| పేరు | | రూ॥ |
|---|---|---|
| ❋ శ్రీ చంద్రమోహన్ సంగిశెట్టి / Chandramohan Sangishetty | .............. | 501 |
| ❋ శ్రీ బిట్ల సాయి / Bitla Sai | .............. | 501 |
| ❋ శ్రీ నితిన్ భుపేంద్ర గుజారి / Nitin Bhupendra Gujari | .............. | 501 |
| ❋ శ్రీ గంజి ఉమశంకర్ రామచంద్ర/Ganji Umashankar Ramchandra | .............. | 501 |
| ❋ కీ॥శే॥ మహేశ్వరం సత్యనారాయణ/Late Maheshwaram Satyanarayana | .............. | 501 |
| ❋ శ్రీ నారాయణ / Narayan | .............. | 501 |
| ❋ శ్రీ వెంకటేష్ / Venkatesh | .............. | 501 |
| ❋ శ్రీ రమేష్ / Ramesh | .............. | 501 |
| ❋ శ్రీ బుదరపు రాజారాం / Budarap Rajaram | .............. | 500 |
| ❋ శ్రీ బోగ శ్రీహరి లక్ష్మణ్ / Boga Srihari Laxman | .............. | 500 |
| ❋ శ్రీ భారత దనంజయ్ / Bharata Danajaya | .............. | 500 |
| ❋ శ్రీమతి జయ నాగయ్య చిలుక / Jaya Nagayya Chilka | .............. | 500 |
| ❋ శ్రీ ఉదుత పందరి / Udta Pandari | .............. | 500 |
| ❋ శ్రీమతి రచ్చ బాగ్యలక్ష్మి / Racha Bhagyalaxmi | .............. | 500 |
| ❋ శ్రీ కస్తూరి / Kasturi | .............. | 500 |
| ❋ శ్రీ హుండి విరాళములు / Hundi Donation | .............. | 9,260 |

## తేది 13 మరియు 20.07.2025 జరిగిన శ్రీ పోచమ్మ దేవి బోనాల పండుగ కోరకు విరాళములు ఇచ్చిన ధర్మదాతలు

| పేరు | | రూ॥ |
|---|---|---|
| ❋ శ్రీ లక్షెట్టి రవీంద్ర / Lakshetty Ravindra | .......... | వేండి ముకుటం ఇవ్వడం జరిగినది |
| ❋ శ్రీ పుట్ట గణేష్ / Putta Ganesh | .......... | వేండి పాదుకలు ఇవ్వడం జరిగినది |
| ❋ శ్రీమతి మిరియాల రోజ గౌతం / Miryala Roja Gautam | .......... | 3,501 |
| ❋ శ్రీమతి వంగరి సలోని రాహుల్ / Vangari Saloni Rahul | .......... | 3,100 |
| ❋ శ్రీమతి గుజ్జ శోభ సుధర్శన్ / Smt. Gujja Shobha Sudarshan | .......... | 3,001 |
| ❋ శ్రీ లక్షెట్టి రవీంద్ర / Lakshetty Ravindra | .......... | 2,501 |
| ❋ శ్రీ పుట్ట గణేష్ / Putta Ganesh | .......... | 2,223 |
| ❋ శ్రీమతి పుట్ట ప్రమీలా / Putta Pramila & Family | .......... | 2,223 |
| ❋ శ్రీ ఏలె శ్రీనివాసు / Yele Srinivas | .......... | 2,016 |
| ❋ శ్రీ అనుమల్ల సుభాష్ సత్యనారాయణ / Anumalla Subhash S. | .......... | 2,001 |
| ❋ శ్రీ స్పుర్ష సౌరభ్ నర్వేకర్ / Sprusha Saurab Narvekar | .......... | 2,001 |
| ❋ శ్రీ గంజి సీతారాములు రాములు / Ganji Seetharamulu Ramulu | .......... | 1,125 |
| ❋ శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ / Maheshwaram Chandrashekar | .......... | 1,111 |
| ❋ శ్రీ గుండు ప్రభు సత్తయ్య / Gundu Prabhu Sattayya | .......... | 1,100 |
| ❋ శ్రీ పొన్న శ్రీనివాసులు / Ponna Srinivasulu | .......... | 1,071 |
| ❋ శ్రీ దోర్నాల బాలరాజు / Dornala Balaraju | .......... | 1,001 |
| ❋ శ్రీ గద్దం రాజేష్ ప్రభాకర్ / Gaddam Rajesh Prabhakar | .......... | 1,001 |
| ❋ శ్రీ దుస్స వైకుంఠం ఐలయ్య / Dussa Vaikuntam Ailayya | .......... | 516 |
| ❋ శ్రీ పగిడిమర్రి సత్యనారాయణ / Pagidimarri Satyanarayana | .......... | 501 |
| ❋ శ్రీమతి బిట్ల పుష్ప & కుటుంబం / Bitla Pushpa & Family | .......... | 501 |
| ❋ శ్రీ చెర్లవర్ గంగాధర్ (శశి) / Cherlewar Gangadhar (Sashi) | .......... | 501 |
| ❋ శ్రీ యేనుగందుల గజనన్ సిద్దిరాం / Yangandul Gajanan Sidram | .......... | 501 |
| ❋ శ్రీ గద్దం పెంటయ్య / Gaddam Pentaiah | .......... | 501 |
| ❋ శ్రీ దోమల్ శంకర్ / Domal Shankar | .......... | 501 |
| ❋ శ్రీ దోర్నాల మురళిధర్ వి. / Dornala Muralidhar V. | .......... | 501 |
| ❋ శ్రీ జిల్ల పురుశోత్తం / Jilla Purushottam | .......... | 501 |
| ❋ శ్రీ మహేశ్వరం మచ్చింద్రర్ / Maheshwaram Machinder | .......... | 501 |
| ❋ శ్రీ నితిన్ భుపేంద్ర గుజారి / Nitin Bhupendra Gujari | .......... | 501 |
| ❋ శ్రీ లక్ష్మణ్ రెడ్డి / Laxman Reddy | .......... | 500 |
| ❋ శ్రీ హుండి విరాళములు / Hundi Donation | .......... | 15,944 |

## కృతజ్ఞతాభివందనములు - ధన్యవాదములు

- కార్యవర్గ సమితి తరపున ప్రత్యక్షముగా లేక పరోక్షముగా సలహ సహకారములు అందించి తోడ్పడిన,
- చారిటి కమీషనర్, ముంబయి మ్యునిసిపల్ కార్పోరేషన్ మరియు కమీషనర్ ఆఫ్ పోలీస్, భోయివాడ పోలీస్ స్టేషన్ అధికార వర్గమునకు.
- ధర్మకర్తల సమితి, కార్యవర్గ సమితి, భవణ పున నిర్మాణ సమితి, మహిళా మండలి, ఇతర ఉప సమితులకు మరియు శ్రీ శివభక్త మార్కండేయ, శ్రీ పోచమ్మదేవి దాతలకు మరియు భవణ నిర్మాణమునకు సహకరించి దాతలకు.
- సంఘ అధికృత ఆడిటర్ M/s. డి.బి. కేత్‌కర్ (M/s. D.B. Ketkar) మరియు ఇంటర్నల్ ఆడిటర్

  శ్రీ తడిగొప్పుల నాగేశ్వర్ గార్లకు.
- ఆధాయ పన్ను (Income Tax) పనులు చూసుకొంటున్న సలహాదారులు (Consultant)

  శ్రీ బోడ కుమారస్వామి గారికి
- ముంబయిలో ఉన్న తెలుగు, ఇతర పద్మశాలి మరియు రిజినల్ (అనుబంధ) సంఘాలకు.
- Free Yoga Conducted by అంబిక యోగ సమితి (Ambika Yoga Samithi) మరియు Free Medical Clinic ఎమ్.ఎ. పోదార్ రుగ్నలయ్, వర్లీ (M.A.Podar Rugnalay, worli), టాటా మోమోరియల్ హస్పిటల్ (బ్లడ్ బ్యాంకు) (Tata Memorial Hospital), క్రిటికేర్ అసియ మల్టిస్పేషలిటి హస్పిటల్ అండ్ రిసర్చ్ సెంటర్ (Criticare Asia Multispeshality Hospital & Resech Centre), ఇన్‌సైట్ ఐ క్లినిక్ (Insight Eye Clinic) మరియు ఇతర మెడికల్ క్యాంప్ నిర్వహించిన వారికి.
- ఈ నివేదికను ప్రింట్ చేసిన వి.ఐ.పి. స్టేషనరి, (VIP Stationers) వర్లి, శుభమ్ ప్రింట్స్ ఎల్ఎల్‌పి మరియు సాయిటేక్ ప్రింటర్స్ గార్లుకు
- ఆర్. ఆర్ క్యాటరర్స్ మరియు డెకోరేటర్స్ మరియు విరాజ్ క్యాటరర్స్ మరియు డెకోరేటర్స్ గార్లకు.
- న్యూస్ పేపర్స్ సాక్షి పేపర్ మరియు మరాఠి పేపర్ ది గ్లోబల్ టైమ్స్ గార్లకు
- ఎమ్.పి., ఎమ్.ఎల్.ఎ. మరియు ఎమ్.ఎల్.సి. అలాగే స్థానిక కార్పోరేటరు గార్లకు
- సంఘ మేనేజర్, స్టాఫ్ మెంబర్స్, ప్రి-ప్రైమరి స్కూల్ టీచర్స్ మరియు ఆయాలకు, వాచ్‌మేన్‌ల గార్లకు
- సంఘ సభ్యులకు, సమాజ పెద్దలకు, జ్ఞాతి మరియు జ్ఞాతియేతర ప్రముఖులకు ప్రత్యేకముగా యువతి, యువకులకు మరియు మహిళలకు హృదయ పూర్వక ధన్యవాదములు.

ఇట్లు

**పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిష్టర్డ్)**

| | | |
|---|---|---|
| **శ్రీ గంజి సీతారాములు** | **మహేశ్వరం చంద్రశేఖర్** | **శ్రీ దోర్నాల బాలరాజు** |
| అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి |

# ACKNOWLEDGMENTS

## *Our Special Thanks to;*

- Office of the Charity Commissioner
- Brihan Mumbai Municipal Corporation
- Bhoiwada Police Station
- M/s. D.B.Ketkar, Auditor
- Internal Auditor Shri Tadigoppula Nageshwar
- Tax Consultant Shri Boda Kumaraswamy
- All Telugu Sanghs, Padmashali Sanghs and Regional Sanghs.
- Free Yoga Conducted by Ambika Yoga Samithi
- Free Blood Bank conducted by Tata Memorial Hospital. /
  Free Medical Clinic conducted by M.A.Podar Rugnalay, Worli, Criticare Asia Multispeshality Hospital & Resech Centre and Insight Eye Clinic
- M/s. Shubham Prints LLP, Saitech Printers and VIP Stationers.
- M/s. R.R. Caterer & Decorator and M/s. Viraj Caterers Caterer & Decorator
- News Papers Sakshi and Marathi Paper The Global Times.
- Mp's, MLA's & MLC's and local Corporator's
- Donors and Well Wishers
- PYS Manager & Staff, School Teachers, Aayas and Security Staff
- Life Members

Countless others who have helped us in various ways

**Note:** We may Kindly be excused for the ommissions and in advertant occurance of error if any in the course of printing and execution of Sangh's activities etc..

## శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ కర్నాటి అంజయ్య గారు
(మాజి కార్యవర్గ సభ్యులు, సంఘ మేనేజర్ మరియు జీవిత సభ్యులు)

మరియు ఈ కాలావదిలో
స్వర్గస్తులైన సంఘ సభ్యులకు
శ్రద్ధాంజలి తెలుపుచు
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సంతాపము తెలియ చేస్తున్నాము

Ph. : 24133543 / 24109648 / 8692942820

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

# पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

# PADMASHALI YUVAK SANGH, MUMBAI (Regd.)

(Bombay Public Trust Act Regn. No. F-595 (B), Dtd. 6-8-1959, Societies Act Regn. No. 994 dtd. 22-2-1940

Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014.
Web.: www.padmashaliyuvaksangh.in E-mail : padmashaliyuvaksangh@gmail.com

## శుభవార్త

**సంఘ సభ్యులకు మరియు జ్ఞాతి బాంధవులందరికీ...... నమస్కారములు... !**

## జ్ఞాతి వధూ - వరుల పరిచయ వేదిక (పెళ్లి పందిరి)

మీ అబ్బాయి - అమ్మాయిలకు పెండ్లి సంభంధాల కొరకు వెతుకు చున్నారా అయితే పద్మశాలి యువక సంఘం మెట్రిమోనియల్ వెబ్‌సైట్ లో చూడండి.

ప్రస్థుతం మహామ్మారి కోవిడ్-19 (కొరోనా) పరిస్థితుల వలన మహారాష్ట్ర ప్రభుత్వ నిభంధనలతో మరియు నేడు సమాజంలో జరుగుచున్న అధునాతన సాంకేతిక విజ్ఞాన చేర్పు మార్పులు అనుసరించి సంఘ భవనమునకు వచ్చి వధూ-వరుల సంభందములు చూచుటకు తల్లి దండ్రులకు చాలా ఇబ్బందులు కలుగు చున్నవి. కావున ప్రప్రథమముగా సంఘ ఆధ్వర్యములో వధూ-వరుల పరిచయ వేదిక (పెళ్లి పందిరి) ఆన్‌లైన్‌లో ప్రారంభించనైనదని తెలుపుటకు సంతోషించు చున్నాము. ఈ అవకాశాన్ని పెండ్లి సంభంధాలు వెతుకుచున్న ప్రతి తల్లి దండ్రుల, జ్ఞాతి భాంధవులందరు ఉపయోగించు కోవలయునని కోరుచు మరియు http://padmashaliyuvaksangh.in/matrimonial/ అను వైబ్‌సైట్‌లో నమోదు చేసుకొని చూడవచ్చును. వివరాలు అవసరమైనచో సంఘ కార్యలయములో సంప్రదించగలరు.

## Matrimonial Online Website

We are glad to announce that on Members high demand to facilitate prospective Brides / Grooms. We have launched Matrimonial Website as **http://padmashaliyuvaksangh.in/ matrimonial/**. All Padmashali's and Padmashali Yuvak Sangh Members are requested to upload their requirements on our website and reach to worldwide Padmashali's.

# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## మహిళ మండలి



**శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి**
అధ్యక్షురాలు



**శ్రీమతి జిల్ల శారద**
ఉపాధ్యక్షురాలు



**శ్రీమతి చెరిపల్లి పరమేశ్వరి**
కార్యదర్శిరాలు



**శ్రీమతి బిట్ల సోని**
సహాయకార్యదర్శిరాలు



**శ్రీమతి పేర్ల గీతాంజలి**
కోశాధికారి



**శ్రీమతి ఏలె తేజశ్రీ**
సహాయ కోశాధికారి



**శ్రీమతి అడ్డగట్ల ఐశ్వర్య**
సభ్యురాలు



**శ్రీమతి అన్నం సరస్వతి**
సభ్యురాలు



**శ్రీమతి చెడుదూపు పద్మ**
సభ్యురాలు



**శ్రీమతి చెన్న శిరీష**
సభ్యురాలు



**శ్రీమతి దొంత ప్రభావతి**
సభ్యురాలు



**శ్రీమతి ఇడం పద్మవతి**
సభ్యురాలు



**శ్రీమతి గట్టుపెల్లి వాణి**
సభ్యురాలు



**శ్రీమతి గుజ్జరి జానవి**
సభ్యురాలు



**శ్రీమతి కైరంకొండ లక్ష్మి**
సభ్యురాలు



**శ్రీమతి కండ్లపల్లి కవిత**
సభ్యురాలు



**శ్రీమతి కస్తూరి సావిత్ర**
సభ్యురాలు



**శ్రీమతి మహేశ్వరం సాక్షి**
సభ్యురాలు



**శ్రీమతి మంచె సవిత**
సభ్యురాలు



**శ్రీమతి పగుడాల రోహిణి**
సభ్యురాలు



**శ్రీమతి సందు లత**
సభ్యురాలు



**శ్రీమతి సీత రేఖ**
సభ్యురాలు

# PADMASHALI YUVAK SANGH PRE-PRIMARY SCHOOL
# पद्मशाली युवक संघ प्री-प्राईमरी स्कूल

**Admissions are in Progress**

# Nursery, Jr. Kg, Sr. Kg & Play Group

*Lamp of Knowledge will Light the World*

- Pre-Primary School with a child Psychologist
- Air Conditioned Classroom
- Celebrating all the Festivals & Events
- Beautiful Interior Painting with Pictures
- Development Toys & Equipments
- Teaching Playway Method
- "e"-Class with Audio-Video Technology

LEARNING IS FUN...

LEARNING THROUGH GAMES

Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014 Tel: 022-24133543 / 24109648 - 8692942820

Web: www.padmashaliyuvaksangh.in E-mail : padmashaliyuvaksangh@gmail.com

**Hurry Up .... Limited Seats Available**